

అంతర్జాతీయ నవతెలంగాణ

వైద్యుల దినోత్సవం

డాక్టర్స్ డే

ప్రత్యేక సంచిక | సోమవారం | 01 జూలై | 2024 |

వైద్యులారా వందనం

గ్రేటర్ హైదరాబాద్ మెడికల్ హబ్‌కు కేంద్ర బిందువుగా నిలుస్తోంది. సర్కార్, ప్రయివేటు, కార్పొరేట్, ధర్మాస్పత్రుల్లో అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయి. ప్రపంచ స్థాయి సౌకర్యాలు ఇప్పుడు మన నగరంలోనూ అందుతున్నాయి. పీహెచ్‌సీ, యూపీహెచ్‌సీ, బస్తీ దవాఖానలు, ఏరియా, జిల్లా ఆస్పత్రుల్లోనూ సౌకర్యాలు మెరుగుప డ్డాయి. మెరుగైన చికిత్స కోసం రాష్ట్ర నలుమూలల నుంచి హైదరాబాద్ నగరానికి వస్తున్నారు. నేడు ప్రపంచ వైద్యుల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో అందుతున్న వైద్య సదుపాయాల గురించి ప్రత్యేక కథనం



లక్షలాది మందికి ప్రాణం పోస్తున్న డాక్టర్లు

నగరంలో అత్యాధునిక వైద్య సేవలు

మెడికల్ హబ్‌గా గ్రేటర్ హైదరాబాద్

నేడు ప్రపంచ వైద్యుల దినోత్సవం

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్- మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల కలయికే గ్రేటర్ హైదరాబాద్. మన శరీరంలో ఏ సమస్య వచ్చినా, ఏదైనా ప్రమాదం జరిగినా డాక్టర్ వద్దకే పరుగెడుతాం. మన ప్రాణాలను వారి చేతిలో ఉంచుతాం. అలాంటి విపత్కర పరిస్థితుల్లో వైద్యులందించే సేవలు శ్లాఘనీయం. గతంలో అనేక మహమ్మారిల నుంచి మానవాళిని రక్షించారు. ఇటీవలే ప్రపంచంపై స్వైర విహారం చేసిన కరోనాను జయించడంలో వారియర్స్‌గా ముందు నడిచారు. ఇలాంటి అనేక సందర్భాల్లో వైద్యులు ప్రజల ప్రాణాలను కాపాడి మానవ మనుగడను సుస్థిరం చేశారు.

చంద్రరాయ్ పుట్టిన, మరణించిన రోజే..

జూలై 1వ తేదీన ప్రతి ఏడాదీ దేశంలో వైద్యుల దినోత్సవంగా జరుపుకుంటారు. డాక్టర్స్ డే మొదట 1991లో నిర్వహించారు. అప్పటి నుంచి యేటా జాతీయ వైద్యుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. పశ్చిమ బెంగాల్ రెండో ముఖ్యమంత్రిగా పని చేసిన ప్రసిద్ధ వైద్యుడు డాక్టర్ బిధాన్ చంద్రరాయ్‌కు గౌరవం ఇచ్చేందుకు ఈ ప్రత్యేక దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఆయన 1 జూలై, 1882న జన్మించి, 1 జూలై 1962న మరణించారు. బీసీ రాయ్ వైద్య రంగంలో అనేక సంస్కరణలు చేపట్టి 1943లో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు అధ్యక్షుడిగా వ్యవహరించారు. వైద్యుల లక్షణం, నిబద్ధత, త్యాగనిరతి అనే పదాలకు ఆయన నిలువెత్తు నిదర్శనం. ప్రభుత్వం ఆయన అందించిన సేవలకు గుర్తుగా భారతరత్న ఇచ్చింది. వైద్యుల దినోత్సవాన్ని దేశంలోనే కాకుండా మిగతా 4లో..

గొప్ప వైద్యుడు డాక్టర్ బిధాన్ చంద్రరాయ్

నవతెలంగాణ-హైదరాబాద్ డెస్క్



గొప్ప వైద్యులు, రాజకీయ వేత్త, భారతరత్న అందుకున్న డాక్టర్ బిసి రాయ్ జ్ఞాపకార్థం నేడు ' వైద్యుల దినోత్సవం'గా జరుపుకుం టున్నాం.. భారత దేశానికి ఆయన ఎన్నో వైద్య సేవలు అందించారు. అయితే ఎవరు, దేశానికి చేసిన సేవలు ఏంటనేది నేడు మనం తెలుసుకుందాం.

పశ్చిమ బెంగాల్ రెండో ముఖ్య మంత్రిగా పని చేసిన ప్రసిద్ధ వైద్యుడు డాక్టర్ బిధాన్ చంద్రరాయ్ 1882 జూలై 1 న జన్మించారు. 1962 జూలై 1న మరణించారు. డాక్టర్ బీసీ రాయ్ తన ఎఫ్ఆర్ సీఎస్, ఎంఆర్‌సీపీ పూర్తి చేసిన తర్వాత ప్రొఫెసర్‌గా, అమెరికన్ సొసైటీ ఆఫ్ ట్రాపికల్ మెడిసిన్ అండ్ హైజీన్ సభ్యుడుగా కోల్‌కతా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్‌గా పనిచేశారు. రాయ్ సామాన్యులకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి తెచ్చారు. కోల్‌కతాలో ఆర్‌జీ వంటి కొన్ని వైద్య సంస్థలను స్థాపించారు. కార్ మెడికల్ కాలేజీ, జాదవ్ పూర్ టీబీ హాస్పిటల్, చిత్తరంజన్ సేవా సదన్, కమలా నెహ్రూ హాస్పిటల్, విక్టోరియా ఇన్‌స్టిట్యూషన్, చిత్తరంజన్ క్యాన్సర్ హాస్పిటల్ రాయ్ ప్రారంభించారు.

ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్, ఇన్ఫెక్షియస్ డిసీజ్ హాస్పిటల్, కోల్‌కతాలో మొట్టమొదటి పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ కాలేజీని స్థాపించడంలో రాయ్ కీలక పాత్ర పోషించారు. శాంతి భద్రతలు కాపాడటంలో తనవంతు పాత్రను పోషించారు. భారత ప్రభుత్వం 1961 ఫిబ్రవరి 4 న ఆయనను అత్యున్నత పౌర పురస్కారం 'భారతరత్న'తో గౌరవించింది.

తల్లి పిల్లల బంధం వైద్యులు రోగులది



జెస్ దీప్ సింగ్ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలిపారు.

- కేర్ ఆస్పత్రి గ్రూప్సీఈఓ జెస్ దీప్ సింగ్

నవతెలంగాణ-బంజారాహిల్స్

డాక్టర్స్ డే సందర్భంగా 1919 జులై 1వతేది ప్రఖ్యాతి గాంచిన వైద్య నిపుణులు బీసీ రాయ్, జన్మదిన సందర్భంగా ప్రతి సంవత్సరం జులై 1న వైద్యుల దినోత్సవంగా నిర్వహిస్తారని వైద్య వృత్తి పవిత్రతను కాపాడుతూ ఆ వృత్తికే వన్నె తెచ్చిన డాక్టర్ బీసీ రాయ్ చేసిన సేవలను గుర్తించి ఆయన పుట్టిన రోజు జులై 1న వైద్యుల దినోత్సవంగా పాటిస్తామని కేర్ ఆసుపత్రి గ్రూప్సీఈఓ జెస్ దీప్ సింగ్ అన్నారు. వైద్య రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా వైద్యులు ఎప్పటికప్పుడు పరిజ్ఞానాన్ని పెంచుకుని రోగులకు నాణ్యమైన సేవలు అందించాలి. ప్రాథమిక స్థాయిలో ప్రజలకు పూర్తిస్థాయి వైద్యం అందిస్తూ, అధిక రక్తపోటు మధుమేహ వ్యాధులను తొలి దశలో గుర్తించేలా వివిధ స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకొని లేదా ఉపాధ్యాయుల కళాశాల యువకులకు ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహిస్తూ వైద్య పరీక్షలు చేసుకునేలా కృషిచేసి వ్యాధిని నియంత్రిస్తే అనేక వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చని కుటుంబ వైద్య విధానానికి పెద్ద పేట వేయాల్సిన అవసరం వస్తుందన్నారు. ఆరోగ్యం అంటే కేవలం వ్యాధులు లేకుండా ఉండడమో, బ్యాలెన్సింగ్ ఉండడమో కాదు. ప్రపంచ ఆరోగ్య సంస్థ చెప్పినట్టుగా శారీరక, మానసిక ఆరోగ్యంతో పాటుగా ఆధ్యాత్మిక ఆరోగ్యంతో కూడా వుండాలి. ఇవన్నీ మిళితం చేసి వైద్యం చేసేవాళ్ళు నిజమైన డాక్టర్లు అవుతారు. అందుకే ఏ మనిషి అయినా తన జీవితాన్ని తాను జీవిస్తాడు. కానీ డాక్టర్లు తమ పేషెంట్ల జీవితాన్ని జీవిస్తారన్నది నిజం రోగికి సంబంధించిన జబ్బుతో పాటు వారి మానసిక, ఆర్థిక, కుటుంబ పరిస్థితులన్న అవగతం చేసుకుని, అన్ని రకాలుగా వాళ్లకు 'మేమున్నాం' అనే నైతిక బలాన్ని ఇవ్వగలగాలి. అప్పుడే ఏ జబ్బుకైనా పూర్తిస్థాయి - చికత్స ఇవ్వగలుగుతారు. సొంత ఆనందాలు, వ్యక్తిగత, కుటుంబ జీవితాలను మరిచిపోయి తమ పేషంట్ల జబ్బులను తగ్గించడం కోసమే నిరంతరం అలోచిస్తూ శ్రమించే ఇలాంటి ఎందరో డాక్టర్లు రోగులకు ఆప్తులుగా మంచి స్నేహితులుగా ఆత్మీయతను పంచుతున్నారు. జబ్బు చేసి ఉన్నవారిలో గాని, వారి సంబంధీకుల్లో గాని ఆందోళన ఉంటుంది. పేషెంట్లు అర్థం చేసుకోవడం లేదని వాపోయే కంటే విజ్ఞతతో వారి బాధను అర్థం చేసుకోవాలని ఆందోళన అవసరం లేదనేలా చూసి నేనున్నాననే భరోసా ఇవ్వగలిగితే చాలు..

వైద్యంలో ఆరితేరినట్లే పిల్లలు ఎంత అల్లరి పనులు చేసినా, మొండిగా ప్రవర్తించినా వాళ్ళను ఓపిగ్గా భరిస్తుంది తల్లి భయాందోళనలతో ఉన్న రోగి పట్లు కూడా డాక్టర్ల ప్రవర్తన ఒక తల్లి లాగానే ఉండాలనీ అమ్మకు ఉండేంత ఓపిక డాక్టర్లకు కూడా ఉండాలన్నదే నా అభిప్రాయం.. ఆ మానిటరింగ్ స్కిల్స్ అన్నీ తల్లి దగ్గర నేర్చుకోగలగం పాటించడం లేనప్పుడు విమర్శలు ఎదుర్కొంటున్న వైద్యులు అనేకం ఆ పేరు వైద్యులకు ఎప్పుడు రావద్దు రోగులు తల్లికి పిల్లవాడు ఎలాగో అలాగేనాని కేర్ ఆసుపత్రి గ్రూప్సీఈఓ


ఆరోగ్య సూత్రాలపై అవగాహన.. డాక్టర్స్ బాధ్యత

- సామాజిక బాధ్యతగా డాక్టర్స్ రోగులకు నివారణ చర్యలు సూచించాలి
- మనిషి ప్రకృతికి ఎంత దగ్గరగా జీవిస్తే అంత ఆరోగ్యంగా ఉంటాడు
- శారీరక శ్రమ లేకపోవడం వల్ల గుండె జబ్బులు, డయాబెటిస్, ఉబకాయం, క్యాన్సర్, స్ట్రోక్స్, పక్షవాతం తదితర జబ్బులు
- వాయు కాలుష్యం మితిమీరిపోవడం వల్ల గ్లోబల్ వార్మింగ్
- ఆస్తమా అంతం కాలుష్య నివారణతోనే సాధ్యం
- శ్వాస ఆసుపత్రి, ఫౌండేషన్ చైర్మన్, ప్రముఖ అలర్జీ, ఆస్తమా, గురక వైద్య నిపుణులు, జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ వీరపనేని విష్ణున్ రావు

ప్రతి డాక్టర్‌కు ప్రాక్టీస్‌తో పాటుగా ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించడమే బాధ్యత అని, సామాజిక బాధ్యతగా డాక్టర్స్ రోగులకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ నివారణ చర్యలను సూచించాలని శ్వాస ఆస్పత్రి, ఫౌండేషన్ చైర్మెన్, ప్రముఖ అలర్జీ, ఆస్తమా, గురక వైద్య నిపుణులు, జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ వీరపనేని విష్ణున్ రావు డాక్టర్లకు సూచించారు.'జూలై-1 డాక్టర్స్ డే' సందర్భంగా నవతెలంగాణ అందిస్తున్న ప్రత్యేక కథనమిది.

నవతెలంగాణ-హిమాయత్ నగర్

డాక్టర్ వీరపనేని విష్ణున్ రావు2004లో శ్వాస ఫౌండేషన్ పేరుతో ప్రత్యేక వైద్యశాలను ప్రారంభించి, గడిచిన 35 ఏండ్లుగా ఆస్తమా బారీ నుంచి అనేక మందికి విముక్తి కలిగిస్తూ జాతీయ స్థాయి వైద్యుడిగా పేరు, ప్రఖ్యాతలు సాధించి, అనేక అవార్డులు, ప్రశంసలు అందుకున్నారు.మానవుడి మనగడపై తీవ్రమైన ప్రభావం చూపించే ఆస్తమా వ్యాధి మూలాలను శోధించిన డాక్టర్ విష్ణున్ రావు వేలాది మందికి ఆస్తమా నుంచి ఉపశమనం కలిగించారు. పిల్లలు, పెద్దల్లో దాదాపు ఆస్తమాపై 200కు పైగా అవగాహన కార్యక్రమాలు, వైద్య శిబిరాలను నిర్వహించామని తెలిపారు. దీంతో ఆస్తమా రీసెర్చ్ లో భాగంగా ఆయనకు 2003లో 'యంగ్ సైంటిస్ట్' అవార్డు వరించింది.



SWASA Hospital
Freedom To Breathe...
Complete Lung Care For Children & Adults

దేశ వ్యాప్తంగా కోవిడ్ వారియర్స్ 'టైమ్స్ అవార్డు' ఎంపికలో 'శ్వాస ఆసుపత్రి' ఒకటన్నారు.

ఆరోగ్యం, ఆస్తమాపై పాటలు, పుస్తకాల రూపంలో అవగాహన కార్యక్రమాలు

ఆరోగ్యం అనేది పంచభూతాలు కాలుష్యం కానప్పుడే మనిషి ఆరోగ్యంగా ఉంటాడని, కాలుష్యం ఏర్పడితే మనిషి అనారోగ్యం బారిన పడతారని, ఆరోగ్యం, ఆస్తమా, అంటువ్యాధులు, మూఢనమ్మకాలు, ఎయిడ్స్, టీబీ, పర్యావరణ పరిరక్షణ, మెదడువాపుపై 2001లో పుస్తకాలు, పాటలు (క్యాసెట్లు), రూపంలో ప్రజలకు అవగాహన కల్పించినట్టు డాక్టర్ విష్ణున్ రావు తెలిపారు.

డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ జ్ఞాపకార్థం 'జాతీయ వైద్యుల దినోత్సవం'

ప్రముఖ భారతీయ వైద్యుడు, విద్యావేత్త, రాజనీతిజ్ఞుడు, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ (ఎంఆర్ సీపీ, ఎఫ్ఆర్ సీఎస్), 1882 జులై-1న బీహార్ రాష్ట్రం, బంకింపూర్‌లో జన్మించారని, అతను స్థాపనలో కీలక పాత్ర పోషించారని, భారతదేశంలో అతని జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం 'జులై-1న జాతీయ వైద్యుల దినోత్సవాన్ని' జరుపుకుంటామని డాక్టర్ విష్ణున్ రావు తెలిపారు. అతనికి 1961లో భారతదేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'భారతరత్న' లభించిందని, ఆయన 1962 జులై-1న మరణించారని, ఆయన గౌరవార్థమే 1991 నుంచి 'జులై-1న డాక్టర్స్ డే'ను భారత ప్రభుత్వం ప్రకటించిందని, ప్రతి ఏటా కొత్త నినాదంతో డాక్టర్స్ డేను నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

పర్యావరణ ప్రేమికుడు దుశర్ల సత్యనారాయణను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి

తెలంగాణ రాష్ట్రం, సూర్యాపేట జిల్లా, రాఘవపూర్ గ్రామం, మోతే మండలానికి చెందిన పర్యావరణ ప్రేమికుడు, నీటి హక్కుల కార్యకర్త, బ్యాంకు ఉద్యోగి, జల సాధన సమితి (జెఎస్ఎస్) సంస్థ వ్యవస్థాపకుడు దుశర్ల సత్యనారాయణను ప్రతి పౌరుడూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ఆయన చిన్న, సన్న కారు రైతుల దుస్థితిని చూసిన ఆయన 1980లో తన ఉద్యోగాలను విడిచి పెట్టి సామాజిక కార్యకర్తగా జీవితాన్ని ప్రారంభించారు.పకృతి పర్యావరణవేత్తగా మారిపోయాడు. మనిషి మనుగడ, పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛమైన గాలి కోసం సత్యనారాయణ తనకున్న 70 ఎకరాల వ్యవసాయ భూమిలో కృత్రిమ అడవిని సృష్టించాడని, దేశంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లి అక్కడ నుంచి విత్తనాలు తీసుకొచ్చి పొలంలో నాటి, వాటిని జాగ్రత్తగా కాపాడేవాడు.ఈ విధంగా పెంచిన మొక్కలు నేడు మహా వృక్షాలయ్యాయి. ఆయన పెంచిన అడవిలో పలు రకాల జంతువులు, పక్షులు, పలు రకాల మొక్కలు, పండ్ల తోటలు, మహా వృక్షాలను నాటి జీవరాసులకు, మానవులకు స్వచ్ఛమైన గాలిని అందిస్తున్నాడని డాక్టర్ విష్ణున్ రావు వివరించారు.

భారతదేశ వయోజనుల్లో శారీరక శ్రమ లేక పలు రకాల జబ్బులు

భారతదేశంలోని వయోజనుల్లో నూటికి 49 శాతం మందికి సరైన శారీరక శ్రమ లేకపోవడం వల్ల గుండె జబ్బులు, డయాబెటిస్, ఉబకాయం, క్యాన్సర్, స్ట్రోక్స్, పక్షవాతం వంటి తదితర జబ్బులు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు.మహిళల్లో 57 శాతం మంది ఇండియాలోనే ఉన్నారన్నారు. కావున శారీరక శ్రమ పెంచుకోవడానికి కనీసం 20 నిమిషాలు వాకింగ్ తప్పనిసరని, సూర్యరశ్మికి 20 నిమిషాల పాటు ఉండడం, ప్రకృతిలో నడవడం, పంచభూతాల పరిరక్షణ అనే అత్యున్నతమైన ప్రకృతికి మనిషి ఎంత



దగ్గరగా జీవిస్తే అంతా ఆరోగ్యంగా ఉంటారని డాక్టర్ విష్ణున్ రావు సూచించారు.

కాలుష్యం మితిమీరిపోవడం వల్ల గ్లోబల్ వార్మింగ్

కృత్రిమంగా తయారైన ఆహార పదార్థాల్లో ప్లాస్టిక్ కారకాలు ప్రతి వ్యక్తి కణజాలంలో ఏర్పడుతున్నాయని, ప్లాస్టిక్ వినియోగాన్ని శరవేగంగా నిర్మూలించవలసిన అవసరం ఉందన్నారు. వాహనాల రద్దీ వల్ల వాయు కాలుష్యం మితిమీరి పోయి గ్లోబల్ వార్మింగ్ పెరిగిపోతున్నదని, దీని వల్ల వాతావరణ మార్పులు ఏర్పడుతున్నాయని, అడవులను పరిరక్షించుకోవాలని, చెట్లు, అడవులను పెంచే విధంగా ప్రభుత్వాలు ప్రజల్లో అవగాహన కల్పించాలని డాక్టర్ విష్ణున్ రావు సూచించారు.

ఆస్తమా వ్యాప్తికి ఇండోర్, అవుట్ డోర్ కాలుష్యలే కారణం

ఆస్తమా అంతం కాలుష్య నివారణతోనే సాధ్యమవుతుందని, ఆస్తమా వ్యాప్తికి ఇండోర్, అవుట్ డోర్ కాలుష్యలే కారణం అవుతున్నాయని, కాలుష్యాన్ని కంట్రోల్ చేసే మూల కారణాలను అన్వేషించవలసిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. ఇంటి నుంచే కాలుష్యాన్ని కంట్రోల్ చేసుకోవాలని సూచించారు.ఆస్తమా వ్యాధికి అడ్రస్ గా మారే కాలుష్యానికి ఇంట్లో అనుసరించే విధానాలే కారణం అవుతున్నాయని, ఇంట్లో దేవుళ్ళ వద్ద వెలిగించే అగరవత్తులు, సాంబ్రాణి పొగలు, కర్పూర బిళ్ళల నుంచి వెలువడే వాయువుల కారణంగా శ్వాసకోశ సంబంధిత వ్యాధులు అత్యధికంగా వ్యాపిస్తున్నాయని, అలాగే బాత్ రూముల్లో, వంట గదిల్లో సువాసనలు, ఏసీ, కూలర్లలో కలిపే కెమికల్స్ వల్ల ఆస్తమా వచ్చే అవకాశాలు ఎక్కువ అని డాక్టర్ విష్ణున్ రావు పేర్కొన్నారు.

వైద్యులారా వందనం

> "మందులు వ్యాధులను నయం చేయగలవు,
> కానీ వైద్యులు మాత్రమే రోగులను నయం చేయగలరు."
> - కార్ల్ జంగ్.



(మొదటి పేజీ తరువాయి)

వివిధ దేశాల్లో వేర్వేరు తేదీల్లో జరుపుకుంటారు. వైద్యులకు గ్రీటింగ్ కార్డులు పంపడం, చనిపోయిన వైద్యుల సమాధులపై పూలు ఉంచుతారు. కొవిడ్ మహమ్మారి సమయంలో వైద్యులు, నర్సులు ఫ్రంట్‌లైన్ వారియర్స్‌గా పోరాటం చేశారు. లక్షలాది మందిని తమ వైద్యంతో కాపాడారు. ఇక కొందరు వైద్యులు తమ ప్రాణాలను సైతం పోగొట్టుకున్నారు.

డాక్టర్స్ డే చరిత్ర..

ఇక ప్రపంచంలో మొదటి వైద్యుల దినోత్సవం మార్చి 28, 1933లో జార్జియాలోని విండర్‌లో నిర్వహించారు. ఈ మొదటి ఆచారంలో వైద్యులు, వారి భార్యలకు కార్డులు పంపడం, డాక్టర్ లాంగ్‌తో సహా మరణించిన వైద్యుల సమాధులపై పుష్పాలు ఉంచడం, డాక్టర్ అండ్ విలియం టీ.రాండోల్ఫ్ ఇంట్లో అధికారిక విందు వంటివి ఉన్నాయి. బారో కౌంటి అలయన్స్ వైద్యులకు నివాళి అర్పించేందుకు ఆల్మండ్ తీర్మానాన్ని ఆమోదించిన తర్వాత, ఈ ప్రణాళికను 1933లో బారో కౌంటీ అలయన్స్ అధ్యక్షురాలు విండర్‌కు చెందిన (ఈఆర్ హారిస్ జార్జియా స్టేట్ మెడికల్ అలయన్స్‌కు సమర్పించారు. మే 10, 1934న జార్జియాలోని అగస్థాలో జరిగిన వార్షిక రాష్ట్ర సమావేశంలో తీర్మానం ఆమోదించారు. సెయింట్ లూయిస్, మిస్సోరి, నవంబర్ 19-22, 1935లో జరిగిన 29వ వార్షిక సమావేశంలో సదరన్ మెడికల్ అసోసియేషన్ ఉమెన్స్ అలయన్స్‌కు ఈ తీర్మానాన్ని అలయన్స్ ప్రెసిడెంట్ జే.బోనార్ వైట్ ప్రవేశపెట్టారు. అప్పటి నుంచి, వైద్యుల దినోత్సవం సదరన్ మెడికల్ అసోసియేషన్ అలయన్స్‌లో అంతర్భాగంగా, పర్యాయపదంగా మారింది.

ఏఐఆర్ సూత్రాన్ని పాటించాలి

వైద్యవృత్తిలో మూడు ఏఆర్ఐ సూత్రాన్ని పాటించాలి. ఇందులో ఏ అంటే అవేలబిలిటీ (అన్ని వేళల్లో రోగులకు అందుబాటులో ఉండాలి. అత్యవసర పరిస్థితిలోనైనా డాక్టర్ వస్తాడు. బతికిస్తాడనే నమ్మకాన్ని కలిగించాలి). ఐ అంటే ఇంట్రెస్ట్ (తాను చేస్తున్న వృత్తి మీద వైద్యులకు అభిరుచి, నమ్మకం ఉండాలి. ఎట్టి పరిస్థితుల్లో జీవనోపాధి కోసం ఈ వృత్తిలో ప్రవేశించవద్దు). ఇక ఆర్ అంటే రెగ్యులారిటీ (తాను చేస్తున్న పనిలో క్రమబద్ధత ఉండాలి. నిర్దిష్టమైన కాల ప్రణాళికలను పాటించాలి).

గౌరవమిచ్చేందుకే స్పెషల్ డే..

అనుక్షణం రోగుల సేవలో తరిస్తూ శారీరక, మానసిక స్థైర్యాన్ని పెంపొందించేందుకు తపించే వైద్యులకు ఏమిచ్చి రుణం తీర్చుకోగలం. ఆ ప్రాణదాత పోసిన ఊపిరి, ప్రతి ఉచ్ఛ్వాసలో ఆయనకు కృతజ్ఞత తెలుపుతూనే ఉంటుంది. రోగి గుండె ప్రతి లయలోనూ వైద్యుడి పేరునే పలకరిస్తూ ఉంటుంది. అయినప్పటికీ వైద్యుల కోసం ప్రత్యేకంగా ఒక రోజును కేటాయించారు. అదే డాక్టర్స్ డే.

మానవ సేవే మాధవ సేవ

- ప్రాణం పోసే సదావకాశం వైద్యుడిదే
- డాక్టర్ భూపతి రాజేంద్రప్రసాద్

నవతెలంగాణ- సిటీబ్యూరో

కనిపించని భగవంతుని కంటే ఆరోగ్యం బాగు చేసే వైద్యుడిని భగవంతుడితో సమానంగా ఆరాధిస్తున్నారని గ్లేనిగల్స్ అవేర్ హాస్పిటల్ డాక్టర్ భూపతి రాజేంద్రప్రసాద్ (సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్) అన్నారు. జూలై 1 డాక్టర్ డే సందర్భంగా ఆయన మాట్లాడుతూ..1991 జులై ఒకటో తేదీని జాతీయ వైద్యుల దినోత్సవంగా జరుపుకున్నారని తెలిపారు. డాక్టర్ బీసీ రాయ్ జన్మదినం, మరణించిన రోజు ఒకటే అవ్వడం యాధృచికం అన్నారు. డాక్టర్ బీదన్ చంద్రరాయ్ సుప్రసిద్ధ వైద్యుడు, విద్యావేత్త, స్వాతంత్ర సమరయోధుడు, సామాజిక కార్యకర్త, రాజకీయవేత్త అతను 1948 నుంచి 1962 వరకు 14 ఏండ్లు పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిగా ఉన్నారని తెలిపారు. ఫిబ్రవరి 4 1961న అతను అత్యున్నత భారతీయ పౌర పురస్కారం భారతరత్న అందుకున్నాడని చెప్పారు. అతను తన జీవితాన్ని ప్రజలకు ఇచ్చాడని, చాలా మంది వ్యక్తులకు చికిత్స చేశాడని, మిలియన్ల మందికి స్ఫూర్తినిచ్చాడని చెప్పారు. ఆయన మహాత్మా గాంధీకి వ్యక్తిగా వైద్యుడిగా పని చేశారని గుర్తు చేశారు.

ప్రపంచ దేశాల కంటే మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాం

ప్రపంచ దేశాలతో పోలిస్తే మనదేశంలో వైద్య సేవలు మెరుగైన సేవలు లభిస్తున్నాయని అన్నారు. మనదేశంలో సైనికులు దేశం కొరకు పోరాటం చేస్తుంటే దేశం లోపల డాక్టర్లు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతూ ప్రజల కొరకు పోరాటం చేస్తున్నారని అన్నారు. డాక్టర్లు ఎటువంటి విపత్తు వచ్చినా కుటుంబాన్ని వదిలి ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు సేవలు చేస్తున్నారని పేర్కొన్నారు. కోవిడ్ మహమ్మారి వచ్చినప్పుడు దేశంలో చాలామంది ప్రజలు మరణించారని, వారితో పాటు వైద్యులు, వైద్య సిబ్బంది తమ ప్రాణాలను ఫణంగా పెట్టి పని చేస్తూ ప్రాణాలు వదిలారని పేర్కొన్నారు. ఆపరేషన్ చేసేటప్పుడు ఎంతో ఓర్పుతో తమ పనిని నిర్వహిస్తున్నారని కొనియాడారు. మనదేశంలో అక్కడక్కడ డాక్టర్లపై భౌతిక దాడులు జరుగుతున్నాయని వీటిని నివారించి ప్రజలలో అపనమ్మకాన్ని తొలగించి డాక్టర్లకు సహకరించాలని కోరారు.



సీఎం అయ్యాక కూడా వైద్యం చేయడం మానలేదు

నవతెలంగాణ-సిటీబ్యూరో

సర్జరీ కోసం ఎమర్జెన్సీ కాల్ అందుకున్న వెంటనే ఒక డాక్టర్ హడావుడిగా హాస్పిటల్ కి వచ్చి డ్రెస్ చేంజ్ చేసుకున్నారు. నేరుగా సర్జరీ బ్లాక్ లోకి వెళ్ళారు. అక్కడ వ్యక్తి గోడకు ఆనుకుని డాక్టర్ కోసం వెయిట్ చేస్తున్నాడు. డాక్టరును చూసిన వెంటనే కోపంగా "ఏంటి ఇంత ఆలస్యం..? నా కొడుకు ఇక్కడ ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నాడు. నీకు కొంచెం కూడా బాధ్యత లేదా? ఇదే నీ బిడ్డ అయితే ఇంతే నింపాదిగా వస్తావా?" అని ప్రశ్నించాడు. దానికి డాక్టర్ నిర్లిప్తంగా ఓ నవ్వు నవ్వి " సారీ! నేను హాస్పిటల్లో లేను. బయట ఉన్నాను. ఎమర్జెన్సీ కాల్ అందుకున్న వెంటనే.. సాధ్యమయినంత త్వరగానే వచ్చాను.

మీరు స్థిమిత పడండి.. నేను ఉన్నాను అని ఆ తండ్రికి ధైర్యం చెప్పి ఆపరేషన్ థియేటర్ వైపు .."

ఆ తండ్రి ఇంకా కోపంతో "శాంత పడాలా? నీ కొడుక్కే ఇలా జరిగి ఉంటే.. నువ్వు శాంతంగా ఉండగలవా?"

నేను చెయ్యవలసింది చేయటానికి ప్రయత్నిస్తాను ..అని డాక్టర్ ఆపరేషన్ థియేటర్ లోకి వెళ్లిపోయారు.

డాక్టర్ కొన్ని గంటల తరువాత వచ్చి తండ్రితో " మీ కొడుకు ఇప్పుడు క్షేమం. అని చెప్పి.., జాగ్రత్తగా చూసుకోండి అని నర్స్ కి ఆయనతో చెప్పండి." అని.. ఆ తండ్రి నుంచి సమాధానం కోసం ఆగకుండా బయటకు గబగబా వెళ్ళిపోయాడు.

ఆ తండ్రి నర్సుతో ఈ డాక్టర్ ఎందుకు అంత కఠినాత్ముడు. కొన్ని నిముషాలు కూడా ఆగకుండా వెళ్ళిపోయాడు అంటూ కోపంతో అన్నాడు.

నర్స్ తరువాత ... కన్నీళ్ళతో "ఆ డాక్టర్ కొడుకు నిన్ననే ఒక రోడ్ యాక్సిడెంటులో చనిపోయాడు. మేము ఆయనకి ఫోన్ చేసినప్పుడు.. శ్మశానంలో ఉన్నారు. మధ్యలో వచ్చి మీ కొడుక్కి ట్రీట్మెంట్ చేసి, మిగిలిన దహన సంస్కారాలు పూర్తి చెయ్యటానికి మళ్ళీ శ్మశానానికే వెళ్లారు" ఆయనే డాక్టర్ బీ.సీ.రాయ్. అని చెప్పింది.

-అనంతోజు మోహన్ కృష్ణ

జులై 1న మహిళా ఆరోగ్యంపై 5 కే రన్

నవతెలంగాణ - బంజారాహిల్స్

మహిళలు, యువతులకు ఆరోగ్య సంరక్షణపై అవగాహన కలిగించే నిమిత్తం జులై 1న పీపుల్స్ ప్లాజాలో అవగాహన 5కే రన్‌ను నిర్వహిస్తున్నట్టు ఆమని ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు ఆమని తెలిపారు. శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను ఉపాధ్యక్షురాలు భారతి, సామాజికవేత్త భోగరాజుతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. జీవన విధానంలో చోటు చేసుకుంటున్న మార్పుల కారణంగా పురుషులతో పాటు మహిళలు తీవ్రమైన అనారోగ్యాల బారిన పడుతున్నారని తెలిపారు. అనారోగ్యాల బారిన పడిన మహిళలు తక్షణమే వైద్యులను సంప్రదించడంలో సైతం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు.

ఈ నేపథ్యంలో మహిళల ఆరోగ్య ప్రాముఖ్యత, అనారోగ్యాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించేందుకు 'ఓ అమ్మ రా మన లక్ష్యం ఆరోగ్యం' అనే నినాదంతో ఈ రన్‌ను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశంలు హాజరై రన్‌ను ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జస్బీర్ సింగ్, గిరి ఆర్గనైజర్, వెంకటరెడ్డి జాయింట్ సెక్రెటరీ, అక్బర్ సెక్రటరీ, యమునా ట్రెజరర్లు పాల్గొన్నారు.



ఇంజినీరింగ్ కళాశాలలో సీఎస్ఐ అవార్డుల పంట



- సీఎస్ఐ బెస్ట్ ప్రిన్సిపల్ అవార్డు అందుకున్న ఏరోనాటికల్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డా.ఎల్ వి. నరసింహ ప్రసాద్

నవతెలంగాణ-దుండిగల్

కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రవేశపెట్టిన 2024 సంవత్సరం సీఎస్ఐ అవార్డ్సను శనివారం లలిత కళాతోరణంలో సిఎస్ఐ అవార్డులు ప్రధానం చేశారు. ఈ ప్రతిష్టాత్మక అవార్డుల్లో బెస్ట్ ప్రిన్సిపల్ అవార్డు దుండిగల్‌లోని ఏరోనాటికల్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డా.ఎల్ వి.నరసింహ ప్రసాద్‌కి వరించింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్‌ని సీఎస్ఐ వారు అవార్డు అందించి ఘనంగా సన్మానించారు. దీంతోపాటు కళాశాల ఫ్యాకల్టీకి మరో మూడు అవార్డులును సొంతం చేసుకుంది. కళాశాలకి చెందిన ఫ్యాకల్టీ డా. జి.రంజిత్ కుమార్ బెస్ట్ రీసర్చ్ అవార్డు అందుకోగా.. ఇన్నోవేటివ్ రీసెర్చ్ అవార్డు డా.వై .మోహన రూప, బెస్ట్ సపోర్టింగ్ స్టూడెంట్ బ్రాంచ్ కౌన్సిలర్ అవార్డు డా.జి.సుచరిత రెడ్డిలకు అవార్డులు వరించాయి. స్టూడెంట్ స్టార్ట్ ప్ అవార్డు బింద్యకి దక్కింది. ఇన్నోవేటివ్ ప్రాజెక్ట్ అవార్డ్స్ లను కార్తీక్, మనీష్ కుమార్, జస్వంత్ సాయి, నిఖిలేశ్వర్ రెడ్డి అందుకున్నారు. తమ కళాశాల ప్రిన్సిపాల్ కు కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా అవార్డు దక్కడం పట్ల కళాశాల యాజమాన్యం వారిని అభినందించారు.

'వైద్యరంగ ఆణిముత్యం డాక్టర్ బీసీ.రాయ్'

నవతెలంగాణ-సిటీబ్యూరో

"వైద్యో నారాయణో హరి" అన్నారు మన పెద్దలు. వైద్యుడు అన్న మాటకు 'నయంచేసేవాడు' అని అర్థం. తల్లిదండ్రులు జన్మనిస్తే వైద్యుడు మనకి పునర్జన్మని ఇస్తాడు. అందుకే వైద్యుడు భగవంతుడుతో సమానం. కనిపెంచిన తల్లిదండ్రుల తర్వాత, విద్యాబుద్దులు నేర్పే గురువు తర్వాత దేవుడుగా భావించేది వైద్యుడినే తమ వఅత్తి పట్ల అంకిత భావంతో, చిరునవ్వుతో వైద్యం అందించాలనే తపనతో ఉంటారు డాక్టర్లు. ప్రతి వృత్తికి ఒక టైం అంటూ ఉంటుంది. కానీ కొన్నింటికి అసలు టైమింగ్స్ ఉండవు. అలాంటిదే వైద్య వృత్తి. ఇలా 24/7 రోజులు పని చేయడంలో డాక్టర్లు ముందువరుసలో ఉంటారు. ఇలా ముందు వరుసలో ఉండే డాక్టర్లలో కూడా మొట్టమొదటి డాక్టర్‌గా డాక్టర్ బిదాన్ చంద్ర రాయ్ (డాక్టర్ బి.సి.రాయ్)ని చెప్పుకోవచ్చు. వీరు ప్రముఖ భారతీయ వైద్యులు. అద్వితీయ సేవలతో భారతీయ వైద్య రంగానికి విశిష్టమైన గుర్తింపు తీసుకువచ్చారు. వీరి పుట్టిన రోజు, చనిపోయిన రోజు ఒకే రోజు అయిన జులై 1వ తేదీని ప్రభుత్వం "జాతీయ వైద్యుల దినోత్సవం"గా ప్రకటించి వారి సేవలకు సముచితమైన గుర్తింపు గౌరవాన్ని ఇచ్చింది. వీరు వైద్యశాలే దేవాలయంగా, రోగులే దేవుడిగా భావించి అద్భుతమైన వైద్య సేవలను అందించి వైద్య రంగానికి వన్నె తెచ్చిన మానవత్వం మూర్తీభవించిన జాతిరత్నం డాక్టర్ బిదాన్ చంద్ర రాయ్.

డాక్టర్ బి.సి.రాయ్ 1882 జూలై ఒకటవ తేదీన బీహార్ రాష్ట్రం పాట్నా జిల్లా బద్దెపూడిలో జన్మించారు. హైస్కూల్ చదువు వరకు పాట్నా జిల్లాలో పూర్తిచేశారు. ఇంగ్లాండు వెళ్ళి ఎంబిబిఎస్, ఎమ్ఆర్సిపి, ఎఫ్ఆర్సిఎస్ లు అత్యధిక మార్కులతో విజయవంతంగా పూర్తిచేశారు. 1911లో వీరు తిరిగి స్వదేశానికి వచ్చి కలకత్తా మెడికల్ కాలేజీలో అధ్యాపకుడిగా జీవితం ప్రారంభించారు. వైద్యుడికి వైద్యం అందించగల శక్తిసామర్థ్యాలు, నేర్పరితనంతో పాటు ఎదుటి వారి సామాజిక స్థితిని కూడా అర్థం చేసుకోగల గొప్ప నేర్పరితనం ఉండాలని బలంగా నమ్మి ఈ సిద్ధాంతం తోనే వైద్య రంగానికి విశిష్ట సేవలను అందించి వైద్య రంగానికే వన్నె తెచ్చిన ఆణిముత్యం డాక్టర్ బీసీ.రాయ్

ఇలా అన్నీ తానై అన్నిటా తానై అన్ని రంగాల్లో మీరు అందిస్తున్న సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం 1961 ఫిబ్రవరి 4న భారతరత్న పురస్కారాన్నిచ్చి వీరి సేవలను వినువీధుల్లో ఎగుర వేసింది. వీరు 1962 ఫిబ్రవరి 1న మృతిచెందారు. వైద్య వృత్తిని పరమ పవిత్రంగా భావించి అద్భుతమైన సేవలను అందించిన డాక్టర్ బి.సి.రాయ్ ని డాక్టర్ల దగ్గర నుంచి ప్రతి ఒక్కరూ దేవుడిగా ఆరాధిస్తారు. వీరి సేవలను, ఆశయాల్ని ఆదర్శంగా తీసుకొని ఈతరం డాక్టర్లంతా కూడా వీరి బాటలోనే పయనిస్తు తమ లక్ష్యాన్ని మర్చిపోకుండా విశిష్టమైన సేవలందిస్తూ సమాజంలో వైద్యవృత్తికి గౌరవం, ప్రత్యేకమైన గుర్తింపుని తెస్తున్నారు. వీరి మీద ఉన్న గౌరవంతో అనేక సరికొత్త ప్రయోగాలు చేస్తున్నారు డాక్టర్లు. ఇలా వైద్యరంగం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మరింత అభివృద్ధి చెందింది. మన



శరీరంలోని ప్రధాన అవయవాలు కొన్నింటిని ఒక వ్యక్తి నుంచి మరో వ్యక్తికి మార్చి వైద్యరంగంలో అద్భుతాలు సృష్టిస్తూ ఎంతోమందికి పునర్జన్మనిస్తున్నారు ఈ తరం డాక్టర్లు. ప్రపంచాన్ని అట్టుడికినట్టు ఉడికిస్తూ యావత్ ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన కరోనా మహమ్మారిపై పోరాటం చేశారు. చేస్తున్నారు డాక్టర్లు. తమ ప్రాణాలను పణంగా పెట్టి మరీ కోట్లాదిమంది ప్రాణాలు కాపాడారు. తాము అనారోగ్యం పాలవుతామని తెలిసినా కూడా తమ ప్రాణాలను పణంగా పెట్టి వైద్యం అందిస్తూ కరోనా మహమ్మారితో యుద్ధం చేస్తూ ఎంతోమందికి పునర్జన్మనందించారు. అందుకే నేను కనిపించే దైవం డాక్టర్ అంటాను. ఇంకా వీరు హెల్త్ చెకప్ లు రోగ నిర్ధారణ చికిత్స వంటి విషయాల మీద అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరిలో వైద్య వృత్తి పట్ల, వైద్యుని పట్ల నమ్మకం ఆసక్తి కలిగేలా చేస్తారు. ఇంకా "చికిత్స కంటే నివారణే మంచిదనే" కాన్సెప్టుతో ప్రజల్లో చక్కని అవగాహన కలిగిస్తున్నారు. ఆరోగ్య రక్షణకు సంబంధించిన విధి విధానాలను రూపొందించడంలో డాక్టర్ల పాత్ర అద్భుతం, అమోఘం. ఇలా పవిత్రమైన వైద్య వృత్తిని అంతే పవిత్రంగా నిర్వహిస్తూ పేదల ఆరోగ్యమే మహాభాగ్యంగా భావించే డాక్టర్లందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు.

– పింగళి భాగ్యలక్ష్మి 9704725609.

వైద్యులు కనిపించే దేవుళ్లు



నవతెలంగాణ-సిటీబ్యూరో

కను తెరిస్తే జననం కనుమూస్తే మరణం రెప్పపాటే జీవితం అయినా మనిషి ఆయుషు వందేండ్లు పుట్టుక మొదలు చనిపోయే వరకు మనిషి ఎదుర్కొనే మానసిక శారీరక ఇబ్బందులు అన్నీ కావు కాపాడేది వైద్యం అని గ్లెని గల్ఫ్ అవేర్ హాస్పిటల్ సీఈవో డాక్టర్ కరుణాకర్ రెడ్డి అన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం పోరాటం చేసే వైద్యులకి సిబ్బందికి డాక్టర్స్ డే శుభాకాంక్షలు అన్నారు వారు మాట్లాడుతూ వైద్యం చేసే వారిని సాక్షాత్తు నారాయణునితో కొలుసారు ప్రాణదాతగా గౌరవిస్తారు మృత్యువుడిలోకి చేరే వారికి సైతం వైద్యులు ప్రాణం పోస్తారు ఆధునిక వైద్యశాస్త్రంలో జరుగుతున్న నూతన ఆవిష్కరణలతో వైద్యులు ఎన్నో అద్భుతాలు చేస్తున్నారు వైద్యం వ్యాపారమయంగా మారిపోయిన ఈ రోజుల్లో కూడా ఆదర్శప్రాయమైన డాక్టర్లు ఉన్నారు. ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ ఉంటుందని కానీ వైద్య వృత్తికి ఎటువంటి విరమణ ఉండదని అన్నారు వారు చనిపోయే వరకు వైద్యం అందిస్తూనే ఉంటారని అన్నారు.

కోవిడ్ 19 వైరస్ విద్యులంబిస్తున్న తరుణంలో మన కంటికి కనిపించని వైరస్తో పోరాటం చేసి ఎంతోమంది ప్రాణాలు కాపాడిన వైద్యులు సేవలు చాలా గొప్పవి ప్రాచీన కాలం నాకు ఇప్పటికీ వైద్యరంగంలో మార్పులు వచ్చాయి రకరకాల వ్యాధులు వ్యాపిస్తున్నవి అయినా కూడా మార్పులకు అనుగుణంగా వైద్యులు తమ ప్రాణాలు. సైతం లెక్కచేయకుండా రోగులకు సేవలు అందిస్తున్నారు కరోనా వైరస్ తో జరుగుతున్న పోరాటంలో వైద్యులు తమ ఇంటికి కుటుంబాల కంటే ఆసుపత్రులకే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు కొన్నిచోట్ల వైద్యులు వైద్య సిబ్బంది కూడా వైరస్ బారిన పడి చనిపోయిన సందర్భంగా అయినా కూడా వారు నిరంతరం రోగులకు సేవలు చేస్తూ చేస్తున్నారు.

అక్కడక్కడ రోగులకు సంబంధించిన బంధువులకు హింసాత్మకమైన సంఘటనలకు పాల్పడుతున్నారు అందుకే ప్రభుత్వం ఒక చట్టాన్ని తీసుకువచ్చింది వైద్యులు చేసే సేవలు అనన్యమైనవి అమోఘమైనవి వారికి ఈ సందర్భం గా సమాజమంతా సహకరిస్తూ వారిని అభినందించాల్సిన అవసరం ఉంది అని అన్నారు. ప్రతి వైద్యుడు సేవా దృకృథం కలిగి ఉండాలని అన్నారు. డాక్టర్ బి.సి రాయిని ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని ఉన్నారు.

'బొల్లి మచ్చలు అంటువ్యాధి కాదు'

బార్బీ స్కిన్ కాస్మొటిక్ అండ్ లేజర్ క్లినిక్ ఎండీ డాక్టర్ ఎం.నరసింహారావు





నవతెలంగాణ-హిమాయత్ నగర్

బొల్లి మచ్చలు అంటువ్యాధి కాదని, బొల్లి మచ్చలు ఉన్న వారు బాధపడాల్సిన అవసరం లేదని బార్బీ స్కిన్ కాస్మోటిక్ అండ్ లేజర్ క్లినిక్ ఎండి డాక్టర్ ఎం.నరసింహారావు అన్నారు. 'అందంతో ఆనందంగా ఆనందంతో ఆరోగ్యంగా' అనే నిదానంతో బార్బీ స్కిన్ కేర్ క్లినిక్ దాదాపు 28 సంవత్సరాల నుంచి ఎంతో కృషి చేస్తుందన్నారు. నయనమ్.. ప్రధానమ్ అన్నట్లుగా శరీరంలో అన్ని భాగాల తర్వాత అధిక ప్రాధాన్యత చర్మానికి ఉంటుందన్నారు. బొల్లి మచ్చలు అంటువ్యాధి కాదని, భయపడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. ఎలాంటి చెట్ల మందులు తీసుకోకుండా, నొప్పి లేకుండా ట్రీట్ మెంట్, డైట్ ద్వారా తగ్గించుకోవచ్చునని ఆయన సూచించారు. బొల్లి మచ్చలతో బాధపడాల్సిన అవసరం లేదని, ముఖ్యంగా తమ స్కిన్ కేర్ క్లినిక్ లో బొల్లి మచ్చల వ్యాధిని తగ్గించడం, నల్ల మచ్చలు, మొటిమలు, మొటిమ గుంటలు నిర్మూలించడంలో లేజర్ అండ్ సర్జికల్ చికిత్సల ద్వారా పూర్తి నయం చేయవచ్చునన్నారు. జుట్టు రాలడం, బట్టతలకు అత్యాధునిక చికిత్సలు అందిస్తున్నామన్నారు. తమ క్లినిక్‌లు హిమాయత్ నగర్, కోఠి, కేపీహెచ్‌బీ కాలనీ, ఏపీలో విజయవాడ, వైజాగ్ ప్రాంతాల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పేద, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వైద్యం ఛార్జీలు ఉండటం తమ ప్రత్యేకత అన్నారు. ప్రతీ మంగళవారం ఉదయం 10 గంటల నుంచి 1 గంటల వరకు పేదలకు ఉచితంగా హిమాయత్ నగర్ బ్రాంచీలో వైద్య సేవలతో పాటు భోజన సౌకర్యం ఉంటుందన్నారు. అన్ని రకాల చర్మ, కాస్మోటిక్ చికిత్సలు తమ వద్ద అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. పూర్తి వివరాల కోసం ఫోన్ నెంబర్: 8885625515ను సంప్రదించవలసిందిగా ఆయన కోరారు.

జైగోమాటిక్ ఇంప్లాంట్స్

డెంటల్ రిస్టోరేషన్‌లో గేమ్ ఛేంజర్



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

డెంటల్ ఇంప్లాంట్ల రంగంలో తీవ్రమైన దవడ ఎముక నష్టం ఉన్న రోగులకు జైగోమాటిక్ ఇంప్లాంట్లు ఒక ఆధునిక పరిష్కారంగా నిలుస్తాయి. మామూలుగా ఇంప్లాంట్లు వేయ టానికి బలమైన ఎముక అవసరమవుతుంది. కానీ పైన దవడ తక్కువ ఎముక ఉన్న వ్యక్తులకు రెగ్యులర్ ఇంప్లాంట్లు వేయడానికి సవాళ్లు ఎదురవుతాయి. ఇలాంటి పరిస్థితులలో జైగోమా టిక్ ఇంప్లాంట్లు చేసే అవకాశం ఉంటుంది. జైగోమాట ిక్ ఇంప్లాంట్లు రెగ్యులర్ ఇంప్లాంట్ల కంటే పొడవుగా ఉంటాయి. జైగోమా ఎముక నుండి సపోర్ట్ తీసుకోవడం వలన, ఇది దట్టంగా, స్థిరమైన పునాదిని అందిస్తుంది. ఇది చిగురు వ్యాధులు, ట్రామా లేదా పుట్టుకతో వచ్చే లోపాలు వంటి పరిస్థితుల కారణంగా పైన దవడలో తగినంత ఎముక లేని రోగులకు అనుకూల చికిత్స పద్ధతి. దవడ యొక్క బేసల్ కార్టికల్ ఎముకలో ఉంచబడిన బేసల్ ఇంప్లాంట్లు కాకుండా, జైగోమాటిక్ ఇంప్లాంట్లు జైగోమా ఎముక యొక్క బలాన్ని పెంచుతాయి, మెరుగైన స్థిరత్వం, దంత అనుకూలతకు మద్దతును అందిస్తాయి.

జైగోమాటిక్ ఇంప్లాంట్స్ యొక్క ప్రయోజనాలు మరెన్నో ఉన్నాయి. జైగోమాటిక్ ఇంప్లాంట్స్ వలన బోన్ గ్రాఫ్టింగ్ లాంటి ఇన్వేసివ్ పద్ధతిని తొలగించవచ్చు. ఇది వేగవంతమైన, మరింత సమర్ధవంత మైన చికిత్స ప్రక్రియకు దారి తీస్తుంది, రోగులు మరింత త్వరగా పనితీరు తిరిగి పొందేందుకు వీలు కల్పిస్తుంది.

అయినప్పటికీ, జైగోమాటిక్ ఇంప్లాంట్లు విజయవంతంగా ఉంచడా నికి అధిక స్థాయి నైపుణ్యం, అనుభవం అవసరం. దంత వైద్యులు అధునాతన శస్త్రచికిత్సా పద్ధతుల్లో నైపుణ్యం కలిగి ఉండాలి సమస్యలను నివారించ డానికి ఫేషియల్ అనోటమి పూర్తిగా అర్థం చేసుకోవాలి. 3డీ సీబీసీ టీ స్కాన్‌ల వంటి అధునా తన ఇమేజింగ్ టెక్నాలజీలు ఈ విధానాలను ఖచ్చితత్వ ంతో ప్లాన్ చేయడంలో అమలు చేయడంలో అవసరం.

జైగోమాటిక్ ఇంప్లాంట్లు డెంటల్ ఇంప్లాం టాల జీలో గణనీయమైన పురోగతిని సూచిస్తాయి, తీవ్రమైన దవడ ఎముక నష్టం ఉన్న రోగులకు ఆచరణీయమైన పరిష్కారాన్ని అంది స్తాయి. బోన్ గ్రాఫ్టింగ్ అవసరాన్ని దాట వేయడానికి కృత్రిమ దంతాల కోసం తక్షణ మద్దతును అందించే వారి సామర్థ్యం రెగ్యులర్ బేసల్ ఇంప్లాంట్ల కంటే వారి ఆధిపత్యాన్ని నొక్కి చెబుతుంది. సరైన నైపుణ్యం సాంకేతిక మద్దతుతో, జైగోమాటిక్ ఇంప్లాంట్లు చిరునవ్వులను పునరుద్ధరించగలవు చాలా మంది రోగుల జీవిత నాణ్యతను మెరుగుపరుస్తాయి.

వర్షాకాలంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి

డాక్టర్ అలేఖ్య



నవతెలంగాణ- సిటీబ్యూరో

వర్షాకాలం దృష్ట్యా ఇప్పుడు కురుస్తున్న వర్షాల వలన వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది సుప్రజ హాస్పిటల్ డాక్టర్ అలేఖ్య (జనరల్ ఫిజీషియన్ ఎంబీబీఎస్ ఎండీ) అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలంలో ఏర్పడిన మార్పులతో అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. దోమలు కూడా వ్యాప్తి చెంది ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్నారని తెలిపారు. అందుకే సరైన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అస్తమా, ఊపిరితిత్తుల సమస్యలు ఉన్నవారు ఈ కాలంలో జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. చలిగాలుల ప్రభావంతో ఇలాంటి వాళ్లు త్వరగా అనారోగ్యానికి గురవుతారని అన్నారు. వర్షాల వలన నీటి కాలుష్యం అవుతుందన్నారు. రోడ్లపై నిలిచిన వర్షపు నీటిలో చెత్తా చెదారం చేరి పారుతుండడంతో తాగునీరు కలుషితం అయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ కలుషితమైన నీళ్లలో టైఫాయిడ్, కామెర్లు, కలరా వంటి జ్వరాలకు కారణమయ్యే బ్యాక్టీరియాలు ఉంటాయన్నారు. ఈ సీజన్లో కలుషితమైన, ఈగలు వాలిన ఫుడ్ తింటే బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ వస్తాయని, దీనివలన జ్వరం, విరోచనాలతోపాటు డయేరియా పెరుగుతుందని అన్నారు. దీంతో శక్తి తగ్గిపోయి, నీరసంగా కనిపించడమే కాకుండా బరువు కూడా తగ్గుతారని చెప్పారు.

కలుషితమైన నీళ్లు తాగడం వలన కలరా వస్తుందన్నారు. వికారం, వాంతులు వంటి లక్షణాలు.. మొదట పల్చటి విరోచనాలు అవుతాయన్నారు. వెంటనే చికిత్స తీసుకోకపోతే ప్రాణాపాయం కూడా ఉంటుందన్నారు. కలుషిత నీటిని తాగడం మూలంగా కాలేయంలో బయలు రువిన్ అనే రసాయనం ఉత్పత్తి పెరుగుతుందని, ఫలితంగా లివర్ పనితీరు దెబ్బతింటుందన్నారు. కడుపునొప్పి, జ్వరం, వాంతులతో పాటు కళ్ళు పసుపు రంగులోకి మారుతాయన్నారు. మూత్రం పసుపు పచ్చగా వస్తుందన్నారు. ఈ లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యుడిని కలిసి చికిత్స తీసుకోవాలని సూచించారు. లేదంటే రోగనిరోధక శక్తి తగ్గి కామెర్లు తీవ్ర ప్రభావం చూపుతాయన్నారు. ఈ వ్యాధులన్నీ కలుషితమైన నీరు తాగడం, ఫుడ్ తినడం వల్ల వస్తాయన్నారు. ఇవే కాకుండా దోమల వల్ల వచ్చే జ్వరాలు మరికొన్ని ఉన్నాయన్నారు. వర్షాకాలంలో వైరల్ ఫీవర్ ఎక్కువగా రావడానికి ప్రధాన కారణం దోమలు అని అన్నారు. గుంతలు, కాల్వలో నిల్వ ఉండే నీళ్లపై ఉంటాయి. వాటిలో గుడ్లు పెట్టి సంఖ్య పెంచుకుంటాయన్నారు. దోమలు కుట్టడం వలన డెంగ్యూ చికెన్ గున్యా, మలేరియా వంటి వైరల్ ఫీవర్లు వస్తాయన్నారు. డెంగ్యూ జ్వరం ముఖ్యమైనదని, ఈ వైరస్ లో నాలుగు రకాలు ఉంటాయన్నారు. డెంగ్యూ వచ్చిన వాళ్లలో తలనొప్పి, ఒళ్ళు నొప్పులు ఉంటాయన్నారు. టైగర్ ఎడిషన్ ఆల్బో ఫిక్టాస్ దోమ కుట్టడం వల్ల చికెన్ గునియా వస్తుందని, దీని ప్రభావంతో కీలు బాగా నొప్పి పెడుతుందన్నారు. జ్వరం, తలనొప్పి, వికారం, కండరాల నొప్పి, అలసట వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు. నీళ్లు, పండ్లు, రసాలు, మజ్జిగ వంటివి ఎక్కువగా తాగితే తొందరగా కోలుకుంటారన్నారు. ఫిమేల్నా ఎలసిస్ అనే దోమ వల్ల మలేరియా వస్తుందన్నారు. దోమ కుట్టిన రెండు వారాలలో లక్షణాలు బయటపడతాయని చెప్పారు. 24 గంటలూ జ్వరం, చలితో కూడిన జ్వరం రావడం మలేరియా ప్రధాన లక్షణం అని తెలిపారు. ఇంకా ఒళ్లు నొప్పులు ఉంటాయన్నారు. దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అందుకోసం లిక్విడ్ వేపా రైజర్ మస్కిటో, దోమతెరలు ఉపయోగించాలని సూచించారు. ఇంకా ఇంటి చుట్టుపక్కల నీళ్లు నిలువ లేకుండా చూడాలన్నారు. తగు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఆరోగ్యానికి కాపాడుకోవచ్చని అన్నారు.

'మన నాగోల్.. మన సుప్రజ'



నవతెలంగాణ- సిటీబ్యూరో

సుప్రజ ఏ యూనిట్ ఆఫ్ దంతూరి హాస్పిటల్స్ ఏర్పాటు చేసి రెండు సంవత్సరాలు పూర్తి అయిందని మేనేజింగ్ డైరెక్టర్ సిగ విజయ్ కుమార్ గౌడ్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది వైద్యులు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి వైద్యం అందిస్తున్న డాక్టర్లకు డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. మానవసేవే మాధవసేవ అనేదాన్ని బలంగా నమ్ముతూ దానిని ఆచరణలో చూపాలని ఉద్దేశంతో నాగోల్ పరిసర ప్రాంతాల ప్రజలకు.. మన నాగోల్ మన సుప్రజ అనే ఒక కాన్సెప్ట్ తీసుకొస్తున్నామని అన్నారు. దీని ముఖ్య ఉద్దేశం ప్రస్తుత కుటుంబంలో ఇద్దరూ కలిసి సంపాదిస్తే ఎక్కువగా ఖర్చు చేసేది విద్య, వైద్యానికే ఎక్కువ శాతం అని అన్నారు. సాధ్యమైనంతవరకు ప్రతి ఒక్కరికీ మంచి వైద్యం అందించాలనే ఉద్దేశంతో మన నాగోల్ మన సుప్రజను తీసుకొస్తున్నామన్నారు. రోగులకు అవసరమయ్యే వైద్య పరీక్షలు నిర్వహిస్తూ ఫ్రెండ్లీ వైద్య సేవలను అందించాలనే లక్ష్యం అన్నారు. దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హాస్పటల్ నందు ఖరీదైన వైద్యాన్ని అతి తక్కువ ఖర్చుతో ప్రతి ఒక్కరికీ అందిస్తున్నామని చెప్పారు. అన్ని రకాల ఓపీ సేవలు 50 రూపాయలు మాత్రమేనని ఇన్వెస్టిగేషన్స్, ఫార్మసీ బిల్లింగ్ పై 30% రాయితీ అందిస్తున్నామని అన్నారు. మా హాస్పిటల్ నందు ఎంతో అనుభవం ఉన్న డాక్టర్లు అధునాతనమైన టెక్నాలజీతో వైద్య సేవలు అందిస్తున్నామని అన్నారు. దీనిని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని కోరారు.

డయాబెటిక్ ఎటాక్ కాకుండా జాగ్రత్తలు..



డాక్టర్ నాగేందర్ రెడ్డి

నవతెలంగాణ-సిటీ బ్యూరో

మధుమేహం వచ్చిన తర్వాత జాగ్రత్తలు తీసుకోవడానికి బదులు.. దీని బారిన పడకుండా ముందు నుంచే జాగ్రత్త పడాలని డాక్టర్ నాగేందర్ రెడ్డి అన్నారు. డయాబెటిక్ రెండు రకాలు ఉంటాయన్నారు. అవి టైప్ వన్ డయాబెటిస్, టైప్ టు డయాబెటిస్.. ఈ రోజుల్లో చాలామందిని వేధిస్తున్న సమస్య టైప్ టు డయాబెటిస్ అని అన్నారు. సాధారణంగా మధుమేహం బారిన పడితే జీవితాంతం దాన్ని అదుపులో పెట్టుకోవాల్సిందే అని అన్నారు. దీని తీవ్రతను బట్టి వైద్యులు మందులు సూచిస్తారని తెలిపారు. కొన్నిసార్లు ఇది ప్రాణాంతకంగా కూడా మారవచ్చు అని అన్నారు. కుటుంబ సభ్యులు ఎవరికైనా మధుమేహం ఉంటే మరింత అప్రమత్తంగా ఉంటూ జీవన శైలిలో మార్పు చేసుకోవాలన్నారు.

డయాబెటిస్ రాకుండా ఎలా కాపాడుకోవాలి ..

డయాబెటిస్ బారిన పడకూడదంటే హెల్తీ ఫుడ్ తీసుకుంటూ మంచి అలవాట్లతో జీవనశైల్ని ఎంచుకోవాలన్నారు. మధుమేహాన్ని నివారించుకోవడానికి కొన్ని పద్ధతులు ఉన్నాయి. ఇలాంటి చిన్న చిన్న మార్పులు కూడా చాలా పెద్ద ప్రభావం చూపుతాయని అన్నారు. తీపిగా ఉండే మిఠాయిలు, చక్కర పానీయాలు, గ్లేసిమిక్ ఇండెక్స్ ఎక్కువగా ఉంటుందన్నారు. రోజు ఆర్టిఫిషియల్ షుగర్స్ డ్రింక్స్ లేదా కూల్ డ్రింక్స్ తాగే వ్యక్తులకు టైప్ టు డయాబెటిస్ వచ్చే అవకాశం 80 శాతం ఎక్కువగా ఉందని ఓ పరిశోధనలో తేలిందన్నారు.

ఆరోగ్యకరమైన బరువు ..

వెయిట్ మేనేజ్మెంట్ పై ప్రతి ఒక్కరూ శ్రద్ధ పెట్టాలన్నారు.ఎందుకంటే అధిక బరువు మధుమేహానికి ముఖ్య కారణం అని చెప్పారు. బరువును అదుపులో ఉంచుకోవాలని సూచించారు.దీని ద్వారా డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గించవచ్చని అన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా మధుమేహం వచ్చే ప్రమాదాన్ని 60% వరకు నివారించవచ్చని అన్నారు .

ఆహారం తీసుకునే విధానం.. బఠానీలు, బ్రకోలీ పప్పు ధాన్యాలు, ఓట్స్ నాట్స్ బీన్స్ అంటే ఆహారాల్లో ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుందని, ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిని తగ్గిస్తుందన్నారు. రక్తపోటును అదుపులో ఉంచుతుందన్నారు. బరువు పెరగకుండా కాపాడుతుందన్నారు. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుందన్నారు. రోజువారి ఆహారంలో తృణధాన్యాలను తీసుకోవాలని సూచించారు. మీ బరువు నియంత్రణలో ఉన్నంత మాత్రాన పూర్తిస్థాయిలో ఆరోగ్యంగా ఉన్నట్లు చెప్పలేమని అన్నారు. ఎందుకంటే వెయిట్ మేనేజ్మెంట్‌కు తోడు శారీరక శ్రమ ఉంటేనే జీవ క్రియలు సక్రమంగా జరుగుతాయని అన్నారు. వాకింగ్, జాగింగ్, సైక్లింగ్ యోగ వంటివి చేయడం వల్ల బద్ధకాన్ని దూరం చేసి శారీరాన్ని మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయన్నారు.

డయాబెటిక్‌ని వారించడంలో నిద్ర కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. మంచి ఆహారం, జీవనశైలిలో మార్పులు పాటించినా నిద్ర సరిగా లేకపోతే ప్రయోజనం ఉండదన్నారు. నిద్ర తక్కువైతే శక్తి కోసం ఫుడ్ ఎక్కువ తీసుకుంటారు.. ఇది బరువు పెరగడానికి ముఖ్య కారణం కావచ్చు అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ 6 నుంచి 7 గంటలు నిద్రపోవాలని సూచించారు. ఆల్కహాల్ డ్రింక్స్ రోజు తాగడం వలన బాడీలో ట్రై గ్లిజరైడ్ లెవెల్స్ పెరిగి బరువు పెరగవచ్చు.. అందుకే ఆల్కహాల్ తక్కువగా తీసుకోవాలన్నారు. వీలైతే డ్రింకింగ్ పూర్తిగా మానేయడం మంచిదని అన్నారు. స్మోకింగ్ ఆరోగ్యానికి హానికరం అన్నారు.

విటమిన్ 'డి' లోపం ఉన్నవారికి దీనిని భర్తీ చేసే ఆహారం లేదా సప్లిమెంట్స్ ఇచ్చినప్పుడు వారి శరీరంలోనే ఇన్సులిన్ ఉత్పత్తి చేసే కణాలు మెరుగ్గా పనిచేయడం ప్రారంభిస్తాయని అన్నారు. తద్వారా వారి రక్తంలో చక్కెర స్థాయి అదుపులోకి వస్తుందని అన్నారు. డి విటమిన్ అధికంగా ఉండే ఫ్యాట్, ఫిష్, ఆరెంజ్ జ్యూస్, పాలు, గుడ్లు వంటివి తీసుకోవాలని సూచించారు. చాలామందికి డయాబెటిస్, బీపీ మెడిసిన్ మీద రకరకాల అభిప్రాయాలు ఉన్నాయని చెప్పారు.మెడిసిన్ తీసుకోవడం వల్ల కిడ్నీలు పాడవుతాయని ఒక అపోహ ఉంది, ఇది కేవలం ఒక అపోహ మాత్రమే అన్నారు. డాక్టర్ల సలహాలు, సూచన మేరకు మందులు తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి ఎటువంటి హాని జరగదని అన్నారు.

కొంతమంది తక్కువ సమయంలో బరువు తగ్గేందుకు సూచించే ఆహారాలను ఫ్యాడ్ డైట్స్ తీసుకుంటూ ఉంటారన్నారు. ఇలాంటివి ఆరోగ్యానికి హానికరమైనవి, శరీరంపై ప్రతికూల ప్రభావం చూపిస్తాయన్నారు. పూర్తిస్థాయిలో పోషకాలు లేకపోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలో హెచ్చుతగ్గులకు కారణమవుతాయన్నారు. ఫలితంగా డయాబెటిస్ ముప్పు పెరుగుతుందని, అందుకే బరువు తగ్గాలని చూసేవారు ఇలాంటి ఆహారాలకు దూరంగా ఉండడం మంచిదని అన్నారు.

వర్షాకాలంలో
ఆరోగ్యంగా ఉండడానికి సూచనలు

డాక్టర్ రాందాస్

నవతెలంగాణ-సిటీబ్యూరో

వర్షాకాలంలో వచ్చే సీజనల్ అనారోగ్య సమస్యలపై జీవన్ సాయి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రామదాసు మాట్లాడారు. చలి, వర్షాకాలాల్లో వచ్చే దగ్గు, ఆయాసం,ట్రాన్సిల్స్, అస్తమా ఎక్కువగా ఉంటుందన్నారు. షుగర్ పేషెంట్లు జాగ్రత్తగా ఉండాలన్నారు. నిరంతరం ఆరోగ్యాన్ని పరిరక్షించుకుంటూ తగిన మోతాదులో మందులు వేసుకోవాలని సూచించారు. ఈ మధ్యకాలంలో పోస్ట్ కోవిడ్ వలన హార్ట్ ఎటాక్‌లు ఎక్కువగా సంభవిస్తున్నాయని చెప్పారు. కావున చాతికి సంబంధించిన నొప్పి, ఆయాసాన్ని గానీ అంత తేలికగా తీసుకోవద్దని హెచ్చరించారు. ఈ సూచనలు కనిపించగానే డాక్టర్ వద్దకెళ్లి పరీక్షించుకోవాలని అన్నారు. ఈ వర్షాకాలంలో నీటిని వేడి చేసుకొని తాగాలన్నారు. ఆహారాన్ని సాధ్యమైనంత వరకు ఇంట్లోనే తీసుకోవాలని, బయట ఆహారాన్ని తీసుకోకపోవడం మంచిదని సూచించారు. ఈ వర్షాకాలం బయట ఆహారం తీసుకోవడం వల్ల అనారోగ్యానికి గురికావాల్సి వస్తుందన్నారు.

ఈ వర్షాకాలం ఇల్లును శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ వర్షాకాలం టైంలో దోమల వలన టైఫాయిడ్, మలేరియా జ్వరాలు వచ్చే ప్రమాదం ఉందని అన్నారు. ముఖ్యంగా పిల్లలు జాగ్రత్తగా ఉండాలని, వీరికి జ్వరం, దగ్గు, జలుబు వచ్చినప్పుడు పిల్లల్ని బలవంతంగా స్కూల్‌కి పంపియొద్దని అన్నారు. ఇవి ఇతర పిల్లలకి వచ్చే అవకాశం ఉందన్నారు. పిల్లలకు ఆహారం ఎప్పటికప్పుడు తయారుచేసి పెట్టాలన్నారు. ముఖ్యంగా ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవడం ముఖ్యమని, దీని వలన దోమల బారిన పడకుండా ఉంటామని చెప్పారు.

ఓనస్ రోబోటిక్‌లో నూతన కార్డియాలజీ విభాగం

నవతెలంగాణ-సంతోష్‌నగర్

హైదరాబాద్‌లోని యాకత్‌పురా నియోజకవర్గం ఐఎస్‌సదన్ డివిజన్ పరిధిలో ఉన్న చంపాపేట్ ఓనస్ రోబోటిక్ మరియు కార్డియాక్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో కొత్త అత్యాధునిక కార్డియాలజీ విభాగం ప్రారంభించబడిందని డాక్టర్ బాలరాజు నాయుడు అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. కొత్త డిపార్ట్మెంట్ అత్యాధునిక సాంకేతికతను కలిగి ఉందన్నారు. అత్యంత నైపుణ్యం కలిగిన కార్డియాలజిస్టు, నర్సులు మరియు టెక్నీషియన్ల బృందంతో అత్యుత్తమ స్థాయి రోగుల సంరక్షణను అందించడానికి కట్టుబడి ఉందన్నారు. ఓనస్ రోబోటిక్ మరియు కార్డియాక్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లోని కార్డియాలజీ విభాగం అధునాతన రోగనిర్ధారణ మరియు చికిత్స సామర్థ్యాలను కలిగి ఉందన్నారు. వీటిలో అత్యాధునిక కార్డియాక్ క్యాథ్ ల్యాబ్, ఇమేజింగ్ పరికరాలు, అంకితమైన కార్డియాక్ సర్జరీ సూట్లు ఉన్నాయన్నారు. రొటీన్ చెక్-అప్లు మరియు నాన్- ఇన్వాసివ్ ప్రొసీజర్‌ల నుండి కాంప్లెక్స్ కార్డియాక్ ఇంటర్వెన్షనల్ ప్రొసీజర్స్ మరియు సర్జరీల వరకు రోగులకు సమగ్రమైన సేవలకు యాక్సెస్ ఉంటుందన్నారు.

కొత్త విభాగం అధిపతి, సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ లక్కిరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. 'మా అధునాతన సాంకేతికత మరియు అనుభవజ్ఞులైన బృందంతో రోగి-కేంద్రీకృత వాతావరణంలో రోగులకు అత్యున్నత స్థాయి హృదయనాళ సంరక్షణను అందించడమే మా లక్ష్యం అని అన్నారు. మేము నివారణ సంరక్షణ నుండి అత్యంత సవాలుగా ఉన్న కార్డియాక్ కేసుల వరకు అన్నింటినీ నిర్వహించడానికి సన్నద్ధమయ్యామన్నారు.

కొత్త కార్డియాలజీ విభాగం ముఖ్య లక్షణాలు..

అధునాతన ఇమేజింగ్ టెక్నాలజీ : ఖచ్చితమైన రోగ నిర్ధారణ మరియ పర్యవేక్షణ కోసం అత్యాధునిక ఎంఆర్ఐ, సీటీ మరియు అల్ట్రాసౌండ్ యంత్రాలు.

కార్డియాక్ కాథెటరైజేషన్ ల్యాబ్స్ : కనిష్ట ఇన్వాసివ్ విధానాలు మరియు జోక్యాల కోసం అత్యాధునిక సౌకర్యాలు.

ఎలక్ట్రోఫిజియాలజీ సేవలు : అరిథ్మియా మరియు ఇతర విద్యుత్ గుండె సమస్యలతో బాధపడుతున్న రోగులకు సమగ్ర సంరక్షణ.

కార్డియాక్ రిహాబిలిటేషన్: శస్త్రచికిత్స లేదా గుండె సంబంధిత సంఘటనల తర్వాత రోగులు కోలుకోవడానికి మరియు వారి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడే ప్రత్యేక కార్యక్రమం.

24/7 ఎమర్జెన్సీ కేర్ : అత్యవసర మరియు అత్యవసర పరిస్థితుల కోసం కార్డియాలజీ నిపుణులు దాదాపు 24 గంటల పాటు అందుబాటులో ఉంటారు.

అద్భుతమైన క్లినికల్ కేర్ను అందించడంతో పాటు, ఓనస్ రోబోటిక్ మరియు కార్డియాక్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లోని కార్డియాలజీ విభాగం కొనసాగుతున్న పరిశోధనలు మరియు క్లినికల్ ట్రయల్స్ ద్వారా కార్డియాలజీ రంగాన్ని అభివృద్ధి చేయడానికి కట్టుబడి ఉందన్నారు. ఇది రోగులకు తాజా చికిత్సలు మరియు అందుబాటులో ఉండేలా చేస్తుందన్నారు.

హాస్పిటల్ గురించి..

ఓనస్ రోబోటిక్ హాస్పిటల్స్ -మీ బాధ్యత ఉందిపై యూఎస్ వ్యవస్థాపకుడు ఎండీ డాక్టర్. బాలరాజు నాయుడు..ప్రయాణం ప్రారంభించింది పై 1 స్టంప్ జూలై 2018 తో 30 బెడ్ల ఆస్పత్రి, 24 గంటలు ఫార్మసీ మరియు 24 గంటల విశ్లేషణ మైలురాయి-అందుకుంది ఉత్తమమైనది వైద్యుడు అవార్డును అప్పటి సీఎం గవర్నర్ రోసయ్య నుండి అందుకున్నాడు. కొత్త చొరవ కోసం ది ప్రథమ సమయంలో భారతదేశం ఓనస్ హాస్పిటల్ ఆన్ చక్రాలు. మైలురాయిది నినాదంకు సాధిస్తారు. మోకాలి సంరక్షణ పై చక్రాలు నడవండి కోసం ఆరోగ్యకరమైన మోకాళ్ళ మోకాలి వాకథాన్ 2019-2020. విస్తరణ నుండి 30 పడకలు కు 50 పడకలతో అదనంగా యొక్క ఆరోగ్యశ్రీ ఈహెచ్ఎస్ సేవలు. 1200 శస్త్రచికిత్సలు మరియు 20000 సంతోషంగా రోగులు. వెన్నెముక సర్జరీ శాఖ నిర్వహించారు ద్వారా డా. శ్రీధర్ జక్కేపల్లి నిర్వహించారు. గ్రామం గ్రామీణ శిబిరాలు కార్యాచరణ వంటి ఒక భాగం యొక్క సీఎస్ఆర్ చొరవ. మైలురాయి - నిర్వహించారు వెబ్నార్లు పై కొత్త సాంకేతికంతో అంతర్జాతీయ సర్జన్ డా. ఆండ్రే ఫియర్రా, కన్సల్టెంట్ హిప్ రీప్లేస్మెంట్ సర్జన్, క్లినిక్ డు పార్క్, లియోన్, ఫ్రాన్స్. 2021 ప్రారంభోత్సవం యొక్క కొత్త నిరోధించుతో 25 పడకలు ఐసీయూ మరియు మొత్తం సామర్థ్యంకు 100 పడకల ఆస్పత్రి.

మైలురాయి - డా. బాలరాజు నాయుడు వంటి అతిథి యొక్క గౌరవం పాటుతో గౌరవప్రదమైనది మంత్రి కేటీఆర్ మరియు ప్రసిద్ధి చెందిన ఆర్థో సర్జన్ డాక్టర్ గురువా రెడ్డి వద్ద హైబిజ్ మీడియా అవార్డులు. 2022 ఆవిష్కరించారు 25 పడకలు ఐసీయూ, ఎమర్జెన్సీ సేవలు మరియు 24/7 క్లిష్టమైన జాగ్రత్త జట్టు పై 15 ఆగష్టు 2022. ఐఎస్‌బీ గ్రాడ్యుయేషన్ కోసం ఆధునిక నిర్వహణ కార్యక్రమం ఆరోగ్య సంరక్షణ. మైలురాయి - అందుకుంది దేశం వెడల్పు అవార్డు వంటి ది ఉత్తమమైనది ఆర్థోపెడిక్ సర్జన్ హైదరాబాద్ సిటీ జాయింట్ కమీషనర్ శ్రీ రమేష్ రెడ్డి. ఉత్తమమైనది ఆర్థోపెడిక్ వైద్యుడు అవార్డు నుండి గౌరవనీయుడు ఆరోగ్యం మంత్రి హరీష్ రావు క్రికెటర్ కపిల్ దేవ్ అత్యుత్తమంగా టాప్ త్రీ అందుకుంది. ఆర్థోపెడిక్ సర్జన్‌జి అవార్డును వ్యాపారం 2022.2023 నిర్వహించారు. ఎస్‌కే పరుగు పై 5 వ మార్చి 2023తో నినాదంకు పోరాడండి ఊబకాయం - పోరాడండి నొప్పి- మీ మోకాలు అండ్ వీపును రక్షించండి. ఉచిత ఆరోగ్యం శిబిరాలు గేట్‌లో సంఘాలు, పార్కులు, మరియు దేవాలయాలు మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం యొక్క ప్రాముఖ్యతను వ్యాప్తి చేయడానికి నిర్వహించారు. ఆరోగ్యం చర్చలు అండ్ వెబ్నర్లపై 'జీవితం దాటి పని' ద్వారా డా. బాలరాజు నాయుడు డా. ఉషా గౌషల్. మైలురాయి -5 ప్రతిష్టాత్మకమైనది అవార్డులు, పైగా 5000 విజయవంతమైంది శస్త్రచికిత్సలు, మరింత కంటే 100000 సంతోషంగా ఉన్న రోగులు. 5 సంవత్సరాలు. ఇప్పుడు, కొత్త మరియు ది తాజా సాంకేతికత ఉంది ఉండటం జోడించారు. మరింత ఖచ్చితమైన శస్త్రచికిత్సలు. పరిచయం చేస్తోంది వరల్డ్స్ ప్రథమ పూర్తిగా ఆటోమేటిక్ రోబోటిక్ సిస్టమ్ ఇది ఓనస్ హాస్పిటల్స్ ని ఓనస్ రోబోటిక్ హాస్పిటల్స్ గా మారుస్తుంది. 2024 స్థాపించబడింది. గుండె పునాదిలో ది నెల యొక్క ఏప్రిల్-2024 ద్వారా 4 దర్శకులు డా.బాలరాజు నాయుడు, శ్రీ రామ నాయుడు, డా.కిరణ్ కుమార్ రెడ్డి, డా.రవి కిరణ్. విజన్ యొక్క మంచిది గుండె పునాది - ఉంది ప్రారంభించండి. బహుళ ప్రత్యేకత ఆసుపత్రి వద్ద హయత్ జూలై-2024 నాటికి నగర్. స్థాపించు ఆరోగ్యం నగరం వద్ద ఉప్పల్ ద్వారా 2027 కు అందజేయడం అవసరమైన రోగులు మరియు అందించడానికి యువకులకు ఉద్యోగ అవకాశాలు.





తక్కువ ఫీజుతో
మెరుగైన వైద్య సేవలు
శ్రీకష్ణ హాస్పిటల్ డాక్టర్ ఎస్. అశోక్ శెట్టి

నవతెలంగాణ-సంతోష్‌నగర్



అన్ని వర్గాల వారికి తక్కువ ఫీజుతో మెరుగైన వైద్యం అందించడమే తమ లక్ష్యం అని మలక్‌పేట్ శ్రీకష్ణ హాస్పిటల్ డాక్టర్ ఎస్. అశోక్ శెట్టి అన్నారు. డాక్టర్స్ డేను పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ.. ఖరీదైన కార్పొరేట్ వ్యవస్థకు ధీటుగా ఖరీదైన టెస్టులు తక్కువ ధరలతో ప్రజలకు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఈ హాస్పిటల్ ఆర్థోపెడిక్ జర్నల్ చెక్ అప్ రెగ్యులర్‌గా పేద ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఇప్పుడు నడుస్తున్న కార్పొరేట్ వ్యవస్థకు ధీటుగా తక్కువ ఫీజుతో తమ హాస్పిటల్లో మెరుగైన వైద్యం జరుగుతుందని చెప్పారు.

"ఇతరుల ప్రాణాలను కాపాడటానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండే వారే వైద్యులు అలాంటి వైద్యులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు"

చవాన్ ఆస్పత్రిలో

హైపెక్ శస్త్ర చికిత్సలు విజయవంతం

- చవాన్ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ హైపెక్ డాక్టర్ ఉదయ్ చవాన్



నవతెలంగాణ-బడంగ్‌పేట్

రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం సాయి నగర్ కాలనీ, ఆర్‌సీఐ రోడ్డులో ఉన్న చవాన్ ఆస్పత్రిలో హైపెక్ శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహిస్తున్నట్టు చవాన్ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్, హైపెక్ డాక్టర్ ఉదయ్ చవాన్ తెలిపారు. నేడు డాక్టర్స్ డే సందర్భంగా నవతెలంగాణతో ఆయన మాట్లాడారు. దేశంలోనే హైపెక్ శస్త్ర చికిత్సల ఖర్చు ఎంత? దేశంలోనే హైపెక్ శస్త్ర చికిత్సల నిర్వహణకు సగటు ధర సుమారు రూ.4లక్షల నుండి ప్రారంభమై రూ.7లక్షలు లేదా అంతకంటే ఎక్కువ ఖర్చు అవుతుంది.ఈ ధరలో ఆస్పత్రి చార్జీలు,సర్జన్ ఫిజ్ అన్ స్టియా ఫీజులు, మందుల ప్రక్రియకు సంబంధించిన ఇతర ఖర్చులు ఉంటాయి. హైపేక్‌ను శస్త్ర చికిత్సల తల్లి అని ఎందుకు పిలుస్తారు?.. ఇది చాలా విస్తృతమైన శస్త్ర చికిత్స. వాస్తవానికి ఈ ప్రక్రియకు మారు పేరు ఉంది. మోస్ ది మదర్ ఆఫ్ ఆల్ సర్జరిస్ దీనిలో క్యాన్సర్ బారిన పడిన ప్రతి అవయవం బయటకు తీస్తారు. చవాన్ ఆస్పత్రి వైద్య బృందం హైపెక్ సర్జరీని విజయవంతంగా పూర్తి చేసి కొనసాగిస్తుంది.

హైపెక్ సర్జరీ అంటే ఏమిటి?

హైపర్ తెర్మిక్ (హీటెడ్) ఇంట్రా పెరిటోనియల్ కేమో థెరపీ,(హైపెక్) అనేది పొత్తి కడుపు క్యాన్సర్‌తో బాధపడుతున్న రోగులకు కొత్త ఆశను కలిగించే శస్త్ర చికిత్స విధానం సైకో రెడకేటివ్ సర్జరీ అని పిలువ బడే దాని ద్వార కనిపించే కణితులను తొలగించిన వెంటనే రోగి పొత్తి కడుపులోపల వేడిచేసిన కిమో థెరపీ శక్తి వంతమైన మోతాదును పంపిణీ చేస్తారు.

హైపెక్‌లో ఏయే క్యాన్సర్లను సూచిస్తుంది?

హైపెక్ తో తరుచుగా చికిత్స పొందుతున్న క్యాన్సర్ రకాలల్లో సుడో మైక్సోయా పెరిటోని,ప్రైమరీ పెరిటోనియల్ మెనో తెలియోమా,కోలో రెక్టల్ క్యాన్సర్ అపెండిసియల్ క్యాన్సర్,గ్యాస్టిక్ క్యాన్సర్, పొత్తి కడుపు దాటి వ్యాపించని అండాశయ క్యాన్సర్ ఉన్నాయి.

హైపేక్ శస్త్ర చికిత్సకు ఎవ్వరు అర్హులు?

హైపెక్ శస్త్ర చికిత్సకు తగినంత ఆరోగ్యంగా ఉండాలి.గుండె జబ్బులు లేదా ఇతర తీవ్రమైన దీర్ఘకాలిక పరిస్థితులు ఒకటి కంటే ఎక్కువ ప్రేగుకు అవరోధం లేదా పాక్షిక అవరోధం ఉండకూడదు.మనుగడను పెంపొందించడంలో హైపెక్ శస్త్ర చికిత్సలు ఎంతవరకు విజయవంతం మైంది. మాసో తెలియోమా, అపెండిక్స్ పెరిటోనియల్ మెటాస్టాసిస్ లో సీ ఆర్ ఎస్/హైపెక్ 5సంవత్సరాల మనుగడను 10/శాతం కంటే తక్కువ నుండి 50/శాతం నుండి 90/శాతం వరకు గణనీయంగా మెరుగుపర్చింది. సీ అర్ ఎస్/ హైపెక్ ఈ కణిత రకాల సంరక్షణ ప్రమాదంగా పరిగణించబడుతుంది.

హైపెక్ తరువాత రికవరీ ఎంత కాలం ఉంటుంది?

ఈ ప్రక్రియ పూర్తి కావటానికి దాదాపు 8 నుంచి 10 గంటల సమయం పడుతుంది.సాధారణంగా హైపెక్ శస్త్ర చికిత్స తరువాత 6 నుంచి 12రోజుల వరకు ఆస్పత్రిలో ఉండాల్సి ఉంటుంది.పూర్తి పునరు ధ్ధరణకు 4నుండి 8 వారాలు పట్టవచ్చు.

నయనం ప్రధానం

నవతెలంగాణ-సిటీబ్యూరో



మానవ ఇంద్రియాల్లో అతి ముఖ్యమైనవి కళ్లు. కళ్లు లేని జీవితం ఊహించుకోలేము. మానవ శరీర అవయవాల్లో కళ్లకు ఉన్న ప్రాధాన్యత వేరు. ఈ ఆధునిక ప్రపంచంలో మనుషుల ఆహారపు అలవాట్లు, జన్యు పరమైన ఇబ్బందుల వలన కంటి జబ్బులు వచ్చే అవకాశాలు ఉన్నాయని ప్రముఖ కంటి వైద్యులు, వింధ్య హెల్త్ కేర్ స్పెషాలిటి క్లినిక్, లేజర్ కంటి ఆస్పత్రి నిర్వాహకులు డాక్టర్ నవనీత్ సర్వే అంటున్నారు. శనివారం డాక్టర్స్ డే సందర్భంగా ఆయన నవతెలంగాణ ప్రతినిధితో మాట్లాడుతూ కంటి జబ్బులు, వాటి పరిష్కార మార్గాలు వివరించారు.- నవజాత శిశువులు ప్రీ టర్మ్ డెలివరి లేదా 1500 నుండి 2000 గ్రాముల బరువు కన్నా తక్కువ బరువుతో పుట్టిన నవ జాత శిశువులు రెటినోపతి ఆఫ్ ప్రీ మెచ్యూరిటి బారిన పడే అవకా శాలు ఉంటాయన్నారు. వీరికి ఆర్ఓపీ ద్వారా స్క్రీనింగ్ చేసి రెటినల్ ఇంజక్షన్ లేదా రెటినల్ లేజర్స్ ద్వారా కంటి పరిష్కారం చూపించవచ్చని.. అశ్రద్ధ వహిస్తే శాశ్వత అంధత్వం వచ్చే ప్రమాదం ఉందన్నారు.

- పాఠశాల విద్యార్థుల నుండి కౌమారదశ వరకు రిఫాక్టివ్ ఎర్రర్స్ పరీక్షలు నిర్వహించి కాంటాక్ట్ లెన్స్, స్పెక్ట్రాక్ట్ కరక్షన్ లేదా లాసిక్ సర్జరీ ద్వారా కంటి జబ్బులు తొలగించవచ్చన్నారు.
- 40 సంవత్సరాలు దాటిన వారిలో క్యాటరాక్ట్ గల వారికి క్యాటరాక్ట్ సర్జరీ విత్ ప్రీమియం ఐఓసీ ఇంప్లాంటేషన్ సింట్రా ఓకులర్ లెన్స్ ద్వారా చికిత్స అందించ వచ్చన్నారు. 40 సంవత్సరాలు దాటిన షుగర్, బీపీ పేషంట్లకు రెటినోపతి (షుగర్) హైపర్‌టెన్సివ్ (బి.పి) పేషంట్లకు రెటినా లాన్సర్స్ లేదా ఇంజక్షన్ ద్వారా చికిత్స అందించవచ్చని తెలిపారు.
- 20 నుండి 60 సంవత్సరాల వారికి ప్రెజర్ ఎక్కువై కంటిపై ఒత్తిడి పెరగడంతో కంటి నరం ఒత్తిడికి గురైనప్పుడు గ్లూకోమా స్క్రీనింగ్ ద్వారా చికిత్స అందించవచ్చని తెలిపారు. ఈ ఆస్పత్రిలో గైనకాలజీ క్లినిక్, ఆర్థోపెడిక్ క్లినిక్‌లు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు.

ఫిజియోథెరపీతో కండరాలకు బలం

• డాక్టర్ జక్కిడి అనిల్‌రెడ్డి



నవతెలంగాణ-పెద్ద అంబర్‌పేట

నవతెలంగాణ : ఫిజియోథెరపీ అంటే ఏమిటి?

డాక్టర్: ఫిజియోథెరపీ అంటే కీళ్ల నొప్పులు, కండరాల నొప్పులు ఉన్నప్పుడు నొప్పి తగ్గించడం కోసం, అదే విధంగా కండరాలు బలం పెంచడం కోసం మిషన్లు యూస్ చేసిగాని ఎక్సర్సైజ్ వల్ల కండరాలు బలం పెంచేదాన్ని ఫీజియోథెరపీ అంటాం. దీంట్లో ఎక్సర్సైజ్ తెరపి అదే విధంగా టేపింగ్, ప్రత్యేకమయిన విధానాల ద్వారా చేస్తూ ఉంటాం.

నవతెలంగాణ : ఆపరేషన్ల ముందు తర్వాత ఫిజియోథెరపీ అవసరమా?

డాక్టర్: కచ్చితంగా అవసరం పడుతుంది. ఎందుకంటే ఆపరేషన్లు జరిగిన తర్వాత రెస్ట్‌లో ఉండడం వల్ల కండరాలు వీక్ అయిపోతాయి. మళ్లీ నార్మల్ ఆక్టివిటీ రావాలంటే కండరాల బలం పెంచాల్సిన అవసరం ఉంటుంది. పేషెంట్ పరిస్థితిని బట్టి ఎక్సర్‌సైజ్ అడ్వైజ్ చేస్తాం. కాబట్టి మళ్లీ నార్మల్ స్టేజ్‌కి రావాలంటే ఎక్సర్‌సైజ్ అవసరం కంపల్సరీ ఉంటుంది. దాంట్లో పేషంట్ అవసరాన్ని బట్టి రకరకాల ఎక్సర్‌సైజ్ చేపిస్తాం. ఉదాహరణకు ఇన్గ్వినల్, అబ్డామినల్, హెర్నియా లాంటి ఆపరేషన్ తర్వాత కండరాల బలం పెంచాల్సిన అవసరం కంపల్సరీగా ఉంటుంది.

నవతెలంగాణ: మోకాలు, తొంటి మార్పిడి ఆపరేషన్ తర్వాత మిగతా కీళ్ల ఆపరేషన్లలో అవసరం ఏంటి?

డాక్టర్: ఒక వ్యక్తి కీళ్లు అరిగినప్పుడు కీళ్ల మార్పిడి చేస్తా ఉంటారు. అట్లాంటి సమయంలో కీలు అరగడం వల్ల దాని ఆకారం మారిపోతాయి. అటువంటి సమయంలో కండరాలు బలహీనం అవ్వడం జరుగుతుంది. అలాంటి పరిస్థితులలో కండరాలు బలం పెంచి మామూలు నడక రావాలి అంటే ఆపరేషన్ ముందు కూడా ఫిజియోథెరపీ అవసరం ఉంటుంది. కానీ మన దగ్గర ఆపరేషన్ తర్వాత మాత్రమే ఫిజియోథెరపీ చేయించుకోవడం జరుగుతుంది. అలా కాకుండా ప్రీ ఆపరేటివ్ ఫిజియోథెరపీ తీసుకోవడం వల్ల ఆపరేషన్ తర్వాత రికవరీ ఈజీ ఉంటుంది.

నవతెలంగాణ : మెడనొప్పి నడుం నొప్పి లాంటి వెన్ను సమస్యల్లో ఫిజియోథెరపీ ఎలా పని చేస్తుంది?

డాక్టర్: ఈ మధ్యకాలంలో మనం సాధారణంగా అన్ని వయసులో మెడ నొప్పి, నడుం నొప్పి లాంటివి సమస్యలను మనం చూస్తా ఉన్నాం. వీటిలో కొన్ని నొప్పుల్లో తాత్కాలికంగా ఉపశమనం కోసం మందులు వాడడం వల్ల నొప్పి తగ్గుతుంది. కానీ మళ్లీ వెన్ను సాధారణ స్థితికి రావాలంటే ఫిజియోథెరపీలో నొప్పి తగ్గించడం కోసం ఉపయోగించే ఎలక్ట్రోతెరపి అదే విధంగా ఎక్సర్‌సైజ్‌లు చాలా బాగా ఉపయోగపడతాయి. భవిష్యత్తులో నొప్పి వచ్చే అవకాశాన్ని తగ్గిస్తాయి. మందులు కెమికల్ పెయిన్ మాత్రమే తగ్గిస్తాయి. మెకానికల్ పెయిన్స్‌కు కంపల్సరీ ఫిజియోథెరపీ అవసరం ఉంటుంది.

నవతెలంగాణ: చెస్ట్ ఫిజియోథెరపీ అంటే ఏమిటి?

డాక్టర్: చెస్ట్ ఫీజు అయితే ఊపిరితిత్తుల సమస్య వచ్చినప్పుడు గానీ అదే విధంగా గుండె ఆపరేషన్లు గుండె సమస్యలు ఉన్నప్పుడు ఊపిరితిత్తుల్లో నీరు పేరుకొని ఊపిరి తీసుకోవడం ఇబ్బంది అవుతుంది. అట్లాంటి పరిస్థితులలో ఊపిరితిత్తులలో ఉన్న నీరు బయటకు పోవడం కోసం పోస్చరల్ డ్రయినేజీ, చెస్ట్ ఫిజియోథెరపీని ఉపయోగించి ఊపిరితిత్తులను సాధారణ స్థితికి తీసుకొని రావడం జరుగుతుంది. ఈ చెస్ట్ ఫిజియోథెరపీ అనే చికిత్స కరోనా తర్వాత ఎక్కువగా అవగాహనలోకి వచ్చింది.

నవతెలంగాణ: స్పోర్ట్స్ ఫిజియోథెరపీ అంటే ఏమిటి?

డాక్టర్: క్రీడల్లో తగిలే గాయాల చికిత్సలో భాగంగా అదేవిధంగా కండరాల ధృఢత్వం పెంచడం కోసం ఆ క్రీడను బట్టి అవసరమైన కండరాల బలం పెంచడం కోసం ఫిజియోథెరపీ అవసరం పడుతుంది.

నవతెలంగాణ: ప్రెగ్నెన్సీలో ఫిజియోథెరపీ ఉపయోగం ఉంటుందా?

డాక్టర్: ఈ మధ్యకాలంలో డెలివరీలలో నార్మల్ డెలివరీ కంటే సిజేరియన్ డెలివరీ ఎక్కువగా అవుతున్నాయి. దీనికి కారణం ప్రజల్లో ఎక్సర్‌సైజ్ లేకపోవడం. పాతకాలంలో ఎవరి పనులు వాళ్లు చేసుకోవడం వల్ల కండరాలు బలంగా ఉండేటివి. కానీ ఇప్పుడున్న పనులు టెక్నాలజీ వల్ల శారీరక శ్రమ తగ్గి కండరాల బలం తగ్గింది. అట్లాంటి పరిస్థితుల్లో ప్రత్యేకమైన ఎక్సర్‌సైజ్ వల్ల నార్మల్ డెలివరీకి ఉపయోగపడుతుంది. అదేవిధంగా డెలివరీ తర్వాత రికవరీ కోసం కూడా పోస్ట్ నాటల్ ఫిజియోథెరపీ ఉపయోగపడుతుంది.

నవతెలంగాణ: జిమ్, ఫిట్నెస్ సెంటర్లలో ఫిజియోథెరపిస్ట్ అవసరం ఉంటుందా?

డాక్టర్: ఫిజియోథెరపిస్ట్ అంటేనే ఎక్సర్‌సైజ్ ట్రైనర్. కానీ మన దగ్గర ఉన్న జిమ్‌లో ఫిట్నెస్ సెంటర్లలో సర్టిఫైడ్ ట్రైనర్స్ మాత్రమే ఉంటున్నారు. అలా కాకుండా ఫిజియోథెరపిస్ట్ ఉండడం వల్ల ఎక్సర్‌సైజ్ వల్ల వచ్చే గాయాలు రాకుండా మనిషికి అవసరమైన ఫిజికల్ ఎగ్జామినేషన్ చేసి దానికి సంబంధించిన ఎక్సర్‌సైజ్ చేయిస్తే మంచి ఫలితాలు ఉంటాయి..

నవతెలంగాణ: ఫిజియోథెరపీలో ఏ ఏ నొప్పులకి సమస్యలకి పరిష్కారం ఉంటుంది?

డాక్టర్: ఫిజియోథెరపీలో కీళ్ల నొప్పులు, కండరాల నొప్పులు, పక్షవాతం, ముఖం పక్షవాతం, కండరాల బలహీనత ఆపరేషన్ తర్వాత కోల్కోవడం కోసం ఫిజియోథెరపీ అవసరం పడుతుంది. ఈ మధ్యకాలంలో ప్రజల్లో అవగాహన పెరిగిన తర్వాత మందుల వల్ల ఏర్పడే దుష్ప్రభావాలు తెలిసిన తర్వాత ఆల్టర్నేటివ్ మెడిసిన్‌లో భాగంగా ఫిజియోథెరపీని ఆశ్రయిస్తు న్నారు. ప్రజల్లో అవగాహన పెరిగింది. ఇది మన జీవిన విధానం.

నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యం

• ప్రగ్మ హాస్పిటల్ ఏజీఎం మొరిశెట్టి సంతోష్ కుమార్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే తమ లక్ష్యమని ప్రగ్మ హాస్పిటల్ ఏజీఎం మొరిశెట్టి సంతోష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ..మా హాస్పిటల్ నందు డాక్టర్ డే సందర్భంగా జనరల్ ఫిజీషియన్ రూ.50కే కన్సల్టెన్సీ సేవలు అందిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైద్యవృత్తి చాలా పవిత్రమైనదని, వైద్యం చేసే అవకాశం కొందరికి లభిస్తుందన్నారు. జబ్బులు మొదలుకొని ప్రమాదం జరిగినప్పుడు వైద్యులే తిరిగి ప్రాణాలు పోస్తారని పేర్కొన్నారు. నిజానికి వైద్య వృత్తికి ఎంతో గుర్తింపు, గౌరవం ఉందని రోగి ప్రాణాలు కాపాడేందుకు వైద్యులు నిరంతరం కృషి చేస్తారని తెలిపారు. వారి సేవలు వెలకట్టలేని అన్నారు. వారు ఉదయం మొదలు రాత్రి పడుకునే వరకు అవసరమైతే ఏ సమయంలోనైనా రోగికి సేవ చేయాల్సి ఉంటుందని చెప్పారు. ఇలాంటి పరిస్థితిలో కూడా వారు విధులు నిర్వహిస్తూ రోగిప్రాణాలను కాపాడుతుంటారని అన్నారు.

డయాబెటిక్ అరికట్టడం ఎలా..



డాక్టర్ ఎస్ఎం. కుతుబుద్దీన్ ఆలీ, రెటీనా కన్సల్టెంట్, ఆస్ న్యూ ఐ కేర్

నవతెలంగాణ ప్రశ్న:- అసలు దయాబెటిక్ రెటినోపతి అంటే ఏమిటి?

డాక్టర్ కుతుబుద్ధీన్ ఆలీ :- మధుమేహ రోగుల్లో కంటి నరానికి చెందిన పొర రెటీనాలో జరిగే మార్పులు, తద్వారా వాటి రక్తనాళాల్లో జరిగే తిరుగులేని నష్టాన్ని, కంటి చూపుకు ఏర్పడే ప్రమాదాన్ని డ, రే అంటారు.

నవతెలంగాణ ప్రశ్న: దయాబెటిక్ రోగుల్లో అందరికీ డ,రే సంభవించే ప్రమాదం ఉందా!

డాక్టర్ :- మధుమేహ రోగుల్లో దాదాపు వన్ 1/3(35%) మందిలో డ, రే గమనిస్తుంటాం. వారిలో కూడా దాదాపు 20% మందిలో అతి తీవ్ర మార్పులు, కంటి చూపు కోల్పోయే ప్రమాదం ఉంటుంది.ఎవరికైతే చక్కెర లెవెల్స్ సరైన మోతాదులో ఉండి, షుగర్ వ్యాధి పూర్తిస్థాయిలో కంట్రోల్లో ఉంటుందో, వారిలో డ, రే ఉండదు. కానీ ఇది తిరుగులేని (ఇన్‌వేరొసిబీల్)దోమపిల్ కాబట్టి, క్రమం తప్పకుండా కంటి స్పెషలిస్ట్ డాక్టర్ వద్ద పరీక్ష చేయించుకోవాలి.

నవతెలంగాణ ప్రశ్న: ఒకవేళ అప్పటికే డ,రే వచ్చి ఉంటే ఎలా?

డాక్టర్ :- కంటి డాక్టర్ పరీక్షించే సమయానికి డ, రే మార్పులు వచ్చి ఉంటే దాని తీవ్రత, అవసరానికి తగ్గట్టుగా లేసర్ చికిత్స, మందులు, లేదా ఆపరేషన్ చేయవలసి ఉంటుంది. అతి ముఖ్యమైనది షుగర్ వ్యాధి కంట్రోల్‌లో ఉంచుకోవడం అవసరం.



సూచనలు

- షుగర్ వ్యాధిగ్రస్తులు అందరూ క్రమం తప్పకుండా, కచ్చితంగా కంటి పరీక్ష చేయించుకోవాలి.
- షుగర్ వ్యాధిని పూర్తిస్థాయిలో కంట్రోల్ చేసుకోవాలి.
- డాక్టర్ సూచించిన మందులు క్రమం తప్పకుండా వాడాలి.
- ఆహార నియమాలు,సరైన వ్యాయామం, ఆరోగ్యవంతమైన జీవనశైలి అలవర్చుకోవటం, మనస్సుని ప్రశాంతంగా ఉంచుకుంటూ ఇష్టమైన వ్యాపకాన్ని పాటించాలి.

థైరాయిడ్ సమస్యను ఎదుర్కోవడం ఎలా

డాక్టర్ భవానీ వడ్డే, ఫ్యామిలీ ఫీజీషియన్ యూఎస్ఏ



నవతెలంగాణ-పెద్దఅంబర్ పేట్

నవతెలంగాణ ప్రశ్న : డాక్టర్ గారు, ఈ మధ్య అన్ని వయసుల వారిలో ఎక్కువగా వినపడే థైరాయిడ్ సమస్య గురించి వివరించండి

డాక్టర్ భవానీ : మన శరీరంలో గొంతు క్రింద భాగంలో ఒక చిన్న సీతాకోకచిలుక (బట్టర్ ఫ్లై) ఆకారంలో ఉండి మనకు అవసరమయ్యే టీ 4 (థైరార్సిన్), టీ3(ట్రై అడో థైరాసిన్) అనే హార్మోన్స్ ను తయారు చేసే గ్రంధి థైరాయిడ్.

ఈ హార్మోన్ సరైన మోతాదులో కాకుండా తక్కువ కానీ(హైపోథైరాయిడ్) లేదా ఎక్కువ గానీ ఉత్పత్తి అవ్వడాన్ని థైరాయిడ్ సమస్య అంటారు.

నవతెలంగాణ ప్రశ్న: ఇది ఏ వయసు వారిలో కనిపిస్తుంది మరి దీని లక్షణాలు ఏమిటి?

డాక్టర్ : థైరాయిడ్ సమస్య గర్భస్థ మహిళల్లోని లోపాల వల్ల పుట్టిన శిశువుల్లో నుంచి, యుక్త వయసులో మధ్య వయసు దాదాపు అన్ని వయసుల వారిలో ఉండవచ్చు.

గర్భంతో ఉన్న స్త్రీలలో థైరాయిడ్ లోపం వల్ల శిశువుల అతి తీవ్రమైన మానసిక ఎదుగుదల లోపం (రెటీన్సిమ్) ఉంటుంది. యుక్త వయసులో సరైన సమయంలో ఆడపిల్లలు రజస్వల ఆలస్యం అవ్వడం, బరువులో మార్పులు, జుట్టు రాలటం, నిరసంగా ఉండడం చూడవచ్చు. మధ్య వయసులో పై వాటితో పాటు, విపత్తు తద్వారా వచ్చే జీవనశైలి మార్పుల వల్ల బీపీ, మధుమేహం, హృద్రోగ సమస్యలు రావచ్చు.



నవతెలంగాణ ప్రశ్న: ఏ పరీక్షలు చేయించుకోవాలి

డాక్టర్ : ఇతర సాధన పరీక్షలతో పాటు థైరాయిడ్ ఫంక్షన్ టెస్టు క్రమం తప్పకుండా చేయించుకోవాలి. కొందరిలో ఈ టెస్టులు నార్మల్ గా ఉన్న థైరాయిడ్ సూచనలు ఉండొచ్చు. కాబట్టి మీ ఫిజీషియన్ సంప్రదించి, తగిన జాగ్రత్తలు అవసరమైన మందులు వాడాలి.

చివరగా వీటితోపాటు సరైన వ్యాయామం పోష్టికాహారం, ఆరోగ్యకరమైన జీవనశైలి పాటించాలి.

సేవకు ప్రతిరూపం డాక్టర్లు

డా. ఎం. రామ క్రిష్ణా రెడ్డి, ఎంబీబీఎస్, డీటీసీడీ, డీఎన్‌బీ, ఎఫ్‌సీసీపీ (యుఎస్ఏ)
పల్మనాలజిస్ట్, ఛాతి వ్యాధి వైద్య నిపుణులు ఆస్తమా, అలర్జీ, స్లీప్, ఊపిరితిత్తుల వ్యాధి ప్రత్యేక వైద్య నిపుణులు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

న్యుమోనియా అనేది ఊపిరితిత్తులలోని గాలి సంచుల (అల్వీఎలీ) ఇన్‌ఫెక్షన్. ఊపిరితిత్తులలో ద్రవం లేదా చీము నిండిపోవడానికి ఇది దారితీస్తుంది. దీని వలన శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలుగుతుంది. ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్‌కు బ్యాక్టీరియా, వైరస్‌లు లేదా ఫంగస్ కారణం కావచ్చు. న్యుమోనియా ఎక్కువగా చిన్న పిల్లలు, వృద్ధులలో తీవ్రంగా ఉంటుంది. ధూమపానం, ఊపిరితిత్తుల సమస్యలు బలహీనమైన రోగనిరోధక శక్తి ఉన్న వ్యక్తులు న్యుమోనియా బారిన పడే అవకాశం ఎక్కువ. జ్వరం, దగ్గు, శ్లేమ, శ్వాస ఆడకపోవుటం న్యుమోనియా యొక్క సాధారణ లక్షణాలు. ఊపిరితిత్తుల ఎక్స్ రే లేదా సీటీ స్కాన్ ద్వారా న్యుమోనియాను గుర్తించవచ్చు. చాలా సందర్భాలలో యాంటీబయాటిక్‌లు న్యుమోనియాకు చికిత్స చేయడానికి ఉపయోగిస్తారు. ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ధూమపానం మానేయడం, తరచుగా చేతులు శుభ్రపరచుకోవడం న్యుమోకోకల్ న్యుమోనియా టీకా వేయించుకోవడం, ఇన్‌ఫ్లూయెన్సా న్యుమోనియా వ్యాక్సిన్ తీసుకోవడం వంటి జాగ్రత్తలు పాటించాలి. తీవ్రమైన న్యుమోనియా ఉన్న రోగులకు ఆసుపత్రిలో చికిత్స అవసరం కావచ్చు.

సాధారణ ఫీజుతో దంత వైద్య సేవలే ధ్యేయం




డాక్టర్ సిద్ధంరెడ్డి బిందుప్రియ

- 'డాలర్ స్మైల్స్' దంత వైద్యశాల దంత వైద్య నిపుణులు డాక్టర్ సిద్ధంరెడ్డి బిందుప్రియ

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

తమ ఆస్పత్రికి వచ్చే అన్ని వర్గాల ప్రజలకు సాధారణ ఫీజులతో మెరుగైన దంత వైద్య సేవలు అందించడమే తమ ధ్యేయమని "డాలర్ స్మైల్స్" దంత వైద్యశాల ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్.సిద్ధంరెడ్డి బిందుప్రియ అన్నారు.సోమవారం "డాక్టర్స్ డే" పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ (హెచ్ఎంటీ మెయిన్ రోడ్)బస్ స్టాప్ సమీపంలో గల "డాలర్ స్మైల్స్ దంత వైద్యశాల" ఆస్పత్రి కార్యాలయంలో ఆదివారం ఆమె నవ తెలంగాణతో మాట్లాడారు. సామాన్యులకు సైతం కార్పొరేట్ స్థాయి దంత వైద్యం, అత్యాధునిక టెక్నాలజీ గల మిషనరీతో వైద్యసేవలు అందుబాటు లో ఉండే విధంగా చూస్తున్నామన్నారు. మానవ సేవయే మాధవసేవ... అన్న నానుడిని సార్ధకత చేస్తూ ఈ దంత వైద్యశాల నెలకొల్పడం జరిగిందని పేర్కొన్నారు. తమ డాలర్ స్మైల్స్ దంత వైద్యశాల ఆధ్వర్యంలో గత కొన్నేండ్లుగా పరిసర ప్రాంతాల లోని పాఠశాలల్లో ఉచిత దంత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఎంతోమందికి దంత చికిత్సలు చేయడం జరిగిందన్నారు. తమ దంత వైద్యశాలకు పరిసర ప్రాంతాల నుంచే కాకుండా నగర్ శివారు ప్రాంతాల నుండి అత్యధికంగా వస్తు వైద్యం చేయించుకుంటారన్నారు.పేద మధ్యతరగతి ప్రజ లకు తనవంతుగా సామాజిక సేవే లక్ష్యంగా ముం దుకు వెళు తున్నామన్నారు.వైద్యరంగంలో పెరుగు తున్న సాంకేతికత పరిజ్ఞానానికి అనుగుణంగా ఆధునిక పరికరాలతో విశిష్ట దంత సేవలు అంది స్తున్నామని డాక్టర్ బిందుప్రియ స్పష్టం చేశారు.

నోటి శుభ్రత ఆరోగ్యానికి భద్రత

పళ్ళ నిర్లక్ష్యంతో చాలా ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు ఆమె మాట్లాడుతూ "నోటి సమస్య కారణంగా ప్రతి మనిషి రెండు విధాలుగా ఇబ్బంది పడతాడు.మొదటిది సాధారణ ఇన్ఫెక్షన్ అయితే రెండోది ఆహారం తీసుకోక పోవడం.ఈ రెండింటి వల్ల హార్ట్ ఎటాక్, డయాబె టిస్, థైరాయిడ్,వంటి పలు ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు (పరిశోధకులు) వెల్లడించారు" అని తెలిపారు.

నవతెలంగాణ :దంత సమస్యలు తలెత్తితే ఎంత తొందరగా వైద్యులను సంప్రదించాలి?

డాక్టర్ : ప్రతి ఆరు నెలలకు ఒకసారి దంత వైద్యులను సంప్రదించడం వల్ల వ్యాధి (సమస్య) నిర్ధారణ ప్రాథమిక దశలోనే గుర్తించి సరైన సమయానికి సరైన వైద్యం చేసుకోగలమన్నారు.

నవతెలంగాణ : పిల్లలకు కూడా దంత సమస్యలు వస్తాయా ? పాల పళ్లకి వైద్యం అవసరమా?

డాక్టర్ : ఇండ్లల్లో ఈసీసీ విరిగిన పళ్లకి వైద్యం తప్పనిసరి. వాటిని నిర్లక్ష్యం చేసి వదిలేస్తే ఇన్ఫె క్షన్ ఎక్కువైపోయి తీవ్రమైన నొప్పి , వాపుతో పిల్లలు ఇబ్బంది పడడమే కాకుండా శాశ్వత పళ్లకి సరైన పద్ధతిలో అమర్చబడలేవు.

మౌత్ వాష్ చేయడం వల్ల నోట్లో టూత్ బ్రష్ వెళ్లలేని ప్రాంతాల్లో దంతాలను శుభ్రం చేయడానికి ఉపయోగపడుతుంది. ఆహారం తిన్న ప్రతిసారి నోట్లో నీళ్లు వేసుకుని రెండు నిమి షాల పాటు పుక్కి లించడం తప్పనిసరి. మౌత్ వాష్ చేసుకో వడం వల్ల బ్యాక్టీరి యా,వైరల్, ఫంగల్, ఇన్ఫెక్షన్ కూడా నివారించవచ్చు ఇవి మాత్రమే కాకుండా కొన్ని ఆహార నియ మా లు పాటిస్తూ ప్రతి 6 నెలలకు ఒకసారి దంత పరీక్షలు చేయిం చుకుంటే దంతాలకు నో టెన్షన్.

నవతెలంగాణ : నొప్పి లేకపోయినా పళ్ళ సమస్యలు ఉంటా యా?

డాక్టర్: మనిషి పళ్లన్ని ఒకేలా ఉండక పోయినా అన్నింటిలో మూడు పొరలు ఉంటాయి.పై పోరని ఎనామిల్, మధ్యలో పొరని డెంటిన్,మూడో పొరని పల్ప్ అని అంటారు. ఎనామిల్ పొరలో ఇన్ఫెక్షన్ లేదా పుచ్చు ఉన్నప్పటికీ మనిషికి ఎలాంటి సమస్యలు ఉండకపోవచ్చు. కానీ ఆ ప్రభావం మధ్యలోని డెంటిన్‌కు చేరిన తర్వాత 'సెన్సిటివిటీ', ఆహారం ఇరుక్కుపోవడం తెలుస్తుంది.దీని ప్రభావం పల్ప్ లోకి చేరిన తర్వాతే నొప్పి ప్రభావం తెలుస్తుంది.

నవతెలంగాణ : పుచ్చు ఒక పన్ను నుండి పక్క పన్నుకి పాకే అవకాశం ఉంటుందా?

డాక్టర్: పుచ్చు పళ్ల వ్యాధి ఒక పంటి నుండి ఇంకొక పంటికి సోకడం అనేది అపోహ మాత్రమే సరైన పద్ధతిలో పళ్లను శుభ్రం చేయకపోవడం వలన మాత్రమే పుచ్చు పళ్ళు మరియు చిగుళ్ల సమస్యలు మొదలవుతాయి.

నవతెలంగాణ:నోటి ఆరోగ్యం పెంపొందించడం ఎలా లేదా నోటి ఆరోగ్యం సూత్రాలు. ఏమిటి?

డాక్టర్: అత్యంత ప్రాముఖ్యమైనది మౌత్ వాష్ చేయడం. ప్రతిరోజూ ఉదయం రాత్రి వేళల్లో రెండు నిమిషాల పాటు సరైన పద్ధతిలో తప్పక మౌత్ వాష్ చేయాలి.బ్రష్ చేసేటప్పుడు మన పళ్లనే కాదు నాలుకను కూడా శుభ్రం చేసుకోవాలని తెలిపారు.

పళ్ల మధ్యలో ఇరుక్కున్న ఆహారాన్ని ఎస్ , ఇంటర్ డెంటల్ బ్రష్ లతో తొలగిం చాలి. పిన్నులు,పుల్లలు, టూత్ పిక్స్ లాంటివి వాడితే ప్రమాదం. ప్రతి ఒక్కరూ ఆరోగ్య సూత్రాలు పాటిస్తే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారు.

మెరుగైన వైద్య సేవలే పల్స్ ఆస్పత్రి లక్ష్యం

- ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ (జనరల్ ఫిజీషియన్, డయా బెటాలజిస్ట్) ఎం.రవికుమార్




డాక్టర్ ఎం.రవికుమార్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

తమ ఆస్పత్రికి వచ్చే అన్ని వర్గాల ప్రజలకు తక్కువ ఫీజులతో మెరుగైన వైద్య సేవలు అందిం చడమే తమ లక్ష్యమని "పల్స్ ఆస్పత్రి "మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎం.రవికుమార్ అన్నారు. సోమవారం"డాక్టర్స్ డే" పురస్కరించుకొని కుత్బు ల్లాపూర్ నియోజకవర్గం చింతల్ డివిజన్ పరిధి పట్వారి నగర్ కాలనీలోని ఆస్పత్రిలో డాక్టర్. ఎం.రవికుమార్ నవతెలంగాణతో ఆదివారం మాట్లాడారు. మానవసేవయే మాధవసేవ....అన్న లక్ష్యంతో తాను డాక్టర్ వృత్తిని చేపట్టానని తెలిపారు. గత మూడు దశాబ్దాల క్రితం చింతల్ ప్రధాన రహదారితో పాటు ఇక్కడ ఈ ప్రాంతంలో ఆస్పత్రిని ఏర్పాటు చేసిన నాటి నుండి నేటి వరకు నగరంలోని వివిధ ప్రాంతాల, రాష్ట్రాల నుండి వచ్చే రోగులకు,పేదలకు ఎన్నో నాణ్యమైన వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలు పొందుతున్నా మన్నారు. కార్పొరేట్ స్థాయి ఆస్పత్రి వలే కాకుండా అతి తక్కువ ఖర్చులతో రోగులకు అవసరమయ్యే వైద్య పరీక్షలు (టెస్టులు)నిర్వహిస్తూ ఫ్రెండ్లీ వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. కృషితో నాస్తి దుర్భిక్షం అనే నానుడిని సార్ధకత చేయాలని తపన తో పేదప్రజల నివాసిత ప్రాంతాల్లో ఆస్పత్రి నెలకొల్పడం జరిగిందన్నారు.కంటికి రెప్పలా కాపా డుతూ వారి దీవెనలతో దినదినాభివృద్ధి చెందుతు న్నామన్నారు.

ఆస్పత్రిలో మెరుగైన పరీక్షల విధానం

తమ ఆస్పత్రిలో జనరల్ మెడిసిన్,జనరల్ లాప్రోస్కోపిక్ సర్జరీ, డయా బెటిక్స్,జాయింట్స్ రీప్లేస్మెంట్, పెడి యాట్రిక్స్ న్యూనాటా లజీ,గైనకాలజీ ,ఇన్ ఫెర్టిలిటీ ఈఎన్టి,ఆర్థోపెడిక్ డెర్మటాలజీ, కాస్మటాలజీ, పోడియా ట్రిక్స్,ఫుడ్ కేర్, రేడియాలజీ, పల్మనాలజీ, కార్డియాలజీ, న్యూరాలజీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ, నెఫ్రాలజీ, రుమటాలజీ,న్యూరో సర్జరీ, స్పైన్ సర్జరీ, ప్లాస్టిక్ సర్జరీ, లతోపాటు అధునాతన సిటి స్కాన్,టూ డి ఈకో,డిజిటల్ ఎక్స్ రే,ఈసీజీ, సోనోగ్రఫీ ఐసీయూలతో,పాటు అనుభవ జ్ఞులైన వైద్యులు స్టాఫ్ నర్స్ లు,24/7 గంటల పాటు వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. విశాలమైన ఆపరేషన్ గది తో పాటు 100 పడకల మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ఏర్పాటుచేసి అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో వైద్యం అందిస్తున్నామన్నారు.

మధుమేహ వ్యాధిగ్రస్తులు పాటించాల్సిన జాగ్రత్తలు

మధుమేహం (షుగర్) ఉన్న వారు గుడ్డు తెల్లని సోన మాత్రమే తినాలని, లోపలి పచ్చ నీలం తినకూడదని తెలిపారు. చికెన్ వారానికి 75 గ్రాములు మాత్రమే తీసుకోవాలని,చేపలు వారానికి రెండు,మూడు ముక్కలే తినాలన్నారు. మేక మాం సం తినకూడదని, మద్యం తీసుకోకూడదని, మంచి నూనె రిఫండ్ ఆయిల్ వారానికి నాలుగైదు స్పూన్లు వాడాలని, జొన్న రొట్టెలు, రాగి జావా, రాగి మాల్ట్, షుగర్ లేకుండా టీ తప్పక తీసుకోవాలి అన్నారు.

తిన కూడని పదార్థాలు - వాటి వల్ల వచ్చే అనర్థాలు.

చక్కెర, బెల్లం,స్వీట్లు,తేనె,ఐస్ క్రీమ్స్,కూల్ డ్రింక్స్, చాక్లెట్స్ ,పిజ్జా, బర్గర్స్, కేక్స్, సమోసా, కాజు, పిస్తా, ఖర్జూర, బేకరీ ఐటమ్స్, అతినూనె పదార్థాలతో పాటు సీతాఫలం,సపోటా,అరటి పండ్లు, ఆపిల్స్, కొబ్బరి, తినకపోవడం చాలా ఉత్తమం అని డాక్టర్ ఎం.రవికుమార్ తెలిపారు.

తినాల్సిన పండ్లు - వాటి వల్ల జరిగే మేలు

ఏదైనా ఒక పండు జామ, బొప్పాయి, దానిమ్మ, పుచ్చపండు, కమలపండ్లు, బత్తాయి ,కీర, క్యారెట్ ,బీట్ రూట్, పండ్లు మాత్రమే తినాలని, వీటితోపాటు మెంతి పొడి రెండు స్పూన్లు, కాకరకాయ రసం మూడు స్పూన్లు తీసుకోవాలని సూచించారు. దీంతోపాటు 45 నిమిషాలు వాకింగ్ నడవాలన్నారు. (ఉదయం లేక సాయంత్రం) ఫిజికల్ వ్యాయామం చేయాలని, కావలసినంత నిద్రపోవాలని, ఇవి పాటిస్తే ఆరోగ్యమే మహాభాగ్యంగా జీవిస్తామని ఆయన స్పష్టం చేశారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

తైక్వాండో నేషనల్ చాంపియన్ షిప్‌లో ఉత్తమ ప్రతిభ




నవతెలంగాణ-ముషీరాబాద్

నేషనల్ తైక్వాండో చాంపియన్షిప్ పోటీలలో హైదరాబాదుకు చెందిన రౌనక్ రాజ సింగ్ సహని ఉత్తమ ప్రతిభను కనబరించి గోల్డ్ మెడల్ సాధించారు. ఉత్తర ప్రదేశ్ కేడీ సింగ్ బాబు ఇండోర్ స్టేడియంలో జరిగిన ఈ పోటీల్లో అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ హెడ్ కోచ్ ట్రైక్వాండో టి.బాలరాజ్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన విద్యార్థి నేషనల్ ఛాంపియన్షిప్‌లో గోల్డ్ మెడల్ సాధించడం ఎంతో గర్వకారణం

రైతు రుణమాఫీ హర్షణీయం..

● గోషామహల్ కాంగ్రెస్ నాయకులు ఆర్ఏ.వినోద్ కుమార్



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన రెండు లక్షల రైతు రుణమాఫీ హామీని ఏకకాలంలో మాఫీ చేస్తున్నారని గోషామహల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆర్ఏ.వినోద్ కుమార్ అన్నారు. ఆదివారం సుల్తాన్ బజార్‌లో వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాతి అని, బడుగు బలహీనవర్గాలకు మేలు చేకూర్చే పార్టీ అని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన రైతు రుణమాఫీ ఇటీవల క్యాబినెట్‌లో ఆమోదం తెలపడం హర్షణీయమన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కింద న్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలతో ముందుకెళ్తామన్నారు.

ప్రజలకు నష్టం కలిగే పనులు చేస్తే పోరాటం తప్పదు

● సీపీఐ(ఎం) కార్యదర్శి వర్గ సభ్యులు జి.విఠల్



నవతెలంగాణ-ధూల్‌పేట్

ప్రభుత్వం ప్రజలకు నష్టం కలిగే పనులు చేస్తే పోరాటం తప్పదని సీపీఐ(ఎం) సౌత్ కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు విఠల్ అన్నారు. మూసీ సుందరీకరణ పేరుతో ఎంతో కష్టపడి పేద ప్రజలు కట్టుకున్న ఇండ్లను తొలగించే చర్యల్లో భాగంగా వివిధ శాఖల అధికారులు స్థానిక ప్రజలకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా మూసీ పరిసర బస్తీల్లోని ప్రజల నివాసాలను కూల్చివేస్తామంటే ప్రభుత్వంపై పోరాడటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. పద్మనగర్ బస్తీలో జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ.. సుందరీకరణ పేరుతో అనేక బస్తీలలో పేద ప్రజల ఇల్లు కూల్చడాన్ని సీపీఐ(ఎం) వ్యతిరేకిస్తుందన్నారు. ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ప్రజలను భయాందోళనకు గురి చేస్తుందన్నారు. వచ్చిన అధికారులతో మాట్లాడుతున్న స్పందించడం లేదన్నారు. అభివృద్ధికి సీపీఐ(ఎం) పార్టీ వ్యతిరేకం కాదని కానీ ప్రజలకు నష్టం కలిగించే పనులు చేస్తే దానికి వ్యతిరేకమన్నారు. పేద ప్రజల పట్ల ప్రభుత్వం ఇలాగే వ్యవహరిస్తే సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేస్తున్న పనులు ప్రజలకు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ జనరల్ బాడీ కార్యక్రమంలో పద్మనగర్ బస్తీ అధ్యక్షులు నరసింహ చారి, బస్తీ నాయకులు పాల్గొన్నారు.

బోలక్‌పూర్ డివిజన్‌లో సమస్యలు పరిష్కరించాలి

జిల్లా డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

ముషీరాబాద్ నియోజకర్గంలోని బోలక్‌పూర్ డివిజన్‌లోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డీవైఎఫ్ఐ) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆదివారం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ముషీరాబాద్‌లోని బోలక్‌పూర్ డివిజన్ పరిధిలోని రంగానగర్, క్రాంతి నగర్, బోలక్‌పూర్, మజీద్ ప్రాంతాల్లో సంతకాల సేకరణ చేపట్టింది. అనంతరం డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.డి జావిద్ ఈ ఏరియాలోని డ్రయినేజీ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. చిన్నపాటి వర్షం, నల్ల నీరు వచ్చిన డ్రయినేజీ పొంగి ఇండ్లలోకి నీళ్లు రావడం వల్ల ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. దోమల వల్ల డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వస్తున్నాయన్నారు. ఎన్నికల ముందు హడావుడిగా శంకుస్థాపనలు చేసి రోడ్లు మొత్తం తవ్వి ఎక్కడికక్కడ వదిలేసి మరిచిపోయారని మండిపడ్డారు. సంబంధిత అధికారులు ఇక్కడ రోడ్ల పనులు ప్రారంభించాలన్నారు. బస్తీలలో గంజాయి సమస్య తీవ్రంగా ఉందని, గంజాయి తాగి మహిళలు, విద్యార్థులను వేధిస్తున్నారని తెలిపారు. వీరిపై పోలీసులకు ఫిర్యాదు చేసిన ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. ప్రతి రోజూ అన్ని బస్తీలలో పెట్రోలింగ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే ముఠా గోపాల్, స్థానిక కార్పొరేటర్ స్పందించి.. వాటిని పరిష్కరించాలన్నారు. లేని పక్షంలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో డీవైఎఫ్ఐ అధ్యక్షులు హస్మి బాబు, నాయకులు వేణు, సల్మాన్, బస్తీ నాయకులు ఈశ్వర్ బాబు, కృష్ణ పాల్గొన్నారు.

కల్వకుంట్ల చంద్రసేన గుప్తా సేవలు మరువలేనివి

● ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ప్రపంచ వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాల ద్వారా లక్షలాది మందికి కొత్త జీవితాలను అందిస్తున్న వాసవి క్లబ్ ఇంటర్‌నేషనల్ సేవా సంస్థకు బీజం వేసిన కల్వకుంట్ల చంద్రసేన గుప్తా (కేసీ గుప్తా) సేవలు మరువలేనివని ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా అన్నారు. ఈ మేరకు ఆదివారం ఇసామియా బజార్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన కేసీ గుప్తా విగ్రహాన్ని దయానంద్ గుప్తాతో పాటు సంఘం అధ్యక్షులు అనిల్ కుమార్‌లతో కలిసి ఇసామియా బజార్‌లో ఆవిష్కరించారు. వాసవి క్లబ్‌ను స్థాపించి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిన గొప్ప వ్యక్తి అని, నేటి తరం ఆయనను ఆదర్శంగా తీసుకుని సేవా కార్యక్రమాలు చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సురేఖ ఓం ప్రకాశ్, వాసవి సేవా కేంద్రం జీవిత కాల సలహా దారులు అశోక్‌కుమార్, నగర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు సరాబు లక్ష్మణ్, ఇసామియా బజార్ ఆర్యవైశ్య సంఘం ఎ.రవి కుమార్, కోశాధికారి లక్ష్మణ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సాంఘిక దురాచారాలు, స్త్రీల హక్కులపై సదస్సు



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ఈనాటి సమాజంలో ఒంటరి మహిళలు (వితంతు స్త్రీలు) పట్ల సాంఘిక దురాచారాలను విడనాడి వారి పట్ల వివక్ష చూపకుండా ఉండాలని పూలే ఫౌండేషన్ అడ్వైజర్ ఎం.సూర్యనారాయణ అన్నారు. హనుమాన్ డెకిడిలోని బీసీ సాధికారత భవన్‌లో పూలే ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ప్రమీల అధ్యక్షతన సాంఘిక దురాచారాలు, స్త్రీల హక్కులపై రౌండ్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఏపీ హైకోర్టు అడ్వకేట్ జీవీ ఎస్ లక్ష్మి తులసి, ఈఎస్ఐ ఆస్పత్రి అనిస్తీసియా డాక్టర్ కే.సంధ్య, కొండూరు దేవి, బీసీ జస్టిస్ ఫ్రంట్ నాయకులు నారగోని, డాక్టర్ రామ్ నరసయ్య హాజరై మాట్లాడారు. సాంఘిక దురాచారాలను అరికట్టాలన్నారు. ఒంటరి మహిళ (వితంతు) మనుషులుగా చూడాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. భర్త చనిపోయిన స్త్రీలను మానసికంగా అవమానిస్తున్న కొంగర తీస్తున్న సాంఘిక దురాచారాల్లో ఒకటైన వితంతు చర్యను ఖండిస్తున్నామని పలువురు అన్నారు. శుభకార్యాల్లో ఆమె భాగస్వామ్యాన్ని అపశకునంగా భావించకుండా ప్రతి స్త్రీని మంగళకరంగా భావించి వాయనం ఇచ్చిపుచ్చుకోవాలని సూచించారు. ఇలాంటి చర్యలపై ఒక చట్టాన్ని తీసుకురావడానికి అందరం కృషి చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ సందర్భంగా ఓ మహిళకు వాయనం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీపీ భవన్ ఇన్‌చార్జి ఇంద్రగంటి రమేష్ పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

'తెలంగాణ సైకాలజిస్ట్స్ కౌన్సిల్ వెంటనే ఏర్పాటు చేయాలి'



నవతెలంగాణ-హిమాయత్ నగర్

సమాజంలో మానసిక ఆరోగ్యం ప్రధానమైన అంశంగా మారుతున్న నేపథ్యంలో తెలంగాణలో సైకాలజిస్ట్స్ కౌన్సిల్ ను ఏర్పాటు చేయడం అత్యవసరమని, కావున వెంటనే ఏర్పాటు చేయాలని తెలంగాణ సైకాలజిస్టుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మోతుకూరి రాంచందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం హిమాయత్ నగర్ లోని ఎస్.సత్యనారాయణరెడ్డి భవన్ లో అసోసియేషన్ రాష్ట్ర, జిల్లా నాయకుల ముఖ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాంచందర్ మాట్లాడుతూ సైకాలజిస్టులకు ఒక భరోసా, భద్రత కల్పించడానికి ప్రభుత్వం కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. గత ఏడు సంవత్సరాలుగా సైకాలజిస్టుల సమస్యలపై పోరాటం చేస్తున్నామని, మనస్తత్వ శాస్త్ర ప్రాముఖ్యతను ప్రభుత్వం, ప్రజలకు తెలిసేలా చేశామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నిసార్లు విన్నవించిన తమను పట్టించుకోలేదని, కనీసం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అయినా తమ సేవలు, ప్రాధాన్యత రిత్యా సైకాలజిస్టుల కౌన్సిల్ ఏర్పాటు చేయాలని కోరారు. మానసిక ఆరోగ్య నిపుణులకు ఒక కౌన్సిల్ ఏర్పడితే వారు మరింత సమర్థవంతంగా, సమన్వయంతో పని చేస్తారన్నారు. సైకాలజిస్టుల నిరంతర విద్య, ప్రొఫెషనల్ డెవలప్మెంట్ కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించుటకు, మానసిక ఆరోగ్యానికి సంబంధించిన పరిశోధనలకు మరింత ప్రోత్సహించుట తదితర ప్రయోజనాలు కౌన్సిల్ ద్వారా అందుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సుధాకర్, నాయకులు శ్రీకాంత్, బాల సుబ్రమణ్యం, రాజు ఆచార్య ఉమర్ ఖాన్, కృష్ణ, సాహితి, వైదేహి, సునయన, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

సంచార జాతులకు ఇచ్చిన హామీలను అమలుపరచాలి

● సంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఒంటెద్దు నరేందర్



నవతెలంగాణ-ముషీరాబాద్

సంచార జాతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన హామీలను అమరుపరచాలని సంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఒంటెద్దు నరేందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర కమిటీ నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఒంటెద్దు నరేంద్ర హాజరై వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో సంచార జాతులకు ఐదు శాతం రిజర్వేషన్ విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో ఇస్తామని హామీ ఇచ్చిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కమిటీ చైర్మెన్ వై.వెంకటనారాయణ, వైస్ చైర్మెన్ సామన్న, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నెల నాగరాజు, యూత్ రాష్ట్ర అధ్యక్షులు బండారి యువరాజ్, మహిళా అధ్యక్షురాలు దేవేందర్ సావిత్రి ,కోట అనిత, కోనేరు శ్రీనివాస్, పొన్నాల కుమార్, శ్యామల, యాదగిరి, శ్రీనివాస్, సురేందర్, ముత్తు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగించుకోవాలి

● కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణ గౌడ్



నవతెలంగాణ-అంబర్‌పేట

కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, 6 గ్యారంటీల పథకాలు అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని ఖైరతాబాద్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణ గౌడ్ అన్నారు. ఆదివారం అంబర్‌పేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొంత మందికి అర్హులైన వారు కూడా ఉచిత కరెంటు రూ.500లకు గ్యాస్ సిలిండర్ కొన్ని అనివార్య కారణాలవల్ల రాలేక పోతున్నాయని అలాంటి వారందరూ స్థానిక జీహెచ్ఎంసీ కార్యాలయం వద్ద ప్రజాపాలన దరఖాస్తు తీసుకొని వెళ్లి దానికి సంబంధించిన డాక్యుమెంట్లు అందజేసి అర్హులైన వారు లబ్ధి పొందవచ్చని సూచించారు. పీసీసీ మాజీ అధ్యక్షులు, మాజీ రాజ్యసభ సభ్యులు వీహెచ్ హనుమంత రావు, డీసీపీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి సూచనల మేరకు ప్రజలకు పార్టీకి వారధిగా సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కూడా అండగా ఉండి వారికి సాయం చేయాలని సూచించారు.

25 వేల డీఎస్సీ మెగా టీచర్ల పోస్టులను భర్తీ చేయాలి

● బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్.కృష్ణయ్య



నవతెలంగాణ-ముషీరాబాద్

25 వేల డీఎస్సీ మెగా టీచర్ల పోస్టులను భర్తీ చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. టీచర్ పోస్టుల భర్తీకి బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు నీల వెంకటేష్ అనంతయ్య, అధ్యక్షతన ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ వద్ద నిరుద్యోగుల భారీ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో ఎంపీ ఆర్. కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ.. స్కూల్ అసిస్టెంట్లు లేక పాఠశాలలు వెలవెలబోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ర్యాంకుల సాధించాలని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కూడా డీఎస్సీ విద్యార్థులకు అన్యాయం జరిగిందని ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యార్థులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో 25వేల టీచర్ పోస్టు ఖాళీగా ఉన్నట్లు పీఆర్సీ కమిటీ రిపోర్ట్ లో పేర్కొందన్నారు. పదివేల మంది సెకండరీ గ్రేడ్ టీచర్ స్కూల్ టీచర్లు అసిస్టెంట్ ప్రమోషన్లు ఇస్తే ఇంకో 10 వేల పోస్టు వస్తాయని పది సంవత్సరాల కాలం నుంచి దాదాపు 6వేలకు పైగా పాఠశాలలు మూసివేశారని వీటిలోని టీచర్ పోస్టులు భర్తీ చేసి 22 వేల స్పెషల్ టీచర్ల నియమించడానికి ఆర్థిక శాఖ ఐదు నెలల క్రితం ఆమోదించిందన్నారు. టీచర్ పోస్టులు ఖాళీగా లేకపోతే స్పెషల్ టీచర్లు ఎందుకు నియమిస్తారని ప్రశ్నించారు. టీచర్ పోస్టులు భర్తీ చేయకపోవడంతో 16 వేల పాఠశాలల్లో ఇంగ్లీష్, గణితం, సైన్స్ పాఠాలు చెప్పేవారు లేక విద్యార్థులకు సబ్జెక్టుల విజ్ఞానం పరిజ్ఞానం లేక చదువులో వెనుకబడిపోతున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తక్కువ పోస్టులను వేస్తున్నారని నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారని వాస్తవంగా ఖాళీలను లెక్కించి పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అన్ని పాఠశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి విద్యా వ్యవస్థను పటిష్టం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ధర్నాలో నాయకులు ధర్మారపు పవన్, సంగేష్, మోడీ రాందేవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థి ఉద్యమకారుడు దిలీప్ కుమార్ ఆకస్మిక మృతి



నవతెలంగాణ-చాంద్రాయణగుట్ట

పాతబస్తీ శివగంగ నగర్‌కు చెందిన సౌత్ జోన్ విద్యార్థి ఉద్యమ నాయకుడు రసం దిలీప్ కుమార్ కార్డియా కాలేజిస్ట్ అనే వ్యాధితో బాధపడుతూ గత కొన్ని రోజుల గా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తుది శ్వాస విడిచారు. దిలీప్ మరణం తీరని లోటని బీఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రివర్యులు మహమ్మద్ అలీ అన్నారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గ్యాదరి బాలమల్లు, పుస్తె శ్రీకాంత్, సీతారామ రెడ్డి, శ్యామసుందర్ రెడ్డి, శ్రీమతి సాయిచంద్, రజిని, మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలత, ముషీరాబాద్ సీనియర్ నాయకుడు ముఠ జయసింహ, ఎమ్మార్పీఎస్ నాయకుడు సాప కృష్ణ, బీఆర్ఎస్ నాయకులు ఆకుల శ్రీనివాస్, సాయి తేజ రావు, రాజు, నరేష్, బ్రహ్మాచారి, అంతిమయాత్రలో పాల్గొని సానుభూతి వ్యక్తం చేశారు.

చిత్రాల నగర్ బస్తీలో మౌలిక సదుపాయాలు కల్పించాలి



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గం, కవడిగూడ డివిజన్ పరిధిలోని చిత్రాల నగర్ బస్తీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని బస్తీ అధ్యక్షులు విశ్వనాథ్ డిమాండ్ చేశారు. ప్రధానంగా స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్ డ్రయినేజీ , రోడ్ల సమస్యలపైన స్పందించడం లేదని బస్తీ వాసులు వాపోతున్నారు. నియోజకవర్గంలోని చిత్రాల నగర్ బస్తీ వాసులు ఎమ్మెల్యే ముఠా గోపాల్ తీరుపై ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బస్తీ అధ్యక్షుడు విశ్వనాథ్ మాట్లాడుతూ.. 2022లో డ్రయినేజీ , రోడ్ల పనులకు కమ్యూనిటీ హాలుపై అంతస్తుకు ఎంఎల్ఏ ముఠా గోపాల్ శంకుస్థాపన చేశారు. చిత్రాల నగర్ బస్తీ యువకులకు సంక్షేమ పథకాలను అందించడంలో స్థానిక శాసనసభ్యుడు ముఠాగోపాల్ ఘోరంగా వివక్షత కనబరిచారని యువకులు ఆరోపించారు. డ్రయినేజీ నీరు వర్షాకాలంలో వర్షం నీరు తమ ప్రాంతంలో ఎక్కడికక్కడ నిలిచి పోయి అనేక ఇబ్బందుల గురవుతున్నామని తెలిపారు. దళితుల బస్తీ అని చిన్న చూపు చూడడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఎమ్మెల్యే తక్షణమే పనులను చేపట్టి పూర్తి చేయాలని స్థానికులు డిమాండ్ చేశారు. లేని పక్షంలో వారి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చిత్రాల నగర్ బస్తీ వాసులు భరత్ ,జీవన్, రామకృష్ణ, క్రాంతి, నవీన్, యాది, రాజు, విజయ్, మల్లేష్, అచ్యుత్, శివ, తదితరులు పాల్గొన్నారు.

'అగ్రహారాల ఆశ చూపి బ్రాహ్మణ సామాజిక వర్గం టార్గెట్'



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

భూములు, అగ్రహారాల ఆశ చూపి బ్రాహ్మణ సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసి ధన్వంతరి ఫౌండేషన్ ఇంటర్‌నేషనల్ పేరుతో దాదాపు 5 వేలకు పైగా బాధితుల నుంచి సుమారు రూ.1,000 కోట్లు వసూలు చేసి మోసం చేసిన ఫౌండేషన్ చైర్మెన్ పంతంగి కమలాకర శర్మ, అతని భార్య డాక్టర్ జయశ్రీలపై కఠిన చర్యలు తీసుకోవాలని ధన్వంతరి ఫౌండేషన్ బాధితుల ఫోరం ఆవేదన వ్యక్తం చేసింది. బాధితుల ఫోరం ఆధ్వర్యంలో ఆదివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బాధితుల ఫోరం కన్వీనర్ కళ్ళే గిరి ప్రసాద్ శర్మ మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో జరిగిన అతి పెద్ద మోసాల్లో ఈ ధన్వంతరి ఫౌండేషన్ చేసిన మోసం అతి పెద్దదన్నారు. దాదాపు 70 ఏండ్లు నిండిన బాధితులు ఈ మోసంలో 80 శాతం మంది ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రాహ్మణ విద్యార్థుల కోసం కేవలం డాక్టర్ల చేత ఏర్పాటు చేసిన ఈ ట్రస్టులో ఫౌండేషన్ చైర్మన్ కమలాకర శర్మ, అతని భార్య డాక్టర్ జయశ్రీలు భారీ అక్రమాలకు పాల్పడుతూ సంస్థను భ్రష్టు పట్టించారని ఆరోపించారు. గత 20 సంవత్సరాలు ధన్వంతరి ఫౌండేషన్ బ్రాహ్మణులకు భూములు, అగ్రహారాలు ఇస్తామంటూ ఒక్కొక్కరి వద్ద నుండి రూ.3 లక్షల నుంచి రూ.10 కోట్ల వరకు వసూలు చేశారని చెప్పారు. ధరణి షెల్టర్స్, ధరణి ఇన్‌ఫ్రాలతో పాటు వివిధ పేర్లతో 21 కంపెనీలను ఏర్పాటు చేసి వాటి ద్వారా బ్రాహ్మణులకు పెట్టుబడులు, అధిక వడ్డీ ఆశ చూపి వెంచర్ల పేరుతో ఆర్‌బిఐ నిబంధనలకు విరుద్ధంగా రూ.100 బాండ్ పేపర్లపై రాయించుకొని మోసాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ధన్వంతరి ఫౌండేషన్‌లో పలువురు ఐఎఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్‌లను డైరెక్టర్లుగా నియమించుకుని భారీ అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. కమలాకర శర్మ ఆస్తులను అమ్మకాలు జరగకుండా ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే నిందితుడి పాస్‌పోర్ట్, ఆస్తులు అకౌంట్లు అన్ని సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కేసును సీబీసీఐడీ చేత విచారణ జరిపించి మోస పోయిన బాధితులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ విషయంపై త్వరలో ప్రభుత్వ సీసీఎస్, డీజీపీలు, రిజిస్టర్ అధికారులు, ప్రభుత్వ సీట్ బృందం ఏర్పాటు చేసి పూర్తి స్థాయిలో విచారణ జరిపించి అతడిపై, అతని అక్రమ ఆస్తు లు, మోసాలను బయటపెట్టి కఠినంగా శిక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ధన్వంతరి బాధితుల ఫోరం సభ్యులు ఎం.వెంకట రమణ శర్మ, డాక్టర్ ఎం.మోహన్ రావు శర్మ, దర్శనం మాసపత్రిక ఎడిటర్ దర్శ నం శర్మ, ఆత్రేయ శర్మ, రవి శర్మ, ఇందిరా, పసుమర్తి రాజ రాజేశ్వరితో పాటు 300 మంది బాధితులు పాల్గొన్నారు.

ఏసీపీని కలిసిన ఫోటో, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ సభ్యులు



నవతెలంగాణ చాంద్రాయణగుట్ట

శాలిబండ ఏసీపీసీ.హెచ్ చంద్రశేఖర్‌ను పాతబస్తీ ఫోటో, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం కలిశారు. ఈసందర్భంగా ఓల్డ్ సిటీలోని ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ కొత్త కార్యవర్గం ఏర్పడిందని జూలై 2న యూనియన్ అసోసియేషన్ మీటింగ్‌కు ముఖ్యఅతిథిగా రావాలని ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త కమిటీ సభ్యులు పాతబస్తీలో ఫోటో అండ్ వీడియోగ్రాఫర్లు తాము ఆర్డర్లపై రాత్రి సమయంలో వస్తున్నప్పుడు జరుగుతున్న వాహనాల తనిఖీ, డ్రంక్ అండ్ డ్రైవ్ సమయాలలో ఫోటో అండ్ వీడియోగ్రాఫర్ల తనిఖీలలో భాగంగా చెక్ చేసే సమయంలో వాళ్లకు ఆర్డర్లపై వెళ్లడానికి లేట్ అవుతుందని అలాంటి సమయాలలో తమ యూనియన్ ఐడెంటిటీ కార్డు చూసి తొందరగా పంపించాలని విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఓల్డ్ సిటీ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జె. రాము, వైస్ ప్రెసిడెంట్ రమేష్, అలోక్ జనరల్ సెక్రటరీ డి మల్లేష్, సీనియర్ అడ్వైజర్స్ టీ బ్రహ్మయ్య, శ్రీనివాస్, కమిటీ సభ్యులు నరేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల పట్ల మోడీ సర్కార్ నిర్లక్ష్య వైఖరి తగదు

● సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. ఈశ్వర్ రావు



నవతెలంగాణ-ధూల్‌పేట్

కార్మికుల పట్ల మోడీ సర్కార్ నిర్లక్ష్య వైఖరి తగదని సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. ఈశ్వర్ రావు అన్నారు. సీఐటీయూ సౌత్ కమిటీ ఆధ్వర్యంలో సీఐటీయూ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ ప్రభుత్వం మొదటి సారి అధికారంలో వచ్చినప్పటినుండి కార్మిక వ్యతిరేక విధానాలు అవాలంభిస్తుందన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం ప్రయివేటీకరణ, కార్పొరేటీకరణ విధానాలను వేగంగా అమలు చేయాలని చూస్తుందని ఆరోపించారు. ప్రజా కార్మికుల సంక్షేమం, మేలు చేయాల్సిన ప్రభుత్వం వ్యతిరేక విధానాలకు పాల్పడటం సరికాదన్నారు. ఎన్నికల్లో బీజేపీ గెలిచిన వెంటనే నాలుగు లేబర్ కోర్డ్ అమలు చేస్తామని బీజేపీ ప్రకటించిడం దారుణమన్నారు. బొగ్గు బ్లాకుల వేలానికి పూనుకుందని మండిపడ్డారు. ఈపిఎఫ్ సకాలంలో చెల్లించని యాజమాన్యంపై విధించే చాలాన్లు భారీగా తగ్గించిందన్నారు. ఇటు కార్పొరేట్, మతోన్మాదులను ప్రసనం చేసుకొని వారికీ లాభాలు కట్టబెట్టేందుకు నిశ్చయించుకుందన్నారు. బీజేపీ విధానాలను నివారించి కార్మిక హక్కులను కాపాడేందుకు దేశ వ్యాప్తంగా కార్మిక పోరాటాలు చేయాలనీ సీఐటీయూ పిలుపునిచ్చారు. దేశ వ్యాప్తంగా జులై 10న కార్మికుల కోర్కెలా దినం పాటించాలని, ఎక్కువ చోట్ల నిరసన ధర్నాలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ సౌత్ కార్యదర్శి ఎం. శ్రవణ్ కుమార్, మీన, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గోవింద్‌నగర్ బస్తీ అభివృద్ధికి కృషి



నవతెలంగాణ-అంబర్‌పేట

గోల్నాక డివిజన్‌తో పాటు గోవింద్ నగర్ బస్తీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తానని కేంద్రమంత్రి జీ కిషన్ రెడ్డి అన్నారు. ఇటీవల నూతనంగా ఏర్పాటైనా గోవింద్ నగర్ సంక్షేమ సంఘం గౌరవ చైర్మెన్ కుంబర్తి ప్రభాకర్, అధ్యక్షులు భీమనబోయిన నర్సింగ్ రావు యాదవ్ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బొమ్మరాజు ఈశ్వర్ రావు, ప్రధాన కార్యదర్శి కుయ్యు అరుణ్ దాస్, సంయుక్త కార్యదర్శి సెట్ల గోపాల్ , కోశాధికారి సెట్ల మురళి కార్యవర్గ సభ్యులు బద్దుల చంద్రకాంత్ యాదవ్, తూముకుంట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మెగా జాబ్ మేళాను సద్వినియోగించుకోవాలి

నవతెలంగాణ-అంబర్‌పేట

నిరుద్యోగ యువతీ యువకుల కోసం జూలై 6న పరావస్తు క్రియేటివ్ ఫౌండేషన్, రాంకీ ఫౌండేషన్, లాయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్(గ్రీన్ల్యాండ్స్) సంయుక్త ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా చేపట్టనున్నట్లు సంస్థ ప్రతినిధులు హరిసందీప్, మువ్వ రాంరెడ్డి, లక్ష్మికుమారిలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో ప్రముఖ సా ఫ్వేర్, ఫార్మ కంపెనీలతో పాటు ఇతర పేరొందిన సంస్థలు పాల్గొని వివిధ రకాల ఉద్యోగులను నియమించుకొనున్నట్లు వారు వెల్లడించారు. 10వ తరగతి నుంచి బీటెక్, ఎంబీఏ అర్హత కల నిరుద్యోగ యువతీ,యువకులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 18-30 సంవత్సరాల వయస్సు వారు అర్హులన్నారు. సుమారు ఈ జాబ్ మేళాలో 25 సంస్థలు వారు పాల్గొని 5 వేల ఉద్యోగాలను భర్తీ చేసుకుంటాయని వారు తెలిపారు. ఈ జాబ్ మేళా రాణీగంజ్ గుజరాతీ హైస్కూల్ బోయగూడలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు పరావస్తు క్రియేటివ్ ఫౌండేషన్ వెబ్‌సై ట్, ఫేస్‌బుక్, యూట్యూబ్‌లలో సంప్రదించాలన్నారు.



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో నిర్వహించిన మంకీ బాత్ కార్యక్రమంలో పాల్గొన్న అంబర్‌పేట బీజేపీ డివిజన్ అధ్యక్షులు, ప్రెసిడెంట్ నాగభూషణం చారి నాయకులు రామకృష్ణ, దశరత్, టీవీ చారీ, రేఖ, కార్తీక్ నవతెలంగాణ-అంబర్‌పేట

ఘనంగా డిప్యూటీ మేయర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్ జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు డిప్యూటీ మేయర్‌ను పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, బాల్ లింగని జంగయ్య, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డీఈఈ జ్యోతి, శ్రీను, మసూద్ భాయ్, మహమూద్ భాయ్, సుధాకర్, గిరి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన



నవతెలంగాణ- వనస్థలిపురం

వనస్థలిపురం డివిజన్‌లోని వెంకటరమణ కాలనీలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం స్థానిక కార్పొరేటర్ రావుల చంద్రశేఖర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్పొరేటర్ వెంట వెంకటరమణ కాలనీ అధ్యక్ష, కార్యదర్శి, కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

రూ.8.5లక్షల గంజాయి స్వాధీనం







నవతెలంగాణ- నాగోల్

విశ్వసనీయ సమాచారం మేరకు అంతరాష్ట్ర మాదకద్రవ్యాల రాకెట్‌ను ఎల్బీనగర్ ఎస్ఓటీ పోలీసుల బృందం, నాగోలు పోలీసులు కలిసి ఆదివారం ఛేధించారు. ఈ ఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ పైపాడుకు చెందిన బోయినపల్లి సురేష్ అనే వ్యక్తి ఆదివారం ఉదయం ఏపీ22జీ0676 800 మారుతి కారులో గంజాయిని తరలిస్తున్నట్లు సమాచారం అందింది. వెంటనే అతన్ని పట్టుకుని అతని వద్ద నుంచి రూ.8.5లక్షలు విలువ చేసే గంజాయిని స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.

నిందితుడు బోయినపల్లి సురేష్ విజయవాడలో పుట్టి పెరిగి క్యాబ్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఇతనిపై ఖమ్మం జిల్లా భద్రాచలం పోలీస్ స్టేషన్లో ఎన్‌డీపీఎస్ చట్టం కింద ఒక కేసులో నిందితుడని తెలిపారు. ఆ కేసులో తనతో పాటు ఉన్న ఒక పాత నేరస్తుడితో పరిచయం పెంచుకున్నాడు. సదరు నేరస్తుడు త్వరగా డబ్బులు సంపాదించాలంటే గంజాయి రవాణా చేయాలని నిందితుడు సురేష్‌కు సూచించాడు. దీంతో గంజాయి విక్రయదారులు నిజామాబాదుకు డెలివరీ చేయాలని 31.2 కేజీల గంజాయితో కూడిన మారుతి 800 కారును సురేష్‌కు అప్పగించారు. తనిఖీల సమయంలో పోలీసులకు చిక్కకుండా ఉండేందుకు నిందితులు గంజాయి ప్యాకెట్లను గ్యాస్ ట్యాంకులో ప్రత్యేకంగా రూపొందించి దాచిపెట్టినట్లు పోలీసులు తెలిపారు. నాగోల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చేపట్టిన తనిఖీల్లో గంజాయి తరలిస్తున్న ఏపీ 22జి 0676 మారుతి కారుని, నిందితుడు సురేష్‌ను పట్టుకొని.. అతని వద్ద ఉన్న 31.2 కేజీల గంజాయిని, కారు, ఒక మొబైల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. గంజాయి విలువ రూ.8.5లక్షలు ఉంటుందని అన్నారు. సురేష్‌ను అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్టు పోలీసులు తెలిపారు. విక్రయదారులు, కొనుగోలుదారులను పట్టుకోవడానికి ప్రయత్నాలను ముమ్మరం చేశామని పోలీసులు తెలిపారు.

ఓల్డ్ సిటీ విద్యుత్ నిర్వహణను అదానీ కంపెనీకి ఇవ్వొద్దు

- సంతోష్ నగర్ చౌరస్తాలో సీపీఐ(ఎం) భారీ నిరసన ర్యాలీ
- బీజేపీ, కాంగ్రెస్ సర్కార్ల విధానాలపై ఆగ్రహించిన సీపీఐ(ఎం)



నవతెలంగాణ - సంతోష్‌నగర్

ఓల్డ్ సిటీ విద్యుత్ నిర్వహణను అదానీ కంపెనీకి ఇవ్వాలన్న నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు కే.ఈశ్వర్ రావు అన్నారు. స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయం నుండి సంతోష్ నగర్ చౌరస్తా వరకు సీపీఐ(ఎం) శ్రేణులు ఆదివారం భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెచ్చిన విద్యుత్ ప్రయివేటీకరణ సంస్కరణలను అమలు చేయడానికి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అత్యుత్సాహం ప్రదర్శించడం సరికాదని అన్నారు. తక్షణమే ఆ నిర్ణయాలు ఆపకపోతే గత టీడీపీ ప్రభుత్వానికి పట్టిన గతి పడుతుందని హెచ్చరించారు. రాష్ట్రంలోని 9 విద్యుత్ సర్కిళ్లను మొదటి దశగా ప్రైవేటు అదానీ కంపెనీకి అప్పగించాలని రాష్ట్ర కాంగ్రెస్ సర్కార్ ఒక నిర్ణయానికి వచ్చినట్లు ఢిల్లీలో చేసిన సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన ద్వారా తెల్సిందన్నారు. ప్రజలు ఇప్పటికే అనేక భారాలతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ సంస్కరణ బిల్లు -2020 పేరుతో కేంద్ర బీజేపీ తెచ్చిన చట్టానికి వ్యతిరేకంగా 15 నెలలపాటు దేశ రైతాంగం పోరాటం చేసిన ఫలితంగా తాత్కాలికంగా అమలు చేయడం ఆపారని, ఎన్నికలు ముగిసిన వెంటనే ఆయా రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్ర బీజేపీ సర్కార్ ఒత్తిడి చేస్తున్నదని ఆరోపించారు. ఇక్కడి ప్రజలు ఎన్నో ఆశలతో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకువచ్చారన్నారు. మరోవైపు దేశంలోని సహజ వనరులన్నీ గుప్పిట్లో పెట్టుకొని దోపిడీ చేసే అదానీ కంపెనీతో రహస్యంగా ఒప్పందాలు చేసుకొని కాంగ్రెస్ సర్కార్ తప్పు చేస్తుందన్నారు. తక్షణమే ఆ నిర్ణయాన్ని రద్దు చేసుకుంటున్నట్లు ప్రకటించాలని డిమాండ్ చేశారు. టీజీఎస్‌పిడిసియల్ పరిధిలోని ఓల్డ్ సిటీ పరిధిలో గల సౌత్ సర్కిల్ నిర్వహణను అదానీ కంపెనీకి ఇవ్వనున్నట్లు పత్రికల్లో వార్తలు వచ్చాయని గుర్తుచేశారు. ఈ నిర్ణయం ఇక్కడి ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేస్తున్నదని, ప్రజలు ఉద్యమబాట పట్టకముందే ప్రభుత్వం పునరాలోచన చేయాలని హితవు పలికారు. ఈ నిరసన ర్యాలీలో సీపీఐ(ఎం) హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.నాగేశ్వర్, ఎల్.కోటయ్య, ఎం.మీన, కార్యవర్గ సభ్యులు ఎం.బాలు, ఎం.శ్రావణ్, కే.జంగయ్య ఎస్. కిషన్, బాబర్ ఖాన్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

'సీనియర్ సిటిజన్స్ భవనంలో గ్రంథాలయం, వైద్య శిబిరం ఏర్పాటు'



నవతెలంగాణ - వనస్థలిపురం

వనస్థలిపురం డివిజన్ శ్రీనివాసపురం కాలనీలోని సీనియర్ సిటిజన్స్ భవనంలో సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో నూతన గ్రంథాలయం, ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ రావుల వెంకటేశ్వర్ రెడ్డి, తెలంగాణ సీనియర్ సిటిజన్స్ ఉపాధ్యక్షుడు పానుగంటి ప్రతాపరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. ఉచిత వైద్య శిబిరాన్ని అందరూ వినియోగించుకోవాలన్నారు. అనంతరం ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క సీనియర్ సిటిజన్స్ ఫోరం వాళ్ల గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసుకోవాలని కోరారు. అమోర్ హాస్పిటల్ కూకట్ పల్లి డాక్టర్ కె సి గౌతంరెడ్డి, జనరల్ ఫిజీషియన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి దాదాపు 80 మంది హాజరైనట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ ప్రధాన కార్యదర్శి బి. శ్రీరాములు నేత, కోశాధికారి జై మురళీధర్, ఎం అంజిరెడ్డి, ఎస్ శ్రీరాములు, ఎం గోవర్ధన్ నేత, ఎస్ నరసింహారెడ్డి, టి బాలచందర్ శ్రీనివాసపురం కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కె నరసింహారెడ్డి, పి ప్రసాద్, సిహెచ్ సత్యనారాయణ, జి శ్రీనివాస్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు హర్షనీయం

కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



నవతెలంగాణ - వనస్థలిపురం

హరిహర పురం కాలనీలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం హర్షనీయం అని బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని హరిహర పురం కాలనీలోని వెల్ఫేర్ అసోసియేషన్, సీనియర్ సిటిజన్స్ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ సాయి నేత్రాలయ కంటి హాస్పిటల్ బీఎన్‌రెడ్డి వారి నేతృత్వంలో డాక్టర్ డి. సంతోష్ సమక్షంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ వైద్య శిబిరాన్ని కాలనీవాసులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శ్రీ నేత్రాలయ కంటి ఆస్పత్రి వారు అందిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. అనంతరం డాక్టర్ సంతోష్ యాదవ్ మాట్లాడుతూ.. ఈ శిబిరంలో దాదాపు 100 మంది పరీక్షలు చేయించుకున్నారన్నారు. వారికి మందులను పంపిణీ చేసినట్లు తెలిపారు. 15 మందికి ఉచితంగా ఆపరేషన్ చేయడానికి హాస్పిటల్‌కు పంపించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు హనుమంత్ రెడ్డి, కార్యదర్శి జనార్ధన్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు శంకర్ గౌడ్, సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు స్వతంత్ర రెడ్డి, కార్యదర్శి ఈశ్వరరావు, సంజీవరెడ్డి, డి రాములు, పార్టీ చేనేత మోర్చా కన్వీనర్ రఘురాం నేత, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

సుప్రజ ఆస్పత్రి ఆధ్వర్యంలో 3కే రన్







నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రాణం పోసేవాడు దేవుడైతే.. ఆ ప్రాణాలను నిలబెట్టి పునర్జన్మను ఇచ్చేవారు డాక్టర్స్ అని తెలంగాణ టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా ఆదివారం నాగోల్‌లోని సుప్రజ ఆసుపత్రి నుండి అల్కాపురి చౌరస్తా వరకు 3కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వచ్చే పేషెంట్స్‌కు మేం ఉన్నామని భరోసా ఇచ్చి ప్రాణాలను కాపాడే దేవుళ్ల డాక్టర్స్ అని కొనియాడారు. కరోనా సమయంలో తమ ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రజల ప్రాణాలను కాపాడారని గుర్తుచేశారు. అన్ని వృత్తులలో కెల్లా వైద్య వృత్తి చాలా పవిత్రమైనదని అన్నారు. సుప్రజ హాస్పిటల్ యాజమాన్యం అతి తక్కువ ఖర్చులతో క్వాలిటీ వైద్యాన్ని అందిస్తుందని చెప్పారు. ఈ రోజుల్లో హాస్పిటల్‌కు వెళ్లాలంటే సామాన్యుడు భయపడే రోజుల నుండి మేం ఉన్నామని భరోసా ఇచ్చి అతి తక్కువ ఫీజులతో మంచి వైద్యాన్ని సుప్రజ ఆస్పత్రి అందిస్తుందన్నారు. సుప్రజ ఆస్పత్రి ఎండీ సిగ విజయకుమార్ గౌడ్ మాట్లాడుతూ.. కనిపించే దేవుడికి రూపం ఉందా అంటే తాను డాక్టర్స్‌ను చూపిస్తానని అన్నారు. ప్రతిరోజు వారు చేసే సేవల్ని తాను దగ్గరుండి చూస్తుంటే వైద్యులకు ఉండే బాధ్యత ఎంత గొప్పదో నాకు అర్థమైందని అన్నారు. తమది ప్రైవేట్ ఆస్పత్రి అయినప్పటికీ ఉచిత సేవలు కూడా అందిస్తున్నామని తెలిపారు. మున్ముందు కూడా ప్రజలకు సేవ చేసేందుకు మా హాస్పటల్ సిబ్బంది ఎప్పుడూ ముందుంటామని అన్నారు. కొందరు బాధ్యతారహితంగా డాక్టర్లపై భౌతిక దాడులు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ డాక్టర్లను గౌరవించాలని అన్నారు. డాక్టర్స్ కూడా బీధాన్ చంద్ర రాయ్‌ని స్ఫూర్తిగా తీసుకొని సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్య గౌడ్, ఎక్సైజ్ ఏసీపీ గణేష్, ప్రజా గాయకుడు ఏపూరి సోమన్న, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ బాల లక్ష్మి, మార్కెటింగ్ జీఎం సిగ అజయ్ కుమార్ గౌడ్, కార్పొరేట్ మార్కెటింగ్ మేనేజర్ వి. ప్రభాకర్, ఆరోగ్యశ్రీ జీఎం బి. విక్రమ్, జీఎం సతీష్, లోకేష్, డాక్టర్స్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

రైతుబంధు అమలుపై ప్రత్యేక సమావేశం



నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్‌గుల్ గ్రామంలో ఉన్న రైతు సహకార సంఘం బ్యాంకు కార్యాలయం సమావేశ మందిరంలో ఆదివారం రైతులతో రైతు బంధు అమలుపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ది భాగ్యనగర్ రైతు సేవ సహకార సంఘం బ్యాంకు చైర్మెన్ మర్రి నర్సింహారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ నాయకత్వంలో రైతు బంధు పథకంలో ఒకే సారి రూ.2లక్షలు మాఫీ చేయడం శుభ పరిణామం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్యాంకు అధికారి దాత్రి దేవి, వైస్ చైర్మెన్ బంగారు బాబు, మాజీ చైర్మెన్ పి.పుల్లారెడ్డి, బ్యాంకు డైరెక్టర్లు ఏల్చల సుదర్శన్ రెడ్డి, టి.గిరిరాజు రైతులు తదితరులు పాల్గొన్నారు.

బాల సుబ్రహ్మణ్యం సేవలు అభినందనీయం



నవతెలంగాణ-నాగోల్/ పెద్ద అంబర్‌పేట్

గాన గంధర్వుడు బాల సుబ్రహ్మణ్యం సేవలు అభినందనీయం అని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్, అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. ఎల్‌వీబీ మ్యూజిక్ గ్రూప్ సమర్పించు పద్మభూషణ్ బాల సుబ్రహ్మణ్యం 78వ జయంతి సందర్భంగా సినీ సంగీత మధుర గీతాలాపన బాలు గళం చిరస్మరణీయం స్పందన హోం ఆధ్వర్యంలో తట్టి అన్నారంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. దిగ్గజ గాయకుడు, సంగీత దర్శకుడు, నటుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం పాడిన పాటలు నిత్యం బాలును గుర్తు చేస్తూనే ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీ దైవజ్ఞశర్మ, పెద్ద అంబర్ పేట మున్సిపల్ వైస్ చైర్మెన్ చామ సంపూర్ణ విజయ్ శేఖర్ రెడ్డి, 16వ వార్డ్ కౌన్సిలర్ గీత వేణు గోపాల్ రెడ్డి, స్పందన హోం డైరెక్టర్ ఉత్తమ్ కుమార్, పవన సాయి హాస్పిటల్ చైర్మెన్ శ్రీనివాస్ గౌడ్, నళిని శ్రీదేవి, సంతోష్, శ్యామల, ప్రభాకర్ గాయనీలు మాధురి, జయలక్ష్మి, శిల్ప, లక్కీ పాల్గొన్నారు.



హస్తినాపురం డివిజన్ నందనవనం సీపీఐ(ఎం) పార్టీ శాఖ సమావేశాన్ని జూలై 2న నిర్వహిస్తున్నట్టు శాఖ కార్యదర్శి మంథని యాదయ్య ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి రంగారెడ్డి జిల్లా సీపీఐ(ఎం) పార్టీ కార్యదర్శి కాడిగల్ల భాస్కర్, రంగారెడ్డి జిల్లా సీఐటీయూ కార్యదర్శి ఏం.చంద్ర మోహన్‌లు హాజరవుతున్నారని యాదయ్య తెలిపారు.

నవతెలంగాణ - హస్తినాపురం

2న సహకార సంఘం సమావేశం

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

బాటసింగారం రైతు సేవ సహకార సంఘం ప్రత్యేక సమావేశాన్ని సంఘం చైర్మెన్ చేగూరి భరత్ కుమార్ అధ్యక్షతన జూలై 2న నిర్వహించనున్నట్లు సంఘం ఇంచార్జి మేనేజర్ రాకేష్ గౌడ్ ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో రైతుబంధు స్కీమ్‌పై చర్చించి.. సంఘం సభ్యుల సూచనలు, సలహాలు తీసుకొని రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపవలసిందిగా జిల్లా సహకార అధికారి ఆదేశాలు ఆదేశించడమైనదని ప్రకటనలో పేర్కొన్నారు. సంఘం సభ్యులు తప్పకుండా సమావేశానికి హాజరు కావాలని కోరారు.

నాగోల్ ఎస్‌హెచ్‌ఓగా సుధీర్ కృష్ణ



నవతెలంగాణ -నాగోల్

నాగోల్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓగా సుధీర్ కృష్ణ ఆదివారం బాధ్యతలను స్వీకరించారు. ఇటీవల నాగోలు ఎస్‌హెచ్‌గా పనిచేసిన పి. పరశురాం రాచకొండ కమిషనర్ కార్యాలయానికి అటాచ్ కాగా.. పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్‌లో డీఐగా పనిచేసిన సుధీర్ కృష్ణ నాగోల్ పీఎస్‌కు ఎస్‌హెచ్‌ఓగా బదిలీ అయ్యారు. 2009వ బ్యాచ్‌కు చెందిన సుధీర్ కృష్ణ ఎస్ఐగా మాదాపూర్ కుషాయిగూడ ఉప్పల్ తో పాటు పలు పోలీస్ స్టేషన్లలో పని చేశారు. అదేవిధంగా బాలాపూర్ కీసర పోలీస్ స్టేషన్‌లో డీఐగా భువనగిరి టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓగా, మల్కాజ్గిరి పోలీస్ స్టేషన్ ట్రాఫిక్ ఎస్‌హెచ్ గా విధులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులకు ప్రజలకు సత్సంబంధాలు మెరుగుపరుచుకుని స్నేహభావంతో వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఏ సమస్య వచ్చినా నేరుగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు. చట్టపరమైన చర్యలు తీసుకొని వారికి న్యాయం చేకూర్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. నాగోలు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరిగితే తమ దృష్టికి తీసుకొని రావాలని కోరారు.

'సమస్యలపై విద్యార్థులు పోరాటం చేయాలి'



నవతెలంగాణ-హయత్ నగర్

ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో విద్యార్థులు చదువుతో పాటుగా విద్యా సమస్యలపై పోరాటం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని అఖిల భారత విద్యార్థి సమైక్య రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి సామీడి వంశీ వర్ధన్ రెడ్డి అన్నారు. హయత్ నగర్ మండలం నిర్మాణ మహాసభ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి సామీడి వంశీ వర్ధన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సభకు ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పి. శివకుమార్, సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు సామిడి శేఖర్ రెడ్డి, హయత్ నగర్ మండల సీపీఐ పార్టీ సహాయ కార్యదర్శి రామావత్ సక్రు నాయక్ హాజరై మాట్లాడారు. విద్యార్థులందరూ చదువుతో పాటు విద్యారంగ సమస్యలపైన ఐక్య పోరాటాలు నిర్వహించడానికి భగత్ సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యా విధానాన్ని వ్యతిరేకించాలన్నారు. నాణ్యమైన విద్య కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. హయత్‌నగర్ మండల కార్యదర్శిగా బి. అరుణ్ కుమార్ గౌడ్, అధ్యక్షులుగా కే మణికంఠ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జె.బన్నీ, ఉపాధ్యక్షులుగా ఈ. ఉపేందర్, జి.గణేష్, సహాయ కార్యదర్శిగా వి.శివ, జి.వరుణ్, జి.లక్ష్మణ్ మరియు జాయింట్ సెక్రటరీగా జె. భాను ప్రకాష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో డేవిడ్ రాజ్, వరుణ్ కుమార్, యశ్వంత్, రామకృష్ణ, కామల్నాథ్, వంశీ, వేణు, శివ, ప్రసన్న కుమార్, ప్రసాద్, వరుణ్ కుమార్, శివ తదితరులు పాల్గొన్నారు.

చంపాపేటలో అత్యాధునిక కార్డియాలజీ ఆస్పత్రి



నవతెలంగాణ- సంతోష్ నగర్

హైదరాబాద్ నగరంలోని చంపాపేట ప్రాంత వాసులకు అత్యున్నత స్థాయి గుండె వైద్య చికిత్సలు అందించేందుకు ఓనస్ రోబోటిక్, కార్డియాక్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిలో కొత్తగా అత్యాధునిక కార్డియాలజీ విభాగాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రణాళికా మండలి వైస్ చైర్మెన్ చిన్నారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆస్పత్రి వ్యవస్థాపకుడు, ఎండీ డాక్టర్ బాలరాజు నాయుడు మాట్లాడుతూ.. 'ఈ విభాగంలో అత్యాధునిక సాంకేతికత అందుబాటులో ఉందన్నారు. అత్యంత నైపుణ్యం కలిగిన కార్డియాలజిస్టులు, నర్సులు, టెక్నీషియన్ల బృందంతో ఇక్కడ అత్యుత్తమ స్థాయి చికిత్సలను రోగులకు అందిస్తామన్నారు. రోజువారీ పరీక్షలతో పాటు నాన్ ఇన్వేజివ్ చికిత్సలు, సంక్లిష్టమైన గుండె శస్త్ర చికిత్సలు, ఇంటర్వెన్షనల్ ప్రొసీజర్లు అన్నీ ఇక్కడ అందుబాటులో ఉంటాయన్నారు. ఇప్పటివరకు ఈ ఆస్పత్రిలో 6,500కు పైగా శస్త్రచికిత్సలు, 1.35 లక్షల మంది రోగులకు చికిత్సలు అందించినట్టు పేర్కొన్నారు. అనంతరం కార్డియాలజీ విభాగాధిపతి, సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టు డాక్టర్ లక్కిరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..ఆస్పత్రిలో ఇంకా ఎలక్ట్రో ఫిజియాలజీ సేవలు, కార్డియాక్ రీహాబిలిటేషన్, 24/7 ఎమర్జెన్సీ చికిత్సలు సైతం అందుబాటులో ఉన్నాయన్నారు. 2018లో 30 పడకల ఆస్పత్రిగా ప్రారంభమైందన్నారు. 2019లో దేశంలోనే తొలిసారిగా ఓనస్ హాస్పిటల్ ఆన్ వీల్స్ ప్రారంభించినట్టు తెలిపారు. 2020లో 30 పడకల నుంచి 50 పడకలకు విస్తరించి, ఆరోగ్యశ్రీ, ఈహెచ్ఎస్ సేవలనూ అందుబాటులోకి తెచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పర్యాటకాభివృద్ధి సంస్థ ఎండీ ఎస్.ప్రకాష్ రెడ్డి ఐపీఎస్, యాకుత్‌పురా ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మెరాజ్, మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, కార్పొరేటర్లు శ్వేతా మధుకర్ రెడ్డి, వంగా మధుసూదన్ రెడ్డి, సబితా రాజశేఖర్ రెడ్డి, దరిపల్లి రాజశేఖర్ రెడి, మాజీ కార్పొరేటర్ స్వప్నా సుందర్ రెడ్డి, డాక్టర్ల బృందం తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన సీనియర్ సిటిజన్స్

నవతెలంగాణ - వనస్థలిపురం

వనస్థలిపురం డివిజన్‌లోని అభ్యుదయ నగర్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం పార్కులో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర సీనియర్ సిటిజన్స్ ప్రధాన సలహాదారుడు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి ప్రతాపరెడ్డి హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్క కాలనీలో సీనియర్ సిటిజన్స్ ఫోరం ఉండాలని సూచించారు. ఈ ఫోరం వలన ఐక్యత, పరస్పర సహకారానికి నాంది పలుకుతుందన్నారు. అభ్యుదయ నగర్ సీనియర్ సిటిజన్స్ జూన్ నెలలో పుట్టినరోజు వచ్చిన అందరి చేత చివరి ఆదివారం కేక్ కట్ చేయించారు. తర్వాత శాలువాతో సత్కరించారు. అభ్యుదయ నగర్ సీనియర్ సిటిజన్స్ అధ్యక్షుడు బి. జయపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి నెల చివరి ఆదివారం ఆ నెలలో పుట్టిన రోజు వచ్చే సీనియర్ సిటిజన్ అందరికీ కూడా ఇదే విధంగా జరుపుతామని పేర్కొన్నారు. అభ్యుదయ నగర్ పార్కులో దాదాపు 30 మొక్కలను నాటినట్లు తెలిపారు. అభ్యుదయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం. గంగారెడ్డి మాకు ఎల్లవేళలా ఆదుకుంటూ చేదోడు వాదోడుగా ఉంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ ప్రధాన కార్యదర్శి ఎస్. ప్రభాకర్ రాజు, సీనియర్ సిటిజన్స్ కే ఆర్ కే ప్రసాద్, కే సీతారామయ్య, జి నాగయ్య, ఆర్ లక్ష్మీకామేశ్వరి, ఎల్ ఎల్ గంగారాం, ఎం పద్మ, ఎస్ వి దాసు, సిహెచ్ రామకృష్ణారావు, ఎస్ హనుమంతరావు, సీనియర్ సిటిజన్స్, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- మల్కాజిగిరి ప్రభుత్వాస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ సునీత



నవతెలంగాణ-మల్కాజిగిరి

ప్రజలు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని మేడ్చల్,మల్కాజిగిరి ప్రభుత్వాస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ సునీత అన్నారు. మల్కాజిగిరిలోని ప్రభుత్వాస్పత్రిలో సదుపాయాలు మెరుగ్గా ఉండడంతో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న రోగులు ప్రతి రోజు 400 నుంచి 500 వరకు వస్తున్నారని పేర్కొన్నారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ.. నిష్ణాతులైన వైద్య బృందంతో చికిత్స అందిస్తున్నామని చెప్పారు. వర్షాకాలం మొదలైనందున రోగాలు ధరిచేరకుండా ప్రజలు శుభ్రత పాటించాలని సూచించారు. దగ్గు, జలుబు సమస్యలతో బాధపడుతున్న వారు తక్షణమే దగ్గరలోని పీహెచ్ సెంటర్‌కు వెళ్లి డాక్టర్‌ను సంప్రదించాలన్నారు.

భూగర్భ డ్రయినేజీ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన



నవతెలంగాణ-కాప్రా

నాచారం డివిజన్ పరిధిలోని ఇందిరా నగర్ రోడ్డు నెంబర్-1, చర్చి గల్లి, మసీదు గల్లీలలో రూ.30లక్షల వ్యయంతో భూగర్భ డ్రయినేజీ నిర్మాణ పనులకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్‌తో కలిసి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మంచినీరు, డ్రయినేజీ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జలమండలి మేనేజర్‌కు ఆదేశించినట్టు తెలిపారు. డ్రయినేజీ నిర్మాణాలతో ఇందిరానగర్‌లో డ్రయినేజీ సమస్యలకు పూర్తి పరిష్కారం లభించిందన్నారు. త్వరలోనే సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతామని కార్పొరేటర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ఇందిరానగర్ కాలనీవాసులు, జలమండలి మేనేజర్ వేణుగోపాల్ తదితరులున్నారు.

మహనీయులకు జ్ఞానమాల సమర్పణ



నవతెలంగాణ-కాప్రా

కాప్రా మండల పరిధిలోని జమ్మిగడ్డ ప్రాంతం బీజేఆర్ కాలనీలో జ్ఞానమాల టీం ఆధ్వర్యంలో చేపట్టిన జ్ఞానమాల కార్యక్రమంలో భాగంగా ఆదివారం మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు జ్ఞానమాల టీం సభ్యులు పూలమాల వేసి జ్ఞానమాల సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 109 వారాలుగా జ్ఞానమాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎస్.ఏ రహీం, డివిజన్ ప్రధాన కార్యదర్శి కుమార స్వామి, జ్ఞానమాల టీం ఆర్గనైజర్ తాడూరి గగన్ కుమార్, చారి, నరేందర్ రావు, రవి నాయక్, దయానంద్, మెకానిక్ కొండల్, నాగేష్, వెంకటయ్య నరసింహ పాల్గొన్నారు.

కాలనీల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



నవతెలంగాణ-ఘట్కేసర్

పోచారం మున్సిపల్‌లోని పలు కాలనీల్లోని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని పోచారం మున్సిపల్ చైర్మెన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. ఆదివారం పోచారం మున్సిపల్ పరిధిలోని ఇస్మాయిల్ ఖాన్ గూడలోని సమస్యలను కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు. నవదుర్గ కాలనీ ఫేజ్-1లోని పార్కులో ఆట వస్తువులు, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు, మొక్కలను నాటడం 15 రోజుల్లో పూర్తి చేస్తామని కౌన్సిలర్ గొంగళ్లా మహేష్ తెలిపారు. తడి పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ వాహనానికి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు శ్రీకాంత్, గంగాధర్, భాస్కర్, రఘుపతి, ఉమామహేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సంఘాలకు క్రీడా సామాగ్రి పంపిణీ



నవతెలంగాణ-మల్కాజిగిరి

మల్కాజిగిరి పరిధిలోని గౌతమ్ నగర్ కాలనీ సంక్షేమ సంఘానికి, యువతకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి గౌతమ్ డివిజన్ కార్యాలయంలో పలు రకాల క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మేకల సునీత రామ్ యాదవ్, శ్రీలీల, శ్రీ రామ్, లక్ష్మణ్, నాయకులు అనిల్, మల్లేష్ యాదవ్, కిట్టు, నాగేష్ గౌడ్, బాచి, నర్సింగ్, నర్సింగ్ రావు తదితరులున్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్కేసర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1986-87 సంవత్సరంలో 10వతరగతి చదివిన 108 మంది పూర్వ విద్యార్థులు పోచారం మున్సిపల్ అన్నోజిగూడ తులిప్స్ హెూటల్లో ఆదివారం కలిసి అలనాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. వేదికపైకి అప్పటి గురువులను ఆహ్వానించి సరస్వతీదేవి చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. గురువులకు జ్ఞాపికలను అందజేసి శాలువా, పూలమాలలతో సన్మానించి పాదాభివందనం చేశారు. ఈ సందర్భంగా పలువురు గురువులు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులతో కలిసి ఉన్న తమ జ్ఞాపకాలను గుర్తు చేశారు. 37 ఏండ్ల తరువాత ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం అభినందనీయమన్నారు. పలువురు విద్యార్థులు మాట్లాడుతూ అప్పటి గురువులు తమ ఉన్నతికి చేపట్టిన కఠిన నిర్ణయాలే తమను ఈ స్థాయికి తీసుకు వచ్చాయని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో యాంకర్‌గా టీ.మురళీకృష్ణ వ్యవహరించగా పూర్వ ప్రధానోపాధ్యాయులు సుదర్శన్, పూర్వ ఉపాధ్యాయులు సింగలాచారి, కృష్ణమూర్తి, బచ్చు మారయ్య గుప్తా, చింతపండు సంజీవయ్య, లక్ష్మీ నరసమ్మ సుశీల, వెంకట్రాంరెడ్డి, రమేష్, పోచిరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు ఎల్లయ్య, కార్యక్రమ కార్యనిర్వాహకులు సత్యనారాయణ, నర్సింహారెడ్డి, జంగయ్య యాదవ్, వేణుగోపాల్, మేకల పద్మారావు, కేశవనాదం గౌడ్, మచ్చ సుధాకర్, బచ్చు ప్రమోద్ గుప్తా, పాల్గొన్నారు.

ఆర్టీసీ కాలనీ రహదారి పనులను పునరుద్ధరించాలని మైనంపల్లికి వినతి



నవతెలంగాణ-మల్కాజిగిరి

మౌలాలి డివిజన్ పరిధిలోని ఆర్టీసీ కాలనీ ప్రధాన రహదారి తవ్వి వదిలేయడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, రహదారి పనులను పునరుద్ధరించాలని కాలనీ అసోసియేషన్ సభ్యులు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుకు వినతి పత్రం అందజేశారు. వెంటనే స్పందించిన మైనంపల్లి తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పనులు ప్రారంభించామని, వివిధ కారణాలతో నిలిచిపోయిన పనులను వెంటనే పునరుద్ధరించాలని అధికారులను ఫోన్‌లో ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీఎస్వీ సతీష్ కుమార్, డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్, ఆర్టీసీ కాలనీ ప్రెసిడెంట్ సాయి సుధాకర్, వినయ్ గౌడ్, యాదగిరి, నర్సింగరావు, రిజ్వాన్, షౌకత్, బిలాల్ బాయ్, నిజాముద్దీన్, (హనుమనగర్ మెంబర్స్), నారాయణ, వెంకటేశ్వర్లు, బపోశెట్టి రాజేష్, వెంకటేశ్వరరావు, రాజు, జగదీశ్వర్, నరసింహ, బాలమణి, హరీష్ కృష్ణ, సోమయ్య, చంద్రయ్య నర్సింగ్, చంద్రశేఖర్, అలీ భాయ్, సలీం, ఫైసల్, ఆరీఫ్, అజీమ్, అజయ్, అరుణ్,సంతోష్ రాందాస్, చుంకు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

కమ్యూనిస్టులతోనే సమసమాజ స్థాపన

- పెట్టుబడిదారి వ్యవస్థకు మార్క్సిజమే ప్రత్యామ్నాయం
- సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు శోభన్ నాయక్



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ(ఎం) నాయకులు శోభన్ నాయక్, హాజరైన కార్యకర్తలు, నాయకులు

నవతెలంగాణ-ఉప్పల్

పెట్టుబడిదారి వ్యవస్థకు ప్రత్యామ్నాయం మార్క్సిజమని, సమసమాజ స్థాపన కమ్యూనిస్టులతోనే సాధ్యమని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు మూడే శోభన్ నాయక్ అన్నారు. ఆదివారం సీపీఐ(ఎం) జోన్ కమిటీ ఆధ్వర్యంలో 'ప్రస్తుత రాజకీయ పరిస్థితులు' అనే అంశంపై నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. ప్రపంచంలో రష్యా విప్లవం తర్వాత సామాజిక, ఆర్థిక రంగాల్లో పెను మార్పులు వచ్చాయని, సామ్రాజ్యవాదుల దోపిడీకి సవాల్ విసిరారని తెలిపారు. పెట్టుబడిదారుల, సామ్రాజ్యవాద దేశాల దోపిడీ నుంచి మూడో ప్రపంచ దేశాల ప్రజలకు విముక్తి మార్గం దొరికిందన్నారు. ప్రపంచంలో రష్యా విప్లవం 1917లో జయప్రదం అయిన తర్వాత ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు సోషలిస్టు దేశాలుగా మారాయని, రెండో ప్రపంచ యుద్ధంలో హిట్లర్‌ను మట్టికరిపించి 15 దేశాల్లో సోషలిస్టు దేశాలుగా ప్రకటించుకున్నాయన్నారు. లెనినిజం మార్క్సిజంలో భాగమేనని, మార్క్స్ సిద్ధాంతాలను లెనిన్ మరింత పరిపుష్టం చేశారని, మార్క్సిజం, లెనినిజం రెండూ ఒకటేనన్నారు. భారతదేశంలో వర్గ పోరాటాలు ఉధృతంగా జరిగాయని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమే దానికి నిదర్శనం అన్నారు. భారతదేశ పాలకులు మూఢత్వాన్ని, వెనుకబాటుతనాన్ని, ఆధిపత్య భావజాలాన్ని ప్రజలపై రుద్ది ప్రజలను సరైన పద్ధతిలో ఆలోచనలు చేయకుండా వారి బుర్రలను కలుషితం చేస్తున్నారని మండిపడ్డారు. కమ్యూనిస్టులు ప్రజలను చైతన్యం చేయాలని, వర్గ పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. పాలకవర్గాల నినాదాలు, వారి వాగ్దానాలు ఎవరి ప్రయోజనాల కోసమో ప్రజలు అర్థం చేసుకోలేనంత వరకు ప్రజలు దోపిడీకి గురవుతూనే ఉంటారని ఆయన తెలిపారు. మార్క్స్, ఎంగెల్స్, లెనిన్ చెప్పిన మార్కిస్ట్ మూల సూత్రాలను సరైన పంథాలో సమాజానికి అన్వయించాలన్నారు. భారతదేశంలో నిర్దిష్ట పరిస్థితులను నిర్దిష్టంగా అధ్యయనం చేసి ప్రజలను చైతన్యవంతం చేయాలని సూచించారు. నినాదాలు ఇవ్వడం, తీర్మానాల్లో రాసుకోవడం వల్ల సమస్యలు పరిష్కారం కాబోవని, భారత రాజ్యాంగంలోనే సోషలిస్టు తరహా ప్రభుత్వమని ఉందని అయినా ప్రజలకు దోపిడీ నుండి విముక్తి సాధ్యం కాలేదన్నారు. సోషలిజం సాధించాలంటే వర్గ పోరాటమే ఏకైక మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మేడ్చల్ మల్కాజిగిరి కార్యవర్గ సభ్యురాలు వినోద, జె.వెంకన్న, గౌస్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై గుంతలు..ఇబ్బందుల్లో ప్రజలు

- మిషన్ భగీరథ పైపుల కోసం తవ్విన వైనం
- పట్టింపులేని పాలకులు, స్పందించని అధికారులు



నవతెలంగాణ-జవహర్‌నగర్

జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో చెన్నాపురం నుంచి వికలాంగుల కాలనీ కి వెళ్లే రోడ్డును గత నాలుగు నెలల క్రితం మిషన్ భగీరథ పైపులైన్ కోసం తవ్వి పూడ్చ కుండా వదిలేశారు. దీంతో చెన్నాపురం నుంచి వికలాంగుల కాలనీకి వెళ్లే వృద్ధులు, వికలాంగులు, పాదాచారులు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డు గుంతలమయంగా ఉండడంతో వర్షం వస్తే అందులో నీరు చేరడంతో ఎక్కడ గుంతలు ఉన్నాయో తెలియక రోడ్డుపై కింద పడుతున్నారు. ఇదిలా ఉంటే రోడ్డుకు ఇరువైపులా చెట్లు ఉండడంతో వచ్చి పోయే వాహనాలు ఎదురుగా వస్తున్న వాహనాలు కన్పించకపోవడంతో యాక్సిడెంట్లు అవుతున్నాయని లక్ష్మీ నరసింహ స్వామీ కాలనీ వాసి రామకృష్ణ పేర్కొన్నారు. బీరప్పగడ్డ, శ్రీ లక్ష్మీనరసింహ కాలనీ , లెప్రసి కాలనీ , వికలాంగుల కాలనీల ప్రజలు ఇబ్బంది పడుతున్నా స్థానిక కార్పొరేటర్లు, పాలకవర్గం, మున్సిపల్ అధికారులు ఎవరూ పట్టించుకోవడంలేదని ఆయా కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

చక్రవర్తి, సరళారెడ్డి దంపతులకు డీఈవో సన్మానం



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సమగ్ర శిక్ష విభాగంలో సూపరిటెండెంట్‌గా చక్రవర్తి, ఆడిటర్‌గా సరళా రెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా టీఎన్జీవోస్ యూనియన్ అసోసియేట్ ప్రెసిడెంట్, స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు కె.ఆర్. రాజ్‌కుమార్, కార్యదర్శి ఎం. భాస్కర్, అసోసియేట్ ప్రెసిడెంట్ వి.డేవిడ్, కోశాధికారి ఎస్‌డీ ప్రేమ్‌కుమార్, జాయింట్ సెక్రటరీ జయంతి రెడ్డి, ఈసీ ముజాహిద్ అలీ, వారి కార్యవర్గం ఆధ్వర్యంలో సూపరిటెండెంట్ చక్రవర్తి దంపతులు, సరళా రెడ్డి దంపతులను ముఖ్యఅతిథి డీఈవో ఆర్. రోహిణి, ఏడీ బి.శ్రీనివాస్ రెడ్డి, పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ నర్సింగ్ రావు సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చారి, రమేష్, సూర్య అరుణ జ్యోతి, లావణ్య, మీర్జా, కనీజ్ ఫాతిమా, రజిత, కె.పి.అనురాధ, జి. రాజ్‌కుమార్, ఫరూఖ్ అలీ, విజయలక్ష్మి, సి.రాజశేఖర్, ప్రవీన్, బాల్‌రాజు, శ్రీనివాస్, పవన్, బసీర్ అహ్మద్ ఒవైసీ, యుగేందర్, వెంకటేష్, అర్చన, మంజు, నర్సింహ, ఖాజా సోహైల్ అహ్మద్, ఫయాజ్ అలీ, అజ్మత్, రాజేందర్, రాణి, కౌసర్, హేమావతి, గిరిజ, రేణుక, జాకీర్, సాజిద్, సాయిలేఖ, శశిరత్న, ఏడీఎం శ్రీకాంత్, ప్రవీణ్, శ్రీదేవి, అజీజ్, పరమేష్, కుశాల్, దామోదర్, కులకర్ణి, పూర్ణిమ, జాన్సీ, శశికళ, రోషన్, లక్ష్మి, మారతమ్మ పాల్గొన్నారు.

రూపాదేవి దశదిన కర్మకు హాజరైన నాయకులు



నవతెలంగాణ-శామీర్‌పేట

ఇటీవల మృతి చెందిన చొప్పదండి ఎమ్మెల్యే మేడపల్లి సత్యం సతీమణి రూపాదేవి దశదిన కర్మను ఆదివారం తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని అంతాయిపల్లిలోని ఎస్ ఎన్ఆర్ పుష్ప కన్వెన్షన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు, వ్యాపార ప్రముఖులు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే సత్యం కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి నేరెళ్ల శారద, కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, శామీర్ పేట్ మండల అధ్యక్షులు యాప్సి శంకర్ గౌడ్, తూంకుంట మున్సిపల్ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు బాలరాజు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి కిడ్స్ అథ్లెటిక్స్‌కు భారీ స్పందన



నవతెలంగాణ-శామీర్‌పేట

మేడ్చల్ జిల్లా హకింపేట తెలంగాణ క్రీడా పాఠశాలలో ఆదివారం అండర్ 8,10,13 బాల బాలికలకు జిల్లా స్థాయి కిడ్స్ అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు జిల్లా నలుమూలల నుంచి వివిధ పాఠశాలల బాల బాలికలు పాల్గొన్నారు. జులై ఏడో తేదీన జరిగే రాష్ట్రస్థాయి కిడ్స్ అథ్లెటిక్స్ పోటీలకు మేడ్చల్ జిల్లా జట్టు ఎంపికలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆర్గనైజ్ సెక్రెటరీ కూరపాటి రాజశేఖర్ మాట్లాడుతూ..విద్య, క్రీడా, సాంస్కృతిక పోటీలలో విద్యార్థులు పాల్గొంటూ తమ నైపుణ్యాలను వెలికి తీసుకోవాలని తెలిపారు. ఈ నెల ఏడో తేదీన హైదరాబాదులో జరిగే పుల్లెల గోపీచంద్ అథ్లెటిక్ క్రీడా ప్రాంగణంలో కిడ్స్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక నిర్వహించనున్నట్టు తెలిపారు. మేడ్చల్ జిల్లాకు ప్రాతినిధ్యం వహించడానికి 50 మీటర్స్, 100 మీటర్స్, 300 మీటర్స్, 400 మీటర్స్, 600 మీటర్స్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, తదితర క్రీడా పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన 15 మంది క్రీడాకారులను ఎంపిక చేస్తామని తెలిపారు. జిల్లా నలుమూలల నుంచి విచ్చేసిన బాల బాలికలతో క్రీడా ప్రాంగణం కిక్కిరిసింది, వారి తల్లిదండ్రులు ఆనందంలో మునిగారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆర్గనైజర్స్ అశోక్ కుమార్, దయాల్, శేఖర్, సురేందర్, క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



'ఎంఎల్ఆర్ఐటీ'కి అవార్డుల పంట



నవతెలంగాణ-సిటీబ్యూరో

దుండిగల్‌లోని మర్రి లక్ష్మణ్ రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలకు 4 అవార్డులు లభించాయి. హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు విశ్వ విద్యాలయం వేదికగా కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో అన్యువల్ ఎక్సలెన్స్ అవార్డ్స్‌ను వివిధ విభాగాల్లో అందించారు. కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాసరావుకి బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు విద్యకు బెస్ట్ సపోర్టింగ్ స్టూడెంట్ బ్రాంచ్ కౌన్సిలర్ అవార్డు, అజ్మీర కిరణ్‌కు బెస్ట్ యంగ్ రీసెర్చర్ అవార్డులు లభించాయి. చిన్న స్వామికి బెస్ట్ ఇన్నోవేషన్ రీసెర్చర్ అవార్డు, కాలేజీ విద్యార్థిని దివ్యశ్రీకి సొసైటీ అవుట్ రీచ్ అవార్డులు లభించాయి. ఈ అవార్డులను పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్, ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ అండ్ హ్యాండ్ క్రాఫ్ట్స్ శైలజా రామయ్యర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా కాలేజీ చైర్మెన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి, ఫౌండర్ సెక్రెటరీ, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, డైరెక్టర్ మర్రి శ్రేయారెడ్డి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ హామీలను అమలు చేయాలి



నవతెలంగాణ-ఉప్పల్

ఎన్నికల ప్రచార సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి ముషం కిరణ్, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి జే.లలిత డిమాండ్ చేశారు. ఆదివారం ఉప్పల్ సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. మహిళలకు రూ.2500 ఆర్థిక సహాయం, గ్యాస్ సబ్సిడీ, ఉచిత కరెంట్ ఇవ్వాలన్నారు. ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచాలని పేర్కొన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇచ్చి వివిధ శాఖల్లో ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఉప్పల్ సర్కిల్‌లో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేయాలన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన వారికి అందజేయాలన్నారు.

సాధారణత కోసం ఎప్పుడూ రాజీపడకండి



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేరు ఇంటర్నేషనల్ స్కూల్ ప్రతిష్టాత్మకమైన మోడల్ యునైటెడ్ నేషన్స్ 'ఎంఐఎస్ఎంయూఎస్-24' జూన్ 28వ తేదీన ప్రారంభమైంది. మూడు రోజుల పాటు జరిగిన ఈ చర్చా కార్యక్రమంలో ఐక్యరాజ్యసమితి సమావేశాన్ని అనుకరిస్తూ 40కి పైగా పాఠశాలల నుంచి 300 మంది విద్యార్థులు విభిన్న దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తూ పలు అంశాలు చర్చించారు. ఈ ప్రారంభ వేడుక ప్రిన్సిపాల్ స్ఫూర్తిదాయకమైన పిలుపుతో ప్రారంభమైంది. ఈ సందర్భంగా బ్రిటీష్ డిప్యూటీ హైకమిషనర్ గారెత్ విన్ ఓవెన్ మాట్లాడుతూ 'సాధారణత కోసం ఎప్పుడూ రాజీపడకండి' అన్నారు.

ఘనంగా 'గ్రీన్ డే' సెలబ్రేషన్స్



నవతెలంగాణ-సిటీబ్యూరో

విద్యార్థుల్లో హరితహారంపై అవగాహన పెంచేందుకు వన మహోత్సవంను నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పద్మానగర్, ఫేజ్-2, శ్రీనిధి గ్లోబల్ స్కూల్‌లో మొక్కలు నాటడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ ర్యాలీ చేపట్టారు. సంస్థ మానవాళికి ప్రాణవాయువు అందించే మొక్కలను ఇంటింటా పెంచాలని నినాదాలు చేశారు. విద్యార్థులు ప్రతి ఒక్కరూ నాటిన మొక్కలను సంరక్షణ తీసుకోవాలని కోరారు. మొక్కలు నాటితేనే వర్షాలు వస్తాయనీ, వర్షాలు వస్తేనే పంటలు పండుతాయి అంటూ విద్యార్థులు నినాదాలు చేశాయి. అనంతరం స్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మెన్ నల్లపాటి వెంకటేశ్వరరావు, ప్రెసిడెంట్ నల్లపాటి రాజేశ్వరి, ప్రిన్సిపల్ కోమలాదేవి, స్కూల్ టీచర్స్, తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి సీఐగా కొత్తపల్లి ముత్తు



నవతెలంగాణ-కూకట్‌పల్లి
కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా కొత్తపల్లి ముత్తు ఆదివారం రోజున బాధ్యతలు తీసుకున్నారు. కాగా కూకట్‌పల్లిలో సీఐగా విధులు నిర్వర్తించిన కృష్ణ మోహన్ మాదాపూర్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. సీఐగా సైబరాబాద్‌లో కొత్తపల్లి ముత్తు విధులు నిర్వర్తించారు. ఇప్పుడు కూకట్‌పల్లి సీఐగా బాధ్యతలు తీసుకున్నారు.

అభివృద్ధి పనులు పరిశీలించిన కార్పొరేటర్



నవతెలంగాణ-కూకట్‌పల్లి
ఆల్విన్ కాలని డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండలో గల ముస్లిం స్మశానవాటికను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పర్యటించి, అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ముస్లిం స్మశానవాటికలో ప్రస్తుతం ముఖద్వారం ఆర్చ్, ప్రార్థన హాల్ నిర్మాణం పూర్తయ్యాయని అన్నారు. స్మశాన వాటిక చుట్టూ నిర్మిస్తున్న రిటర్నింగ్ వాల్ నిర్మాణం కొంతమేర పెండింగ్ ఉందని, దానిని కూడా త్వరలో పూర్తిచేస్తామని అన్నారు. స్మశాన వాటికలో చెట్లు నాటి రోడ్లు వేసి, సుందరికరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, షౌకత్ అలీ మున్నా, ఫారూఖ్, ఖాజా, ఖాజా మియా, సమ్మద్, వాసుదేవరావు పాల్గొన్నారు.

'స్థానికం' ఇప్పట్లో లేనట్టే..!



- బీసీ కులగణన తర్వాతే రిజర్వేషన్ల ఖరారు
- అక్టోబర్ లేదా జనవరిలో ఎన్నికలకు ఛాన్స్..!
- ఈ నెల మొదటి వారంలో ముగియనున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీల పదవీ కాలం
- ఇప్పటికే పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలన

నవతెలంగాణ-సిటీబ్యూరో
లోక్‌సభ హడావుడి ముగిసింది. ఆ తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలంటూ ప్రభుత్వం నుంచి వచ్చిన ప్రకటన పల్లె పోరులో పోటీ చేయాలనుకునే వారిలో ఆశలు రేకెత్తించింది. దీంతో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల్లో పోటీ చేయాలనుకునే ఆశావహులు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో రెట్టింపు ఉత్సాహంతో పని చేసి, నేతల మన్ననలు పొందారు. ఫిబ్రవరి 1వ తేదీకి సర్పంచుల పదవీకాలం ముగియడంతో.. అంతకుముందే నూతన ప్రభుత్వం ఎన్నికలు నిర్వహిస్తుందని అందరూ భావించారు. కానీ, ఫిబ్రవరి 2వ తేదీ నుంచి ప్రత్యేకాధికారులను నియమించి పాలన కొనసాగిస్తుండటంతో ఎన్నికల నిర్వహణకు మరికొంత సమయం పట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ముగియనున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీల పదవీకాలం

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 5 మండలాలు, 61 గ్రామ పంచాయతీలు, ఒక జిల్లా పరిషత్ ఉన్నాయి. ఇప్పటికే అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది. కాగా ఈ నెల మొదటి వారంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీల సభ్యుల పదవీ కాలం సైతం ముగియనుంది. దీంతో అటు గ్రామ పంచాయతీలు, ఇటు మండలాల్లోనూ ప్రత్యేకాధికారుల పాలన కొనసాగనుంది. గతంలో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యుల ఎన్నికలను మూడు దశల్లో నిర్వహించారు. మొదట సర్పంచ్, ఆ తర్వాత ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యులకు ఎన్నికలు జరిపారు. ఎంపీటీసీ సభ్యుల పదవీకాలం ఈ నెల 3వ తేదీ, జెడ్పీటీసీ సభ్యుల పదవీకాలం ఈ నెల 5వ తేదీ వరకు మాత్రమే ఉంది. ఈ నేపథ్యంలో సర్కార్ ప్రత్యేకాధికారుల పాలన వైపే మొగ్గు చూపుతుండటంతో, ఈసారి మూడు ఎన్నికలనూ ఒకేసారి నిర్వహించే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్టు సమాచారం.

బీసీ కులగణనే అడ్డంకి..

స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరిచిన బీసీ కుల గణన అంశం ప్రధాన అడ్డంకిగా మారింది. ఎన్నికలకు ముందే రాష్ట్ర వ్యాప్తంగా బీసీ కులాల లెక్కలు తేల్చాలని, సమగ్ర కుటుంబ సర్వే తరహాలో యుద్ధప్రాతిపదికన ఇంటింటా సర్వే చేపట్టాలన్న డిమాండ్లు బీసీ సంఘాల నుంచి వస్తున్నాయి. వీటికి సర్కారు తలొగ్గితే బీసీ కులగణన చేపట్టాలని బీసీ కమిషన్‌కు ఆదేశాలు జారీ చేస్తుంది. సమగ్ర కుటుంబ సర్వే తరహాలో ఇంటింటి సర్వే చేస్తారా..? లేక జిల్లాల వారీగా తేలుస్తారా..? అన్న అంశంపై స్పష్టత రావాల్సి ఉంది. ఆరు నెలల కాలంలోనే వరుస ఎన్నికలతో అధికారులు బిజీబిజీగా ఉండటంతో పాలనా వ్యవస్థ కుంటుపడిందన్న విమర్శలున్నాయి. ఇలాంటి తరుణంలో పంచాయతీ సమరానికి ప్రభుత్వం పచ్చజెండా ఊపితే మూడు దఫాలుగా గ్రామపం చాయతీ ఎన్నికలు, మరో రెండు దఫాలుగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేయాల్సి ఉంటుంది. దీనివల్ల పరిపాలన గాడి తప్పుతుందని సర్కారు భావిస్తే, ఎన్నికలను వాయిదా వేసి మండలాలు, జిల్లాలోనూ ప్రత్యేకాధికారుల పాలన కొనసాగించనున్నారు. ఇదే జరిగితే ఈ ఏడాది అక్టోబర్ తర్వాతే లేదా వచ్చే ఏడాది జనవరిలో 'స్థానిక సంస్థల' ఎన్నికలు ఉండే అవకాశం ఉంది.

కులగణనతో మరింత ఆలస్యం..

ప్రభుత్వం కులగణన ప్రారంభిస్తే పూర్తవడానికి సుమారు రెండు నెలల సమయం పడుతుంది. ఆ తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలన్న ఆలోచన చేస్తే ఎలక్షన్లు మరింత అలస్యమయ్యే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో రానున్న స్థానిక సమరంలో రిజర్వేషన్ల ప్రక్రియ ఎలా ఉంటుందనే విషయమై నాయకులు ఇప్పటి నుంచే లెక్కలేసుకోవడం మొదలు పెట్టారు.

నేతలకు తలనొప్పి..

వరుస ఎన్నికలు రాజకీయ పార్టీల నేతలకు తల నొప్పిగా మారనున్నాయి. శాసనసభ, పార్లమెంట్ ఎలక్షన్లు మొదలు సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల వరకు కార్యకర్తలను, ద్వితీయ శ్రేణి నాయకులను పార్టీ మారకుండా చూసుకోవడం, వారిని వెంట తిప్పుకోవడం ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. దీంతో ఇప్పుడే మళ్లీ ఎన్నికలంటే రాజకీయంగాను కాస్త ఇబ్బందిగానే ఉంటుంది. ఈ నేపథ్యంలో సర్కార్ నిర్ణయంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

ఇండ్లు లేని వారికి భూములు పంచాలి



- సీపీఐ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్
ఖమ్మంలో జరుగుతున్న సీపీఐ తెలంగాణ రాష్ట్ర సమితి సమావేశంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ పాల్గొని ఇండ్లు లేని వారికి భూములు పంచాలని మాట్లాడారు. ఈ సమావేశాలకు జాతీయ కార్యదర్శి కే.నారాయణ, రాష్ట్ర కార్యదర్శి శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ముఖ్యాతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి వారి సమస్యలను పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సీపీఐ 100 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉత్సవాలను నిర్వహించాలని, పార్టీని బలోపేతం చెయ్యాలని,ఆర్‌టీసీని బలోపేతం చెయ్యాలని తెలిపారు. రైతు భరోసాను వెంటనే అమలు చెయ్యాలని రాష్ట్ర సమితి సమావేశాలో డిమాండ్ చేశారు.

కంటోన్మెంట్ ప్రాంతాన్ని జీహెచ్‌ఎంసీలో విలీనం చేయడం హర్షనీయం

- కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ
కంటోన్మెంట్ ప్రాంతాన్ని జీహెచ్‌ఎంసీలో విలీనం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపడం హర్షనీయమని కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని సివిలియన్ ప్రాంతాలను జీహెచ్‌ఎంసీలో విలీనం చేసయడం ఆ ప్రాంత ప్రజల చిర కాల వాంఛ అన్నారు. ఈ సమస్యపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలుమార్లు అటు కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌కి ఇటు ప్రధాన మంత్రి మోడీ దృష్టికి తీసుకెళ్లారన్నారు. స్వయంగా తనే ప్రధానమంత్రిని ప్రత్యక్షంగా కలిసి సమస్యను ఆయనకు విన్నవించారన్నారు. రక్షణ శాఖ ప్రధానమంత్రి సానుకూలంగా స్పందించి, కంటోన్మెంట్ బోర్డులని రద్దుచేసి స్థానిక పురపాలక సంఘాల్లో విలీనం చేయాలని శనివారం నిర్ణయించారన్నారు. బ్రిటిష్ కాలం నాటి చట్టాలను ఇప్పటికైనా తొలగించి, కంటోన్మెంట్ బోర్డును రద్దుచేసి పురపాలక సంఘాల్లో కలపటం హర్షణీయమన్నారు. దీనికి విశేషంగా కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తలుచుకుంటే సాధించలేనిది ఏది లేదని నిరూపించారన్నారు.

సమస్యలు పరిష్కరించాలని కోలన్‌ను కలిసిన కాలనీ వాసులు



నవతెలంగాణ-దుండిగల్
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 12 డివిజన్ బాలాజీ హిల్స్‌కు చెందిన కాలనీవాసులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డిని కలిసి తమ కాలనీలో ఉన్న సమస్యల గురించి వివరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ బాలాజీ హిల్స్ కాలనీలో ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. అధికారులతో మాట్లాడి ఎటువంటి సమస్యనైనా తక్షణమే పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఆయనను శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాలనీలోని పెద్దలు కార్యకర్తలు పాల్గొన్నారు.

కోలన్ శ్రీనివాస్ రెడ్డిని కలిసిన దేవాలయాల కమిటీ సభ్యులు...

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ రాజీవ్ గృహకల్పలోని నల్ల పోచమ్మ, శివాలయం కమిటీ మెంబర్స్ ఆలయ ధర్మకర్త, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని ఆదివారం కలిశారు. ప్రతి సంవత్సరంలాగ బోనాల పండుగ మహెూత్సవం నిర్వహించడం పై మాట్లాడారు. ఈ సందర్భంగా కొలన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి దయతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని అమ్మవారి దయ ఉంటే బాధలన్నీ తొలగి అన్ని సమకూరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రెసిడెంట్ -పితాని శ్రీనివాసరావు, వైస్-ప్రెసిడెంట్ లక్ష్మణ్, జనరల్ సెక్రెటరీ - కుమార్ రెడ్డి జాయింట్ సెక్రెటరీ -వరికుప్పల దశరథ్, ట్రెజరర్- వెంకటేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ- వివి రమణ, కమిటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం



- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్
ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా... ప్రజా సేవలో ఉంటూ.. ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నామని కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యేని కలిసి పలు వినతులు, ఆహ్వానాలు అందజేశారు. సమస్యలపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే పెండింగ్ పనులను పూర్తి చేసుకోవడంతో పాటు నూతన పనులకు శంకుస్థాపన చేశానని తెలిపారు.

'వి అస్థెటిక్స్ క్లినిక్స్' ను ప్రారంభించిన ఎమ్మెల్యే..

జీడిమెట్ల132 డివిజన్ పేట్ బషీరాబాద్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన 'వి అస్థిటిక్స్ క్లినిక్' ను ఆదివారం ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్, డాక్టర్ రామస్వామితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలను అందిస్తూ ఈ హాస్పిటల్ దినదినాభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, బీఆర్ఎస్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యువత అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు అనిల్, పెద్ది మల్లేశం, కుంట సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులను చేపట్టాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతి పత్రం..

దుండిగల్ :సీసీరోడ్డు పనులు చేపట్టాలని రాజీవ్ గాంధీ నగర్ కాలనీవాసులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. కుత్బుల్లాపూర్ కొంపల్లిలోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ కార్పొరేటర్ పెద్దిరెడ్డి సుజాత ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ నగర్ కాలనీవాసులు ఆదివారం ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్‌ని కలిసి మోడ్రన్ టాయిలెట్‌ల నుంచి సాయిబాబా దేవాలయం వరకు సీసీ రోడ్డు, అంగన్వాడి సెంటర్ నందు అదనపు తరగతి గది, క్రీడా ప్రాంగణం ఏర్పాటుకై స్థలాన్ని కేటాయించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.

దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కేపీ. వివేకానంద సీసీ రోడ్డుతో పాటు అంగన్వాడి సెంటర్లో అదనపు గది, క్రీడా ప్రాంగణం ఏర్పాటు పనులను అతి త్వరలోనే చేపడుతానని తెలియజేశారు.



సింధూ రావ్ బొటిక్" ను ప్రారంభించిన ఎమ్మెల్యే..

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధి జయభేరి పార్క్ అయాతి కాలేజ్ సమీపంలో సింధు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "సింధూర మ్యాచింగ్ సెంటర్ బొటిక్"ను ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ కుత్బుల్లాపూర్ మండల మాజీ ఎంపీపీ సన్న కవితా శ్రీశైలం యాదవ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, జీహెచ్‌ఎంసీ డివిజన్ల అధ్యక్షులు రుద్రా అశోక్, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మగ్దుమ్ నగర్‌లో సూచిక బోర్డు ఏర్పాటు



- ప్రారంభించిన యూత్ నాయకులు కొలుకుల జైహింద్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట
జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మగ్దుంనగర్‌లో ఏర్పాటు చేసిన రోడ్డు సూచిక బోర్డులను ఆదివారం డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ ఆదేశాల మేరకు బి.ఆర్.ఎస్ యువజన నాయకులు కొలుకుల జైహింద్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూచిక బోర్డుల ను ఏర్పాటు చేయడం వలన ప్రతి ఒక్కరికి అడ్రస్ తెలుసుకోవడం సులభతరం అవుతుందన్నారు. ముఖ్యంగా అంబులెన్స్ లాంటి ఎమర్జెన్సీ సర్వీసులకే కాకుండా పోస్టల్ డిపార్ట్మెంట్ తదితర సర్వీసులకు సైతం చిరునామా వెతకడం చాలా సులభంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మగ్దుంనగర్ కమిటీ అధ్యక్షులు నిడిగొండ లక్ష్మణ్, మాజీ వార్డ్ మెంబర్.మహమూద్, స్థానిక నాయకులు మాదాసు శంకర్, రాయి రాజేష్, వినోద్ కుమార్, సత్య రాజు, సత్తిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని మేయర్‌కు వినతి



నవతెలంగాణ-దుండిగల్
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిని, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డిని ప్రగతి నగర్ 4వ డివిజన్ నాయకులు, ఆయా కాలనీ వాసులు కలిశారు. ఈ సందర్భంగా వారి డివిజన్ పరిధిలో పెండింగ్ పనులు పలు సమస్యల పరిష్కారానికి కృషి చేయగలరని ప్రజాస్వామ్య వాదుల ఐక్య వేదిక సభ్యులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ సానుకూలంగా స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ నాయకులు సురేంద్ర కుమార్ యాదవ్, ఓంకార్, చంద్ర మోహన్ రెడ్డి, శ్రీనివాస్, నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



నవతెలంగాణ-కూకట్‌పల్లి
ద్విచక్ర వాహనాన్ని కారు ఢీ కొట్టిన ఘటనలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. కూకట్‌పల్లి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కూకట్‌పల్లికి చెందిన నాగప్ప (70) తమ ఇంటి పక్కన నివాసం ఉండే మహిళ లక్ష్మిలు కలిసి ఐడిఎల్ చెరువు సమీపంలోని రంగనాథ స్వామి ఆలయానికి వెళ్తుండగా, కూకట్ పల్లిలోని మిలటరీ రాజన్న హెూటల్ వద్ద క్రేట కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో, నాగప్ప, లక్ష్మీలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే సమీపంలోని ఆమోర్ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి వైద్యులు పరిశీలించగా నాగప్ప మృతి చెందినట్లుగా వైద్యులు ధ్రువీకరించారు. ఆస్పత్రిలో లక్ష్మి చికిత్స పొందుతున్నదని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-కూకట్‌పల్లి
మూసాపేట్ డివిజన్ అవంతి నగర్ తోటలోని షిర్డీ సాయిబాబా దేవాలయంలో 7వ వార్షికోత్సవం సందర్భంగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్, కూకట్‌పల్లి కార్పోరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ సి.హెచ్ సత్యనారాయణ సాయినాథుని దర్శించుకున్నారు. కాలనీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, ఉదయ్, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా : కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

నవతెలంగాణ-అంబర్‌పేట
సికింద్రాబాద్ నియోజకవర్గంలో బీజేపీ గెలవడంలో అంబర్‌పేట నియోజకవర్గం కీలక పాత్రను పోషించిందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. అనంతరం బీజేపీ నగర కార్యాలయంలో జరిగిన అంబర్‌పేట అసెంబ్లీ నియోజకవర్గ సమావేశానికి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ అంబర్‌పేట అసెంబ్లీ మరింత అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అదేవిధంగా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎస్. గౌతమ్ రావు మాట్లాడుతూ బీజేపీని మరింత పటిష్టం చెయ్యాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సి కృష్ణ యాదవ్, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధమాల ఆనంద్ గౌడ్, వీరెల్లి చంద్రశేఖర్, అజయ్ కుమార్, శ్యామ్ రాజ్, రమేష్ యాదవ్, నంద కిషోర్, కార్పోరేటర్లు అమృత, ఉమా రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నిల్వగా చెత్త కుప్పలు..



నవతెలంగాణ-కోత్తపేట్

గత కొన్ని రోజులుగా న్యూ మారుతి నగర్ రోడ్ నెంబర్ 12 సత్యా నగర్ దారిలో ఒక అపార్ట్‌మెంట్ పక్కన గత కొన్ని రోజులుగా చెత్త కుప్ప నిల్వ ఉంటుంది. దీని ద్వారా వర్షం వచ్చినప్పుడు రోడ్డుపైకి చెత్త వచ్చి ఇబ్బందిగా మారుతుంది. సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. దీనిని వెంటనే శుభ్రపరుచగలరని కాలనీ వాసులు కోరుతున్నారు.

షూటింగ్‌లో డాక్టర్ వంశీధర్‌కు గోల్డ్ మెడల్



నవతెలంగాణ-బంజారాహిల్స్

రాష్ట్ర షూటింగ్ చాంపియన్‌షిప్‌లో డాక్టర్ వంశీధర్ నాలి హ్యాట్రిక్ గోల్డ్ మెడల్ సాధించారు. హైదరాబాద్‌లోని శాట్స్ రేంజ్‌లో నిర్వహించిన ఈ పోటీల్లో రాష్ట్రంలోని అగ్రసేణి షూటర్లు పాల్గొన్నారు. 10 మీటర్ల రైఫిల్ మాస్టర్మెన్ ఇండివిడ్యూవల్ విభాగంలో 380/400 స్కోర్ చేసి వంశీధర్ గెలుపొంది గోల్డ్ మెడల్ సాధించారు. ఇది అతనికి వరుసగా మూడో గోల్డ్ మెడల్, ఈ సందర్భంగా నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి మాజీ డీజీపీ అంజనీకుమార్, తెలంగాణ రైఫిల్ అసోసియేషన్ అధ్యక్షులు అమిత్సంఘీ కార్యదర్శి జె.కిరణ్ హాజరై గోల్డ్ మెడల్ అందజేశారు. అనంతరం వంశీధర్ మాట్లాడుతూ నిరంతర సాధన, కుటుంబం,కోచ్‌ల సహాయంతో ఈవిజయాన్ని సాధించానన్నారు. కాగా డాక్టర్ వంశీధర్ బీజేపీ తెలంగాణ కిసాన్‌మోర్చా రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యుడిగా కొనసాగుతున్నారు.

కార్యకర్త మృతి పట్ల ఎమ్మెల్యే దిగ్భ్రాంతి



నవతెలంగాణ-ఓయూ

తార్నాక డివిజన్‌కు చెందిన బీ.ఆర్.ఎస్. పార్టీ మహిళా నాయకురాలు మాధురి అలియాస్ పప్పీ మతి పట్ల సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్ తన దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. పార్టీ కై నిబద్ధతతో పనిచేసే ఆమె తన వ్యక్తిగత సమస్యలతో ఆత్మహత్యకు పాల్పడడం శోచనీయమని అన్నారు. ఆదివారం గాంధీ మార్చురీలో మాధురి మృతదేహాన్ని పద్మారావు గౌడ్ సందర్శించి ఆమె కుటుంబసభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలను ధైర్యంగా ఎదుర్కోకుండా ఆత్మ హత్యకు పాల్పడడం సరికాదన్నారు. దివంగత మాధురి తమ పార్టీ కోసం శ్రమించారని, ఆమె కుటుంబసభ్యులను ఆదుకుంటామన్నారు. సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలోని తమ పార్టీ కార్యకర్తలు తమ కుటుంబ సభ్యు లేనని వారి కష్ట సుఖాల్లో తాము తోడుగా ఉంటామని తెలిపారు.

బాధిత కుటుంబానికి డిప్యూటీ మేయర్ పరామర్శ

జీహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి దంపతుల అనుచరురాలు మాధురి అనే మహిళా కన్నుమూసింది. ఈ మేరకు తార్నాక డివిజన్‌లోని సాయి నగర్ కాలనీలో వారి నివాసానికి డిప్యూటీ మేయర్ వెళ్లి మృతురాలి భౌతికకాయానికి నివాళ్లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. చిత్తశుద్ధి కలిగిన కార్యకర్తగా ప్రతీ కార్యక్రమం లో ఎంతో చురుగ్గా పాల్గొనేది అని, ఆత్మీయ అనుచరు రాలిగా మాధురితో ఉన్న బంధాన్ని గుర్తు చేసుకున్నారు.



జాతీయ గణాంక దినోత్సవ వేడుకలు



- జిల్లా గణాంక దర్శిని-2023 పుస్తకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

నవతెలంగాణ-సిటీ బ్యూరో

జాతీయ గణాంక దినోత్సవము-2024 వేడుకలు కలెక్టరేట్‌లోని ముఖ్య ప్రణాళికాధికారి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. 18వ జాతీయ గణాంక దినోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ముఖ్య అతిథిగా హాజరై జిల్లా గణాంక దర్శిని-2023 పుస్తకాన్ని ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం 18వ జాతీయ గణాంక దినోత్సవానికి "నిర్ణయాల కోసం సమాచార వినియోగం" నేపథ్యం ఇవ్వడం వల్ల మన దేశ సాంఘిక-ఆర్థిక ప్రణాళిక, అభివృద్ధికి విధాన రూపకల్పనలో గణాంకాల పాత్ర, ప్రాముఖ్యతపై ప్రజల్లో, ముఖ్యంగా యువతరంలో అవగాహన కల్పించడం గణాంకాల దినోత్సవాన్ని జరుపుకోవడం ప్రధాన లక్ష్యమన్నారు. ఆ దిశగా ఈ శాఖలో ప్రచురణకి ప్రత్యేక శ్రద్ధ వహించి కృషి చేసిన ప్రతి ఒక్క గణాంక అధికారికి, సమాచారాన్ని సకాలం లో అందించిన జిల్లా అధికారులందరికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్య ప్రణాళిక అధికారి డాక్టర్ ఎన్. సురేందర్ మాట్లా డుతూ 18వ జాతీయ గణాంక దినోత్సవం ప్రాము ఖ్యాన్ని వివరిస్తూ 2024లో సుస్థిర అభివృద్ధి సూచీలను సాధించే క్రమంలో దేశం ఆర్థిక స్వావలం బన సాధించడానికి ప్రభుత్వాలు అనుసరిస్తున్న వివిధ ఆర్థిక, విధాన పరమైన నిర్ణయాలకు, సంక్షేమ పథకాల అమలుకు ప్రస్తుత గణాంకాల అవసరాలు వాటి సేకరణ విశ్లేషణ ఆవిష్కరణలను ప్రతిబిం బించే అంకితమైన ఇతివృత్తంతో ఈ వేడుక ప్రత్యేక ప్రాముఖ్యతను సంతరించుకున్నదని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించిన 'జిల్లా గణాంక దర్శిని-2023' పుస్తకంలో జనాభా, వాతావరణం, ఆరోగ్యం, కుటుం బ సంక్షేమం విద్య, రవాణా, కమ్యూనికేషన్, బ్యాంకిం గ్, ప్రజా ఆర్థిక వ్యవస్థ, సామాజిక భద్రత మొదలగు అంశాల సంపుటి విద్యావేత్తలకు, పరిశోధకులకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, ప్రతి ఒక్కరికీ ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో స్టాటిస్టికల్ ఆఫీసర్ రెడ్డప్ప, డీవైఎస్‌వోలు ఉమామహేశ్వరి, ఆనంద్ కుమార్, మనోహర్, ప్రమీలరాణి, సూపరిండెంట్ మాధవి, ప్రణాళిక కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఓయూలో ఘనంగా సాయిచంద్ ప్రథమ వర్ధంతి



నవతెలంగాణ-సిటీబ్యూరో

కవి, గాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు సాయిచంద్ ప్రథమ వర్ధంతి సభ ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ఆల్ మాల స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఓయూ అధ్యక్షులు నామ సైదులు అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంచాల లింగస్వామి , గాజుల ప్రభాకర్ పాల్గొని మాట్లాడారు.

"త్యాగాల తెలంగాణ గడ్డమీద సాహిత్యానికి పాటకి ఆటకి గజ్జకి ప్రాణం ఉన్నదని తెలంగాణ కళాకారుడు సాయి చందు మరోసారి నిరూపించాడు. తన రాజకీయ ప్రస్థానం అరుణోదయ సంస్థ నుండి మొదలై తెలంగాణ సాంస్కృతిక సంస్థతో చివరి మజిలీ వరకు నడిచినా ఎక్కడ కూడా తన ప్రగతిశీల భావజాలాన్ని అంబేద్కర్ భావజాలాన్ని వదిలిపెట్టలేదు. సాక్షాత్తు ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు చివరికి రాష్ట్ర అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్న వేదికల మీద కూడా సాయి చంద్ తన గళాన్ని వినిపించాడు.నిన్ను నన్ను కన్న తల్లి భారతమ్మ ఒక్కటే నీకు నాకు మధ్య ఈ కులం గోడలు ఏందిరా అని చాలా వేదికల మీద మనువాదాన్ని తన గొంతుతో ప్రశ్నించాడు. అంబేద్కర్ లేనిదే రాజ్యాంగం లేదు రాజ్యాంగం లేనిదే మనకు హక్కులు లేవు అని ప్రతి వేదిక మీద అనర్గళంగా మాట్లాడిన సందర్భాలు ఉన్నాయి. లక్షల మంది జనాన్ని కూడా తన ఆటతో మాటతో గంటల తరబడి కట్టిపడేసే నైజం సాయి చందుది. తనకు తన కుటుంబానికి ఎలాంటి రాజకీయ వారసత్వం లేకుండా వచ్చి మొక్కవోని ధైర్యంతో తెలంగాణ రాష్ట్రమంతా తిరిగి కళాకారులను కూడగట్టి ప్రజలను చైతన్యవంతం చేసి స్వరాష్ట్ర సాధనలో కీచిన్న వయసులోనే ఆనాటి ప్రభుత్వంలో గిడ్డంగుల శాఖకు చైర్మెన్‌గా వ్యవహరిస్తూనే గుండెపోటుతో సాయిచంద్ మరణించారు. అప్పుడే సంవత్సరం గడిచిపోయింది. ఆయన విగ్రహాన్ని ట్యాంక్ బండ్ మీద ఏర్పాటు చేయాలి. సాయి చంద్ ఆశయాలను కొనసాగించడం అంటే ప్రజలకు అండగా నిలబడడమే' అని అన్నారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో తెలంగాణ సామాజిక పొలిటికల్ జాక్ ప్రెసిడెంట్ వలిగొండ నరసింహ,రాహుల్, ఏఐఎస్ఎఫ్ నాయకులు క్రాంతి, బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకులు, జంగయ్య, పవన్ దేవన్స్,పార్థు కళ్యాణ్,సతీష్,నగేష్, శివ వివిధ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి



- కురుమ రాజ్యాధికార పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మిరియాల నవీన్

నవతెలంగాణ-ఓయూ

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, అట్టడుగు వర్గాల గొంతుక గొర్ల కాపరుల సమాజానికి చెందిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని కురుమ రాజ్యాధికార పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మిరియాల నవీన్ కురుమ డిమండ్ చేశారు.ఆదివారం మిరియాల నవీన్ కురుమ ఓయూ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. రాష్ట్రంలో 40 లక్షల జనాభా ఉన్న గొల్లకురుమలకు మంత్రివర్గ విస్తరణలో సముచిత స్థానం కల్పించాలన్నారు. నీతికి, నిజాయితీకి మారుపేరైనా కురుమలు అంతే నిబద్ధతతో పనిచేస్తారన్నారు. శాసనసభ ఎన్నికల్లో ఆలేరు నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీతో గెలిచిన బీర్ల ఐలన్నకు రాబోయే మంత్రివర్గ విస్తరణలో స్థానం కల్పించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఇద్దరు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన మంత్రులు ఉన్నారని.. నల్గొండ జిల్లాలో ఉన్న ఏకైక బీసీ ఎమ్మెల్యే ఐలయ్య కు మంత్రి పదవిని ఇచ్చి బహుజన సమాజానికి న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు. లేని పక్షం లో రాబోయే రోజుల్లో మా బహుజనుల సత్తా ఓటు అనే ఆయుధంతో చూపిస్తాం అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఓయూ కురుమ విద్యార్థి సంఘం నాయకులు డా కంకల ఎలెందర్ కురుమ, గొరిగే మల్లేష్ కురుమ, జేఏసీ నాయకులు పర్వతాలు కురుమ, గురునాథ్ కురుమ, కేఆర్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శులు సతీశ్ , మన్మోహన్, భాను చంద ర్ , కేమిడి ఉపేందర్ కల్లే మల్లేష్ కురుమ, తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగుల ప్రశ్నలకు జవాబేది..?

- బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు



నవతెలంగాణ-ఓయూ

నిరుద్యోగుల ప్రశ్నలకు జవాబేదనిబీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు ప్రశ్నించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ నిరుద్యోగుల డిమాండ్ల కోసం గత ఏడు రోజుల నుంచి గాంధీ ఆస్పత్రిలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న మోతీలాల్ ఆరోగ్య పరిస్థితి రోజురోజుకు విషమిస్తోందన్నారు. జీవన్‌రెడ్డి అలిగితే రాయబారానికి మంత్రులు పంపిస్తావు.. పోచారంని చేర్చుకోవడానికి నీవే స్వయంగా వెళ్తావు... నిరుద్యోగ గిరిజనుడైననా మోతిలాల్ దీక్ష చేస్తుంటే రేవంత్ రెడ్డి దురహంకారం చాలా స్పష్టంగా కనిపిస్తున్నదని బాలు దుయ్యబట్టారు. మోతీలాల్ ప్రాణానికి ఏమైనా అయితే రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. అతనికి మెరుగైన వైద్య సదుపాయం కల్పించాలని కోరారు. నిరుద్యోగుల ఆశల పునాదుల మీద అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేడు వారిని సమాధి చేస్తున్నదని మండిపడ్డారు. గ్రూప్ 1 ప్రిలిమ్స్ 1: 100కు సెలెక్ట్ చేయాలని అలాగే గ్రూప్ 2,3లలో పోస్టుల సంఖ్యను రూ. 2000 నుంచి రూ. 3000 వరకు పెంచాలని, జీవో 46 సమస్యలు వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీకి అల్టిమేటం జారీ చేశారు. జాబ్ క్యాలెండర్ ఇవ్వడంతో పాటు ప్రతి పరీక్షకు మధ్యన రెండు నెలల సమయం ఇవ్వాలని, రాష్ట్రంలో ప్రతి ఏటా ఏర్పడుతున్న ఖాళీలను సకాలంలో గుర్తించి, తదనుగుణంగా నోటిఫికేషన్లు విడుదల చేసే విధంగా ప్రత్యేక అధికారిని కూడా నియమించాలని కోరారు. ఏది ఏమైనా నిరుద్యోగుల న్యాయమైన డిమాండ్ల కోసం బీఆర్ఎస్వీ ఎప్పుడూ మద్దతుగా ఉంటుందని అదే క్రమం లో రాష్ట్రంలో అన్ని చోట్ల ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి నిరుద్యోగుల డిమాండ్లని నెరవేర్చేలా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో కచ్చితంగా భవిష్యత్తు పరిణామాలకు బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
26
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
శుక్రవారం | జూన్ 14, 2024 | www.navatelangana.com

మనకీ బాత్ ఏర్పాటు చేసిన సామ రంగారెడ్డి



నవతెలంగాణ - హస్తినాపురం

మన్ కి బాత్ కార్యక్రమం పునఃప్రారంభమైన సందర్భంగా హస్తినాపురం డివిజన్ పరిధి లోని శ్రీరమణ కాలనీ పోలింగ్ బూత్ నెంబర్ 401లో రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో టీ.వీ ద్వారా ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు పాల్గొని ప్రసంగించారు. దేశ వ్యాప్తంగా ఉన్న ఆదివాసుల స్థితి గతుల గురించి చర్చిస్తూ వారి వృత్తి నైపుణ్యాల ప్రాముఖ్యతను, మరియు పర్యావరణ పరిరక్షణ కొరకు చేయాల్సిన పద్ధతుల గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు ఎరుకల మల్లేష్ గౌడ్, రాజేంద్ర ప్రసాద్, రాజు గౌడ్, వెంకటేష్ గౌడ్, ప్రకాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్యాలటివ్ కేర్ తెలంగాణా చాప్టర్ ప్రారంభం..



నవతెలంగాణ-బంజారాహిల్స్

మరణానికి చేరువగా ఉన్న క్యాన్సర్ రోగులకు ప్రశాంతమైన, గౌరవనీయమైన జీవనాన్ని అందించడానికి దోహదపడేది ప్యాలటివ్ కేర్ వైద్య విభాగం. స్వాంతనతో కూడిన మరణాన్ని పొందే హక్కు ప్రతి రోగికి ఉంటుందన్న నినాదంతో ఈ ప్యాలటివ్ కేర్ వైద్య విభాగానికి చెందిన వైద్య నిపుణులు పని చేస్తుంటారు. ఇలాంటి సేవలు అందిస్తున్న తెలంగాణలోని వైద్య నిపుణులందరూ ఏకమై ఇండియన్ అకాడమీ ఆఫ్ ప్యాలటివ్ కేర్ తెలంగాణ చాప్టర్ ను ప్రారంభించారు.

హైదరాబాద్‌లోని రెడిసన్ బ్లూ హోటల్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ప్యాలటివ్ వైద్య విభాగంలో తీవ్రంగా కషి చేస్తున్న స్పర్ష్ హోస్పైస్, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చి ఇన్సిస్టిట్యూట్, ఎంఎంజే క్యాన్సర్ హాస్పిటల్ లు కలసి పెయిన్ రిలీఫ్ అండ్ ప్యాలటివ్ కేర్ సొసైటీ తో సంయుక్తంగా ఇండియన్ అకాడమీ ఆఫ్ ప్యాలటివ్ కేర్ తెలంగాణా చాప్టర్ ను ఏర్పాటు చేశారు. చాప్టర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బీఐఏసీహెచ్ అండ్ ఆర్ఐ సీఈఓ డా. కె కృష్ణయ్య, బీఐఏసీహెచ్ డైరెక్టర్, ఎం యన్ జె ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు,రీజనల్ క్యాన్సర్ సెంటర్,హైదరాబాదు డా.బి వి మంజుల,సెక్రటరీ, పెయిన్ రిలీఫ్ ప్యాలటివ్ కేర్ సొసైటీ,డా.యం సుబ్రహమణ్యం, దీర్ఘకాలిక ట్రస్టీ, స్పర్ష్ హోస్పైస్ డా.శ్రీకళ నంబియార్,సంయుక్త కార్యదర్శి, పెయిన్ రిలీఫ్, ప్యాలటివ్ కేర్ సొసైటీ, హైదరాబాదు వీరితో పాటూ డా. తేజ్ లోహిత్ రెడ్డి,ఐఏఎస్, ఎక్జిక్యూటివ్ డైరెక్టర్, ఫుట్ వేర్ డిజైన్ అండ్ డెవలెప్మెంట్ ఇన్సిస్టిట్యూట్, మినిస్ట్రీ ఆఫ్ కామర్స్ వారు విశిష్ట అతిథిగా పాల్గొన్నారు.

కార్యక్రమంలో ముందుగా డా.తేజ్ లోహిత్ రెడ్డి,ఐఏఎస్, ఎక్జిక్యూటివ్ డైరెక్టర్, ఫుట్ వేర్ డిజైన్ అండ్ డెవలెప్మెంట్ ఇన్సిస్టిట్యూట్, మినిస్ట్రీ ఆఫ్ కామర్స్ వారు తెలంగాణా చాప్టర్ ఆఫ్ ఇండియన్ అకాడమీ ఆప్ ప్యాలటివ్ కేర్ లోగోను ఆవిష్కరించారు.తర్వాత డా. ప్రణీత్ సువ్వారి, కన్సల్టెంట్ ఇన్చార్జి, పెయిన్ మరియు ప్యాలటివ్ కేర్ విభాగం, (బీఐఏసీహెచ్ అండ్ ఆర్ఏ),సెంట్రల్ కౌన్సిల్ మెంబర్, సౌత్ జోన్, ఇండియన్ అకాడమీ ఆఫ్ ప్యాలటివ్ కేర్ వారు అకాడమీ ముఖ్య ఉద్దేశ్యాలు, లక్ష్యాలు, భవిష్యత్తు కార్యాచరణ ను సభికులకు వివరించారు.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు ప్రసంగిస్తూ ప్యాలటివ్ కేర్ వైద్య సేవలు ఎంత ప్రాముఖ్యత కలిగినవో తెలంగాణా ప్రజలు, వైద్యులకు తెలియజేయడమే ప్రధాన ఉద్దేశంతో తెలంగాణా చాప్టర్ ను ప్రారంభించామని వివరించారు. అంతే గాకుండా మరణానికి చేరువగా ఉన్న రోగులకు అవసరమైన మందులను ఎటువంటి ఆటంకం లేకుండా అందించగలగడమే కాకుండా వాటిని తక్కువ ధరలలోనే అందించగలగడం చాప్టర్ లక్ష్యాలన్నారు. ముఖ్యంగా జిల్లాలలో ఉంటే ఇలాంటి రోగులకు ప్రభుత్వ సహకారంతో సేవలు అందేలా చూడాలని కూడా చాప్టర్ కషి చేస్తుందని ప్రకటించారు. కార్యక్రమంలో చివరగా భార్గవి రాజీవ్‌లు తమ తమ కుటుంబ సభ్యులకు ప్యాలటివ్ కేర్ చికిత్స పొందడంలో ఎదురైన అనుభవాలను అందరికీ వివరించారు. తమ కుటుంబ సభ్యులు చివరి దశలో ఎదుర్కొన్న ఇబ్బందులు దగ్గరి నుండి పరిశీలించిన తమకు ప్యాలటివ్ కేర్ వైద్యం ప్రాముఖ్యత అర్ధమైందని అయితే ఈ సేవలు మరింత విస్తతంగా అందించగలగాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. అంతకు ముందు జరిగిన సమావేశంలో నూతనంగా స్థాపించిన ఇండియన్ అకాడమీ ఆఫ్ ప్యాలటివ్ కేర్ తెలంగాణా చాప్టర్ గవర్నింగ్ బాడీ ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికలో డా. గాయత్రి పాలట్, హెచ్ఓడీ, ప్రొఫెసర్, పైయిన్, ప్యాలటివ్ కేర్, ఎంఎన్‌జే క్యాన్సర్ హాస్పిటల్ వారు అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. కార్యదర్శిగా డా. ప్రవీణ్ కుమార్ కె. కన్సల్టెంట్ ప్యాలటివ్ కేర్ వైద్యులు, బీఐఏసీహెచ్ అండ్ ఆర్ఐ, డా. ఆంజనేయులు, డైరెక్టర్, హోం కేర్ సర్వీసేసన్, స్పర్ష్ హోస్పైస్ లు ఎంపికయ్యారు. వీరితో పాటూ గవర్నింగ్ బాడీ సభ్యులుగా డా బివిమంజుల, ప్యాలటివ్ కేర్ వైద్య నిపుణులు, కుముదిని దేవి ప్యాలటివ్ కేర్ కేంద్రం –మిస్ ప్రియ, వాలంటీర్ – డా. ప్రణీత్, ప్యాలటివ్ కేర్ వైద్య నిపుణులు, బీఐఏసీహెచ్0 –ఆర్ఐ డా. శుభ, సైకాలజిస్టు, బీఐఏసీహెచ్ అండ్ ఆర్ఐ మిస్ అనూష, స్టాఫ్ నర్స్, స్పర్ష్ హోస్పైస్ – శ్రీ ఈశ్వర్, సోషల్ వర్కర్, స్పర్ష్ హోస్పైస్ – మిస్ పద్మ నర్సింగ్ ఇన్చార్జి, ప్యాలటివ్ కేర్ యూనిట్, యం యన్ జె క్యాన్సర్ హాస్పిటల్ లు ఎంపికయ్యారు.

సీఎంకు జీహెచ్ఎంసీ మేయర్ కృతజ్ఞతలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

సికింద్రాబాద్ కంటోన్మెంట్ సివిల్ ఏరియాను జీహెచ్ఎంసీ విలీనం చేసే ప్రక్రియను అనతి కాలంలోనే పరిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మేయర్ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు . కంటోన్మెంట్ ఏరియాలో నివసించే ప్రజలు ఎన్నో ఏండ్ల నుండి ఇబ్బందులకు గురై కనీసం మౌలిక వసతులు లేక సమస్యలు ఎదుకొన్నారని అక్కడి ప్రజలు చిరకాల కోరిక నెరవేరిందని గత శతాబ్దం నుండి కంటోన్మెంట్ ప్రాంతాన్ని జీహెచ్ఎంసీలో లీనం చేయాలని ఎన్నో లేఖలు మంత్రులు కేంద్ర ప్రభుత్వానికి విన్నవించారన్నారు. అయినా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదని కేంద్ర ప్రభుత్వం కండ్లు తెరిచి తొందరగా సివిల్ ఏరియాను జీహెచ్ఎంసీలో విలీనం చేయడానికి ముందుకు వచ్చి కేంద్ర రక్షణ శాఖ మంత్రి తీసుకున్న నిర్ణయం అభినందనీయమని దానికి తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కృషి మరువలేనిదన్నారు కంటోన్మెంట్ ప్రజల చిరకాలవంచ నెరవేర్చిన ముఖ్యమంత్రి రక్షణ మంత్రికి హృదయ పూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పేర్కొన్నారు.

విధి విధానాలు కేంద్ర ప్రభుత్వం జారీ చేసినందున జిహెచ్ఎంసి విలీనానికి తొందరగా చర్యలు తీసుకునేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఆమె అన్నారు. ఏది ఏమైనాప్పటికీ కంటోన్మెంట్ ప్రాంత ప్రజలకు ఇప్పటినుండి కనీస వసతులు సౌకర్యాలు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు జిహెచ్ఎంసి తమ వంతు బాధ్యతను నెరవేర్చేందుకు ముందుంటుందని గద్వాల్ విజయలక్ష్మి అన్నారు ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా జిహెచ్ఎంసికి అన్ని విధాల ఆర్థిక సామాజిక అవసరాలను తీర్చేందుకు అధిక ప్రాధాన్యత నివ్వాలని ఆమె తెలంగాణ ప్రభుత్వాన్ని కోరింది.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకాలు



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ బోర్డు ప్రాంతాన్ని జీహెచ్ఎంసీలో విలీనం చేసే ప్రక్రియ ముమరంగా సాగుతుండడంతో ఎమ్మెల్యే శ్రీ గణేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారంకంటోన్మెంట్ మంచి వికాస్ ప్రతినిధులు పీకెట్ లోని అంబేద్కర్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషకం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యకర్తలు నాయకులతో కలిసి ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఆయన మాట్లాడుతూ కంటోన్మెంట్ బోర్డును జీహెచ్ఎంసీలో విలీనం చేసేందుకు చొరవ చూపిన సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు కంటోన్మెంట్ ప్రజల చిరకాల వాంఛ విలీనం అని.. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత అవ్వడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు,కార్యకర్తలు, కంటోన్మెంట్ వికాస్ ప్రతినిధులు ఏబుల్ సంకి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

105 గల్లీవాసుల పాలాభిషేకం

కంటోన్మెంట్ ప్రాంతాన్ని జీహెచ్ఎంసీలో లీనం చేసే ప్రక్రియను వేగవంతం చేసిన గాను ఆదివారం కంటోన్మెంట్ రెండో వార్డు 105 గల్లీ వాసులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎన్నో ఏండ్లుగా ఎదురుచూస్తున్న స్థానికుల కల ఇప్పుడు నెరవేరబోతోందని ఈ సందర్భంగా ఆనందాన్ని వ్యక్తం చేశారు. స్థానిక కాంగ్రెస్ నాయకుడు యాదగిరి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాజు, ముత్తయ్య, రమేష్ ,సుధాకర్, పరశురాం, సిద్ధు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటోన్మెంట్ కేంద్ర ప్రభుత్వ రక్షణ శాఖ ఆధీనంలో ఉండటం వల్ల అభివృద్ధి చెందడం లేదని ముఖ్యంగా ఏళ్ల తరబడి మురికివాడలో ఉన్న ప్రజలకు ప్రభుత్వాలు పట్టాలు ఇవ్వడం లేదని అన్నారు. జీహెచ్ఎంసీలో విలీనం అయితే రాష్ట్ర ప్రభుత్వం మురికివాడల సమస్యలను పరిష్కరించేందుకు అవకాశాలుంటాయని వారు వారి అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.



నిత్య సత్యాలు నీ స్నేహం కథలు



నవతెలంగాణ-కల్చరల్

వాస్తవికత తో ప్రాంతీయత నేపథ్యం లో కథలు చెబితే పాఠకుడికు ఆసక్తి వుంటుందని అట్టి అంశాలతో నీ స్నేహం కోసం సంపుటి లోని కథలు ఉన్నాయని ప్రముఖులు పేర్కొన్నారు. కనకాచారి రాసిన నీ స్నేహం కోసం కథలు నిత్య సత్యాలు అని వారు వివరించారు. రవీంద్ర భారతి లోని సమావేశ మందిరంలో కామన్ డయాస్ , రవ్వలకొండ విశ్వబ్రాహ్మణ వేదిక ఆధ్వర్యంలో భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యం తో తంగెళ్ల పల్లి కనకాచారి రచించిన నీ స్నేహం కోసం సంపుటి ఆవిష్కరణ సభ జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ ఉద్యమ కారుడు రుద్ర శంకర్ సంపుటి ఆవిష్కరించి మాట్లాడారు. సంపుటి లోని ప్రతి కథ మన అనుభవాలు గుర్తు చేస్తాయని అన్నారు ఇందుకు కారణం కనకా చారి జర్నలిస్ట్ గా సమాజాన్ని సూక్ష్మ పరిశీలన చేయటమే అన్నారు. కణకాచారి తన సంపుటి ని లాంఛనం గా ప్రముఖ గాయని రచయిత్రి హైమవతి భీమన్నకు అంకితమిచ్చారు హైమవతి భీమన్న మాట్లాడుతూ చారి రాసిన కథల్లో నిజాయితీ కలిగి ఉన్నాయని వివరించారు. రచయిత్రి శైలజ మిత్ర కవిగా గుర్తింపు పొందిన చారి కథ రాయటానికి అవసరమైన వస్తువు ఎంపిక నడిపే విధానం నేర్చుకొన్నారు అని శైలిలో మెలుకువ చూపాలని విశ్లేషించారు. జర్నలిస్ట్ జయ సూర్య మాట్లాడుతూ సానుకూల దృక్పథం సామాజిక చింతన కథల్లో ద్యోతకం అవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వట్టికోట అల్వార్ స్వామి పురస్కారాలు పలు రంగాల ప్రముఖులకు బహుకరించారు. సాహితీ వేత్త లలిత వాణి, సంస్కృతిక శాఖ సంచాలకుడు డాక్టర్ మామిడి హరికృష్ణ, శిల్పి జీవీఆర్ చారిసంఖ్య శాస్త్రవేత్త దైవజ్ఞ శర్మ తమ శుభాకాంక్షలు తెలిపారు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
సోమవారం | జూలై 01, 2024 | www.navatelangana.com

అమ్మ పేరున మొక్క నాటి పర్యావరణాన్ని రక్షించాలి

నవతెలంగాణ-బంజారా హిల్స్



అమ్మ పేరున మొక్క నాటి పర్యావరణాన్ని రక్షించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఆదివారం బంజారా హిల్స్ లేక్ వ్యూ గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ పోలింగ్ బూత్ కార్యకర్తల ముఖ్య సమావేశం, మన్‌కి బాత్ కార్యక్రమం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ ప్రధాని ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా స్ఫూర్తిదాయకమైన 'ఏక్ పెడ్ మా కే నామ్' సందేశంతో ప్రతి ఒక్కరూ తమ తల్లుల గౌరవార్థం చెట్లను నాటాలని కోరారు. ఇటీవల ప్రపంచవ్యాప్తంగా జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలలో ఉత్సాహంగా పాల్గొన్నందుకు కతజ్ఞతలు తెలిపారు. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శ్రుతి, హైదారాబాద్ జిల్లా నగర అధ్యక్షులు ఎన్,గౌతం రావు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డీసీఎం అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



నవతెలంగాణ-కంటోన్మెంట్

బోయిన్‌పల్లి మార్కెట్‌లో ట్రాలీ డీసీఎం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మాజీ అధ్యక్షుడు దివంగత శంకర్ యాదవ్ సంస్కరణ సభ ఏర్పాటు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మాజీమంత్రి, ఎమ్మెల్యే శ్రీనివాస్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకుముందు ఆయన ప్రతినిధులతో కలిసి శంకర్ యాదవ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిషన్ ఏజెంట్ అసోసియేషన్ అధ్యక్షులు సోమాదేవేందర్, డీసీఎం ట్రాలీ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొని శంకర్ యాదవ్ సేవలను కొనియాడారు. మార్కెట్ కార్మికులకు, హమాలీలకు ఏ సమస్య వచ్చినా శంకర్ యాదవ్ పరిష్కరించే వారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మెన్ దేవేందర్ రెడ్డి, డైరెక్టర్ గిరిధర్, బీఆర్ఎస్ కంటోన్మెంట్ సీనియర్ నాయకులు గజ్జెల నగేష్, శంకర్ యాదవ్ సోదరులు నర్సింగ్ యాదవ్, మహేష్ యాదవ్, ధర్మేం దర్ యాదవ్, స్కైలాబ్ యాదవ్, డీసీఎం అసోసియేషన్ అధ్యక్షుడు మల్లేష్, ప్రధాన కార్యదర్శి నర్సింహ, జనార్దన్, బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

భారత్ గెలుపుతో సంబరాలు

నవతెలంగాణ-కంటోన్మెంట్

క్రికెట్ వరల్డ్ కప్‌లో భారత్ జట్టు గెలుపొందడతో బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ చైర్మెన్ జంపన్న ప్రతాప్ ఆధ్వర్యంలో ఆదివారం బోయిన్‌పల్లి బాపూజీ నగర్ లోని గురుకుల ఆశ్రమ పాఠశాలలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. హాస్టల్ విద్యార్థులకు ప్రతాప్ మిఠాయిలు , స్పోర్ట్స్ డ్రెస్‌లు పంపిణీ చేశారు. ఈ క్రమంలో విద్యార్థులు ఈస్ట్ ఆర్ వెస్ట్ ఇండియా ఈస్ బెస్ట్ అంటూ నినాదాలు చేస్తూ కేరింతలు కొడుతూ ఒకరికి ఒకరు అభినందనలు చెప్పుకున్నారు. ఈ సందర్భంగా జంపన్న ప్రతాప్ మాట్లాడుతూ ఎంతో కష్టపడి టీ20 వరల్డ్ కప్‌ను మరోసారిసొంతం చేసుకున్న టీమిండియా క్రికెట్ జట్టుకు శు భాకాంక్షలు తెలిపారు. రాహుల్ ద్రావిడ్ లాంటి కోచ్ లను, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ లాంటి క్రీడాకారుల తోపాటు, యువ ఆటగాళ్లను ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులకు క్రీడాకారులకు సూచించారు. రాబోయే రోజులలో టీమిండియా క్రికెట్ జట్టు మరిన్ని విజయాలు సాధించాలని ఆశిస్తున్నట్టు చెప్పారు. ఆదేవిధంగా రానున్న ప్యారిస్ ఒలింపిక్ క్రీడలలో భారత క్రీడాకారులు అత్యధిక పతకాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

'బానిసత్వపు చట్టాలను మార్చుకోవాలి'

"ఆన్ న్యూ క్రిమినల్ మేజర్ యాక్ట్స్ డిస్కషన్" అనే అంశంపై నిర్వహించిన వర్క్ షాప్ లో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి

నవతెలంగాణ-హిమాయత్ నగర్



మన దేశంలో బానిసత్వపు చట్టాలు, ఆలోచనలను మార్చుకోవాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. ఫోరం ఫర్ నేషనలిస్టు థింకర్స్ ఆధ్వర్యంలో ఆదివారం నారాయణగూడలోని కేశవ మెమోరియల్ ఎడ్యుకేషన్ సొసైటీలోని సర్దార్ పటేల్ ఆడిటోరియంలో "ఆన్ న్యూ క్రిమినల్ మేజర్ యాక్ట్స్ డిస్కషన్" అనే అంశంపై నిర్వహించిన వర్క్ షాప్ కు కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.అనేక దేశాల్లో స్వాతంత్రం వచ్చిన తర్వాత ఆయా దేశాలకు సంబంధించిన అనేక విషయాల్లో మార్పులు వచ్చాయన్నారు.మన దేశంలో అనేక మార్పులు జరిగినప్పుడు అవి సమాజానికి దేశానికి మంచిదా, కాదా ప్రజలకు ఉపయోగపడు తుందా, లేదా అనేది ఆలోచించాలే తప్ప గుడ్డిగా వ్యతిరేకించే దుర్మార్గపు ఆలోచన దేశంలో కొన సాగుతుందని, ఇది ఎవరికి మంచిది కాదన్నారు. ప్రస్తుతం కొన్ని చట్టాలు చేశామని అది ఎవరిని దృష్టిలో పెట్టుకొనో లేక ఓ మతానికో కాదని, అందరిని పరిగణలోకి తీసుకుని, దేశంలో మార్పు కోసమే చేశామన్నారు.పార్లమెంట్, లోక్ సభల్లో ఇంకా కొన్ని చట్టాల్లో మార్పు చేయవలసి ఉందన్నారు.మనం నేటికి బ్రిటిష్ చట్టాలనే అను సరిస్తున్నామని, ఇంకా వారి చట్టాలనే ఎందుకు కొనసాగించాలని, 75 ఏళ్ల తర్వాత కూడా ఇంకా ఈ బానిసత్వపు ఆలోచనలతోనే మన దేశం కొనసాగాలా అని ఆయన ప్రశ్నించారు.ప్రధాని నరేంద్ర మోదీ కచ్చితంగా దేశానికి మంచి పని చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రపంచ దేశాల్లో అనేక మార్పులు వస్తున్నాయని, అలాంటి మార్పును మనం అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఈ క్రమంలోనే 2020 నుండే మోదీ ప్రభుత్వం చట్టాల మార్పుకు శ్రీకారం చుట్టిందని ఆయన పేర్కొన్నారు.

చెంచులపై జరుగుతున్న దౌర్జన్యాలపై సమగ్ర విచారణ జరిపించాలి

నవతెలంగాణ-ముషీరాబాద్



చెంచుల పై జరుగుతున్న దౌర్జన్యాలపై సమగ్ర విచారణ జరిపించాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. ఆదివాసీ చెంచు యువతి కాట్రాజు ఈశ్వరమ్మ పై అత్యాచారం, చిత్ర హింసలు, భూ కబ్జాకు పాల్పడ్డ ఘటనపై కుల నిర్మూలన పోరాట సమితి ఆధ్వర్యంలో ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రొ. సురేపల్లి సుజాత, సమత సైనిక దళ్ నాయకులు రేంజర్ల రాజేష్, పీఓడబ్ల్యూ సంధ్య, పౌర హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నారాయణ రావు, చైతన్య మహిళ సంఘం శ్రీదేవి, ప్రజా కళా మండలి రాష్ట్ర అధ్య క్షులు జాన్, టీపీఎఫ్ అంబన్న, దళిత బహుజన ఫ్రంట్ శంకర్, హాజర య్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మొల చింతల పల్లి గ్రామం, కొల్లాపూర్ మండలం, నాగర్ కర్నూల్ జిల్లాలో చెంచు యువతి కాట్రాజు ఈశ్వరమ్మ కుటుంబానికి ఉన్న భూమి ని కాజేయాలనే ఉద్దేశ్యం తో ఈశ్వరమ్మను అక్రమంగా బంధించి అత్యాచారం చేసి, మర్మాంగాలపై కారం రుద్ది, డీజిల్ తో కాల్చారు. స్థానికంగా రాజకీయ పలుకుబడి, స్థానిక మంత్రి జూపల్లి అండదండలతో ఈ దుర్మార్గాలకు పాల్పడిన బండి వెంకటేష్ యాదవ్, బండి శివుడు, శివమ్మ, శామ్యూల్, సంధ్యమ్మలు ఈ దుర్మార్గానికి పాల్పడ్డారని తెలిపారు. స్థానిక పోలీసు యంత్రాంగం ఈశ్వర మ్మ వ్యక్తిత్వ హననం చేస్తూ, కేసును నీరుగార్చి పక్కదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వ పెద్దలు ఈశ్వరమ్మ కు న్యాయం చేస్తామ ని చెపుతూనే, అత్యాచారం హింసకు పాల్పడిన శివుడు అనేక మందిని అరెస్ట్ చేయకపోవడం వాళ్లకు చిత్త శుద్ధి లేకపోవడాన్ని తెలియచేస్తుంది అని అన్నారు. ఈ ఘటనలో కేవలం బండి వెంకటేష్ ని మాత్రమే అరెస్ట్ చేసి ప్రభుత్వం చేతులు దులుపుకుంది. బండి శివుడు ఊర్లో తిరుగుతూ బాధితులను సాక్షులను బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. చెంచు లపై జరుగుతున్న దౌర్జన్యాలపై సమగ్ర విచారణ జరిపించాలని లేని పక్షంలో పోరాటం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ సమా వేశంలో సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్, మహిళా సంఘాల జాక్, సమత సైనిక దళ్ తో వివిధ జిల్లాలనుండి వచ్చిన కేఎన్‌పీఎస్ నాయకులు అధ్యక్షులు జయరాజు, ఉపాధ్యక్షులు చంద్రప్ప, నగర్ కర్నూల్ లక్ష్మి నారాయణ తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

మోతిలాల్‌కు ఏం జరిగినా ప్రభుత్వానిదే బాధ్యత

● ప్రొ. డాక్టర్ గాలి వినోద్ కుమార్

నవతెలంగాణ-ఓయూ

నిరుద్యోగులు గొంతెమ్మ కోరికలు ఏమీ కోరడం లేదని గతంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యంగా రేవంత్ రెడ్డి కోదండరామిరెడ్డి అండ్ టీం నిరుద్యోగులకు ఇచ్చిన హామీ మేరకే 30 లక్షల మంది నిరుద్యోగుల తరఫున మోతిలాల్ నాయక్ ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నాడని వెంటనే నిరుద్యోగులకు న్యాయం చేసి రాష్ట్ర ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని దక్షిణ భారత జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. గాంధీ హాస్పటల్‌లో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న



మోతిలాల్ నాయక్ ను ఆదివారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు గ్రూప్ వన్ పోస్టులను 1: 100 చొప్పున ఇంటర్వ్యూలు నిర్వహిం చాలని, గ్రూప్-2 గ్రూప్ 3 పోస్టుల ను పెంచాలని, మెగా డీఎస్సీ నిర్వహించి 25 వేల టీచర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, జీవో 46ను వెంటనే రద్దుచేసి అలాగే డీఎస్సీ నార్మలైజేషన్ చేసి ఇంటర్వ్యూలు నిర్వహించడమే కాకుండా ప్రతి పరీక్షకూ రెండు నెలల చొప్పున గ్యాప్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మోతి లాల్ నాయక్ ఆరోగ్యం క్షీణించక ముందే ప్రభుత్వం వెంటనే స్పందించి వారి దగ్గరికి వెళ్లి దీక్ష విరమింప చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

వ్యాయామ అధ్యాపకుల సెమినార్

నవతెలంగాణ-ఓయు

హబ్సిగూడలోని స్వార్థభారతి సంస్థ కార్యా లయం లో ఆదివారం "మానవత్వాన్ని మేల్కొ ల్పటం, సమగ్ర పరచటం సార్వత్రిక ధర్మం" అనే అంశం పై వ్యాయాయ అధ్యపకులకు సెమినార్ నిర్వహించారు. ఈ సమావేశం ఏకత్వం ద్వారా సామాజిక సామరస్యం సాధించటం కోసం తద్వారా శాంతిని పెంపొందించటం కోసం, ఉత్త మ విలువలను ప్రోత్సహించడానికి నిర్వహించినట్టు నిర్వాహకులు తెలిపారు. ప్రముఖ పారిశ్రా మిక, ఆధ్యా త్మికవేత్త అయిన గీతావధా ని డా. యడ్లపల్లి మోహన్ రావు "సత్యశోధన-శక్తిసాధన" అనే పేరుతో ఆత్మన్యూ నతను, బలహీనతలను తొలగించే పరమసత్యాలను వివరించారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్

సోమవారం | జులై 01, 2024 | www.navatelangana.com

ఏరోనాటికల్ ఇంజినీరింగ్ కళాశాలకు సీఎస్ఐ అవార్డుల పంట



నవతెలంగాణ-దుండిగల్

కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రవేశపెట్టిన 2024 సంవత్సరం సీఎస్ఐ అవార్డ్స్ ను శనివారం లలిత కళాతోరణం లోప్రదానం చేశారు, ఈ ప్రతిష్టాత్మక అవార్డుల్లో బెస్ట్ ప్రిన్సిపల్ అవార్డు దుండిగల్‌లోని ఏరోనాటికల్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డా.ఎల్ వి.నరసింహ ప్రసాద్‌కు వరించింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ని సీఎస్ఐ వారు అవార్డు అందించి ఘనంగా సన్మానించారు, దీంతోపాటు కళాశాల ఫ్యాకల్టీకి మరో మూడు అవార్డులను సొంతం చేసుకుంది. కళాశాలకు చెందిన ఫ్యాకల్టీ డా. జి. రంజిత్ కుమార్ బెస్ట్ రీసర్చ్ అవార్డు అందుకోగా, ఇన్నోవేటివ్ రీసెర్చ్ అవార్డు డా.వై .మోహన రూప, బెస్ట్ సపోర్టింగ్ స్టూడెంట్ బ్రాంచ్ కౌన్సిలర్ అవార్డు డా.జి.సుచరిత రెడ్డి లకు అవార్డులు వరించాయి ,స్టూడెంట్ స్టార్ట్ ప్ అవార్డు బింద్య కి దక్కింది , ఇన్నోవేటివ్ ప్రాజెక్ట్ అవార్డ్స్ లను కార్తీక్, మనీష్ కుమార్, జస్వంత్ సాయి, నిఖిలేశ్వర్ రెడ్డి అందుకున్నారు. తమ కళాశాల ప్రిన్సిపాల్ కు కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా అవార్డు దక్కడం పట్ల కళాశాల యాజమాన్యం వారిని అభినందించారు..

నగరంలో పలు చోట్ల భారీ వర్షం





నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ నగరంలోని పలు చోట్ల ఆదివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. ఖైరతాబాద్, బోరబండ, యూసుఫ్‌గూడ, జూబ్లీహిల్స్, మైత్రీవనం, అమీర్‌పేట, పంజాగుట్ట, కేపీహెచ్‌బీ, కూకట్ పల్లి, హైదర్‌నగర్, నిజాంపేట్, ప్రగతినగర్, సికింద్రాబాద్, బేగంపేట్, బోయిన్‌పల్లి, తిరుమలగిరి, బొల్లారం, రామంతాపూర్, ఉప్పల్, దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్, హయత్ నగర్ తదితర ప్రాంతాల్లో వర్షం పడింది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యా యి. రహదారులపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు కాస్త ఇబ్బంది పడ్డారు. వరద ప్రభావం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో జీహెచ్ఎంసీ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు.







21న ఫస్ట్ ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ కాంపిటీషన్..

నవతెలంగాణ - బంజారా హిల్స్

జులై 21న కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో ఫస్ట్ ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ కాంపిటీషన్ నిర్వహించనున్నామని ప్రముఖ కుంగ్ ఫు మాస్టర్ కన్నన్ గౌడ్ తెలియజేశారు. ఈ మేరకు ప్రముఖ తెలుగు సినీ నటుడు,మార్షల్ ఆర్ట్స్ నిపుణుడు సుమన్, ప్రముఖ నిర్మాత పితాని రామకృష్ణ గౌడ్,పల్లె లక్ష్మణ్ గౌడ్,ప్రవీణ్ గౌడ్, సుమాలు కలిసి ఆదివారం సోమాజిగూడ,ప్రెస్ క్లబ్‌లో కాంపిటీషన్‌కు సంబంధించిన బ్రోచర్‌ను ,కప్పును ఆవిష్కరించారు. అనంతరం సుమన్ మాట్లాడుతూ.. జూలై 21న కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం వేదికగా జరగబోయే ఈ ఫస్ట్ ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ కాంపిటీషన్ లో దాదాపు నాలుగు దేశాల నుండి గర్ల్స్ అండ్ బాయ్స్ పాల్గొంటారని,వివిధ కేటగిరీలలో 5 నుండి 60 సంవత్సరాల వయసు గలవారిని వివిధ కేటగిరీలలో ఎంపిక చేసిన వారికి వారి మాస్టర్లకు వేరువేరుగా ట్రోఫీలు అందజేయబడతాయని తెలిపారు.మార్షల్ ఆర్ట్స్ అనేవి కేవలం రక్షణకు మాత్రమే ఉపయోగించేవి కావు అని మార్షల్ ఆర్ట్స్ వలన మానసిక శరీరక దృఢంగా మారడమే కాకుండా ఆరోగ్యంగా కూడా ఉందాటానికి మహిళలు మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని తద్వారా వారి రక్షణ వారు కల్పించు కోవడం ద్వారా వారి ఆత్మవిశ్వాసం కూడా పెరుగుతుందని వివరించారు.



డ్రగ్స్ తరలిస్తున్న వ్యక్తి అరెస్టు



నవతెలంగాణ-బేగంపేట్

రైలులో గంజాయితో తయారు చేసిన హాషిష్ స్టిక్స్‌ను రవాణా చేస్తున్న వ్యక్తిని ఎక్సైజ్ స్పెషల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వద్ద సినీ ఫక్కీలో చేజ్ చేసి పట్టుకున్నారు. అతని వద్ద నుంచి సుమారు రూ.లక్షన్నర విలువ చేసే హాషీష్ డ్రగ్స్ స్టిక్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. కీసర మండలం రాంపల్లి గామానికి చెందిన రిత్విక్ అనే వ్యక్తి ఉత్తరాఖాండ్‌కు వెళ్లి అక్కడ కొంత కాలం ఉన్నాడు . జల్సాలకు అలవాటు పడిన రిత్విక్ ఈజీ మనీ కోసం గంజాయితో తయారు చేసిన హాషీష్ డ్రగ్స్‌ను విక్రయించి డబ్బులు సంపాదించాలని ప్లాన్ వేశాడు. తన ప్లాన్‌లో భాగంగా తన లగేజీతో పాటు ఉత్తరాఖండ్లో 80 గ్రాముల హాషీష్ డ్రగ్స్ తీసుకున్నాడు. ఉత్తరఖాండ్ నుంచి తిరిగి వస్తూ ముందుగా ఢిల్లీకి వెళ్లి అక్కడ నుంచి రైలు ద్వారా సికింద్రాబాద్‌కు వస్తున్నాడు.అయితే రిత్విక్ రైలులో వస్తూ అతని వెంట హాషీష్ డ్రగ్స్ తీసుకువస్తున్నట్టు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు అతని కోసం ఎక్సైజ్ ఎస్టీఎఫ్ ఇన్‌స్పెక్టర్ ప్రదీప్ రావు టీంతో పాటు సికింద్రాబాద్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్ సిబ్బంది సికింద్రా బాద్ రైల్వే స్టేషన్‌లో మాటు వేశారు. రైలు దిగిన వెంటనే పోలీసులను చూసిన రిత్విక్ భయపడి పారిపోతుండగా, పోలీసులు అతన్ని వెంటడి పట్టుకున్నారు. అతని వద్ద నుంచి సుమారు రూ.లక్షన్నరవిలువ చేసే హాషీష్ డ్రగ్స్ స్టిక్స్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు అతన్ని అరెస్టు చేశారు. డ్రగ్‌ను పట్టుకున్న ఎస్టీఎఫ్ టీమ్‌ను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి అభినందించారు.

మనస్తాపంతో ఇంటి నుంచి వెళ్లిపోయిన గృహిణి

నవతెలంగాణ- జూబ్లీహిల్స్.



బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో భర్తతో గొడవపడి మనస్థాపనతో ముగ్గురు పిల్లలను వదిలి తల్లి వెళ్ళిపోయిన సంఘటన జరిగింది. బోరబండ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం, బోరబండ బాపూజీ నగర్ ఎస్‌పీఆర్ హిల్స్ లో ఎం. శరత్ కుమార్(31) తన భార్య మమత(25)తో నివసిస్తున్నాడు. ఏడు సంవత్సరాల క్రితం పెద్దల సమక్షంలో వివాహం చేసుకున్నారు.వారికి ముగ్గురు పిల్లలు.. 4,2,1 సంవత్సరం కుమారులు ఉన్నారు. మమత తల్లిదండ్రులు కూడా వారి ఇంటికి సమీపంలోనే ఉంటున్నారు. అయితే జూన్ 29వ తేదీన శనివారం ఉదయం 9 గంటలకు కుటుంబమంతా కలిసి జూబ్లీహిల్స్ లోని పెద్దమ్మ గుడికి వెళ్లి 12 గంటలకు తిరిగి ఇంటికి చేరారు. ఆ తరువాత భర్త పని చేసే చోట డబ్బులు రావలసి ఉండగా శంషాబాద్ వెళ్లి తిరిగి నాలుగు గంటలకు ఇంటికి వచ్చాడు. ఆకలిగా ఉందని భార్యను అన్నం పెట్టమని కోరాడు. తన ఆరోగ్యం బాగాలేదని భర్తకు చెప్పింది. దాంతో ఐదు గంటలకు హాస్పటల్ కు వెళ్దామని భర్త చెప్పాడు. అంతలోనే మమత తల్లి ఇంట్లోకి వచ్చి భర్తకు అన్నం పెట్టకుండా పడుకున్నావు ఎందుకని బిడ్డను మందలించింది. తనకు ఆరోగ్యం బాగోలేదని పది రోజులు ఇంటికి వస్తానని చెప్పి తల్లి వెంట మమత వెనకాల వెళ్లింది. అయితే ఒక గంట తరువాత భర్త అత్త ఇంటికి వెళ్లి తన భార్య ఎక్కడ అని అడగగా తన వెంట రాలేదని అత్త అల్లుడుతో చెప్పింది. వెంటనే తన భర్త తన భార్య ఫోన్‌కు కాల్ చేయగా ఎంగేజ్ వచ్చింది. తిరిగి మరలా కాల్ చేయగా ఫోన్ స్విచ్ ఆఫ్ అయింది. పరిసర ప్రాంతాలలో స్నేహితుల వద్ద వెతికినా ఎలాంటి ఆచూకీ లభించలేదు. ఆదివారం పోలసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఎవరికైనా ఆచూకీ తెలిసిన యెడల బోరబండ ఇన్‌స్పెక్టర్ సెల్ నెంబర్ 8712661431, సబ్ ఇన్‌స్పెక్టర్ నెంబర్ 8712661594కు కాల్ చేసి తెలియపరచాలని పోలీసులు కోరుతున్నారు.

సమాజాన్ని మార్చే శక్తులుగా బీసీలు ఎదగాలి

ఢిల్లీ యూనిర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ ఐ.తిరుమలి

నవతెలంగాణ - బంజారాహిల్స్

సమాజాన్ని మార్చే శక్తులుగా బీసీలు ఎదగాలని అదేవిధంగా బానిసలుగా బతకకుండా సోషల్ రెవల్యూషన్ రావాలని ఢిల్లీ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ తిరుమలి అన్నారు. బీసీ టైమ్స్ బీసీ సమాజ్ ఆధ్వర్యంలో ప్రతినెల చివరి ఆదివారం జరిగే బీసీ కుల బాంధవుల ఆత్మీయ సమ్మేళనానికి అతిథిగా హాజరై ఆయన సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలోప్రసంగించారు.



బీసీలలో సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా మార్పు వచ్చినప్పుడే అధికారం మన చేతిలో ఉంటుందని ఏ విధంగా ఇంతవరకు చాలా కులాలు అసెంబ్లీలో అడుగు పెట్టిన సందర్భాన్ని ఆయన గుర్తు చేస్తూ ఇకనైనా సంఘటితంగా అందరూ కలిసిమెలిసి పని చేసినప్పుడే రాజ్యాధికారి సాధ్యమని తిరుమలి అన్నారు. బీసీలకు అధికారం రావాలంటే ఎన్నికల్లో పోటీల్లో నిలవాల్సిందేనని, గెలుపు ఓటములతో సంబంధం లేకుండా సమాజాన్ని మార్చే శక్తిగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బీసీ స్టూడెంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్, బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు, బీసీ సమాజ్ యూత్ ప్రెసిడెంట్ పి. సతీష్ సాగర్, బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం. శ్రీనివాస్ సాగర్తో పాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన కుల సంఘ పెద్దలు మరియు ఉద్యోగ సంఘ బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం అయ్యాక కూడా వైద్యం చేయడం మానలేదు..

సర్జరీ కోసం ఎమర్జెన్సీ కాల్ అందుకున్న వెంటనే ఒక డాక్టర్ హడావుడిగా హాస్పిటల్ కి వచ్చి డ్రెస్ చేంజ్ చేసుకున్నారు. నేరుగా సర్జరీ బ్లాక్ లోకి వెళ్ళారు. అక్కడ వ్యక్తి గోడకు ఆనుకుని డాక్టర్ కోసం వెయిట్ చేస్తున్నాడు. డాక్టరును చూసిన వెంటనే కోపంగా "ఏంటి ఇంత ఆలస్యం..? నా కొడుకు ఇక్కడ ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నాడు. నీకు కొంచెం కూడా బాధ్యత లేదా? ఇదే నీ బిడ్డ అయితే ఇంతే నింపాదిగా వస్తావా?" అని ప్రశ్నించాడు. దానికి డాక్టర్ నిర్లిప్తంగా ఓ నవ్వు నవ్వి " సారీ! నేను హాస్పిటల్లో లేను. బయట ఉన్నాను. ఎమర్జెన్సీ కాల్ అందుకున్న వెంటనే.. సాధ్యమయినంత త్వరగానే వచ్చాను.

మీరు స్థిమిత పడండి.. నేను ఉన్నాను అని ఆ తండ్రికి ధైర్యం చెప్పి ఆపరేషన్ థియేటర్ వైపు .."

ఆ తండ్రి ఇంకా కోపంతో "శాంత పడాలా? నీ కొడుక్కే ఇలా జరిగి ఉంటే.. నువ్వు శాంతంగా ఉండగలవా?"

నేను చెయ్యవలసింది చేయటానికి ప్రయత్నిస్తాను ..అని డాక్టర్ ఆపరేషన్ థియేటర్ లోకి వెళ్లిపోయారు.

డాక్టర్ కొన్ని గంటల తరువాత వచ్చి తండ్రితో " మీ కొడుకు ఇప్పుడు క్షేమం. అని చెప్పి.. , జాగ్రత్తగా చూసుకోండి అని నర్స్‌కి ఆయనతో చెప్పండి." అని.. ఆ తండ్రి నుంచి సమాధానం కోసం ఆగకుండా బయటకు గబగబా వెళ్ళిపోయాడు.

ఆ తండ్రి నర్సుతో ఈ డాక్టర్ ఎందుకు అంత కఠినాత్ముడు. కొన్ని నిముషాలు కూడా ఆగకుండా వెళ్ళిపోయాడు అంటూ కోపంతో అన్నాడు.

నర్స్ కొన్ని నిముషాల తరువాత ... కన్నీళ్ళతో "ఆ డాక్టర్ గారి కొడుకు నిన్ననే ఒక రోడ్ యాక్సిడెంటులో చనిపోయాడు. మేము ఆయనకి ఫోన్ చేసినప్పుడు.. శ్మశానంలో ఉన్నారు. మధ్యలో వచ్చి మీ కొడుక్కి ట్రీట్మెంట్ చేసి, మిగిలిన దహన సంస్కారాలు పూర్తి చెయ్యటానికి మళ్ళీ శ్మశానానికే వెళ్లారు" అని చెప్పింది. ఆయనే డాక్టర్ బీ.సీ.రాయ్. మన భాధ్యతలను మనం సక్రమంగా నిర్వర్తిస్తూ పోవడమే మన కర్తవ్యం అన్న గొప్ప సందేశం డాక్టర్ బీ.సీ.రాయ్ బీవితం.

నేషనల్ డాక్టర్స్ డే

కనిపెంచిన తల్లిదండ్రులు, విద్యాబుద్ధులు నేర్పించే గురువు తర్వాత దేవుడిగా భావించేది వైద్యుడినే. ఇంతటి మహోన్నత స్థానం కలిగిన వైద్యుల సేవలను, అంకితభావాన్ని స్మరించుకోవడానికి ఏటా ఒక రోజంటూ ఉంది. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) ఏటా ఆ రోజున జాతీయ వైద్యుల దినోత్సవంగా నిర్వహిస్తోంది. దేశమంతా గర్వించే వైద్యుడిగా ఎదిగిన భారత రత్న, డాక్టర్ బిధాన్ చంద్రరాయ్ జయంతి, వర్ధంతి అయిన జూలై 1ను 1991వ సంవత్సరం నుంచి 'నేషనల్ డాక్టర్స్ డే'గా ప్రకటించింది. వృత్తిరీత్యా వైద్యుడైన డాక్టర్ బిధాన్ చంద్రరాయ్ పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లోనూ చక్రం తిప్పారు. ఆ రాష్ట్ర రెండో ముఖ్యమంత్రిగా విశేషమైన సేవలందించారు.

బెంగాల్ సీఎంగా..

పాకిస్థాన్ నుంచి బంగ్లాదేశ్ (తూర్పు పాకిస్థాన్) విడిపోయిన కీలక సమయంలో (1948) బెంగాల్ సీఎం పదవిని ఆయన చేపట్టారు. సీఎం పదవికి ఆయన పేరును ఆనాడు కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించింది. 1948 జనవరి 23 నుంచి 1962 జూలై 1 వరకు బెంగాల్ సీఎం పదవిలో బిధాన్ చంద్రరాయ్ కొనసాగారు. 1961 ఫిబ్రవరి 4న ఆయనకు భారతరత్న అవార్డు ప్రకటించారు. ఒక వైపు సీఎంగా ఉంటూనే.. మరోవైపు కోల్‌కతాలోని తన ఆస్పత్రిలోనూ వైద్యసేవలకు ఆయన అంకితమయ్యేవారు. రోజువారీగానే 1962 జూలై 1న (ఆయన పుట్టిన తేదీ కూడా ఇదే) తన ఆస్పత్రిలో వైద్య విధులను ముగించుకొని ఇంటికి వెళ్లిన చంద్రరాయ్ పుస్తకం చదువుతూనే తుదిశ్వాస విడిచారు.

రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో

రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో బెంగాల్‌లో మలేరియా విస్తరిస్తోంది. కానీ క్వినైన్ అందుబాటులో లేదు. బ్రిటీష్ ఆర్మీ కోసం కొనుగోలు చేసిన క్వినైన్ మార్కెట్ నుండి అదృశ్యమైంది. అప్పుడు బిధాన్ రే చాటిమ్ చెట్టు ఆకులతో మాత్రలు తయారు చేయమని చెప్పాడు. ఇది క్వినైన్ లాగా పని చేస్తుంది. మలేరియా రోగులు కోలుకుంటారు. బిధాన్ రాయ్ సలహా మేరకు చాటిమ్ చెట్టు ఆకులతో తయారు చేసిన మలేరియా మాత్రలు తయారు చేయబడ్డాయి. ఈ కొత్త 'క్వినైన్'తో చాలా మంది అనారోగ్యంతో చికిత్స పొందారు.

గాంధీజీ కోరిక మేరకు

1933లో మహాత్మాగాంధీ నిరాహార దీక్షలో ఉన్నప్పుడు.. ఆయన ఆరోగ్యం క్షీణించింది. ఆ సమయంలో మహాత్మా గాంధీ బీసీ రాయ్‌తో మాట్లాడుతూ.. "నేను మీ చికిత్స ఎందుకు తీసుకోవాలి? మీరు నాలుగు వందల మిలియన్ల మంది నా దేశస్థులకు ఉచితంగా చికిత్స చేస్తారా?" అని అడిగారు. అందుకు బీసీ రాయ్ స్పందిస్తూ.. " లేదు గాంధీజీ.. నేను అందరికీ ఉచితంగా చికిత్స చేయలేకపోవచ్చు. కానీ ఇక్కడ నేను మోహన్‌దాస్ కరంచంద్ గాంధీకి చికిత్స చేయడం లేదు.. నా దేశంలోని నాలుగు వందల మిలియన్ల ప్రజలకు ఎవరు ప్రాతినిధ్యం వహిస్తున్నారో ఆయనకు చికిత్స చేయడానికి వచ్చాను" అని చెప్పారు. కలకత్తా మేయర్‌గా ఉన్నప్పుడు బీసీ రాయ్.. ఉచిత విద్య, ఉచిత వైద్య సహాయం, నగరం యొక్క మెరుగైన పౌర సౌకర్యాలను విస్తరించారు. స్వాతంత్ర్యం అనంతరం ఆయనను బెంగాల్ ముఖ్యమంత్రిగా చేయాలని కాంగ్రెస్ భావించింది. కానీ బీసీ రాయ్ ఆ ప్రతిపాదనను తిరస్కరించారు. డాక్టర్‌గా కొనసాగాలనుకున్నారు. పాత్రిక్రేయునిగా ఆయన సేవలు అందించారు. ఆ తర్వాత పెద్దల నిర్ణయంతో.. మనసు మార్చుకుని బెంగాల్ రెండో ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. బీసీ రాయ్ తన చివరి రోజు వరకు వైద్యుడిగా బెంగాల్ ముఖ్యమంత్రిగా పని చేస్తూనే ఉన్నారు. మరణించడానికి ముందే తన కలకత్తా ఇంటిని నర్సింగ్‌హోమ్ నిర్వహణ కోసం విరాళంగా ఇచ్చారు.

రాష్ట్ర అభివృద్ధిపై జ్యోతిబసుతో చర్చలు

రాజకీయంగా ఎన్ని విభేదాలున్నా రాష్ట్ర అభివృద్ధి విషయంలో బీసీ రాయ్ బెంగాల్ లెఫ్ట్ ఫ్రంట్ నేత జ్యోతిబసును ఇంటికి ఆహ్వానించి మరి చర్చించే వారు. ఒక ముఖ్యమంత్రి, ఒక విపక్ష నేత ఎలా ఉండాలో, ఎలా ఉంటే రాష్ట్ర అభివీద్ధి జరుగుతుందో వీరి సుహద్భావ చర్చలు తెలియజేశాయి. ఆ తర్వాత సీపీఐ(ఎం) అగ్రనాయకులు జ్యోతిబసు సుధీర్ఘకాలం పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిగా పని చేశారు.

వైద్యసేవా సంస్థలను నెలకొల్పడంలో కీలకపాత్ర

డాక్టర్ బిధాన్ చంద్రరాయ్ పేరొందిన ఫిజీషియనే కాదు, గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు కూడా. ఆయన కోల్ కతా మెడికల్ కాలేజీలో చదువుకున్నారు. తరువాత సెయింట్ బార్థాలమ్యూ హాస్పిటల్ లో పీజీ మెడిసిన్ కోర్సు చేశారు. అనంతరం రాయల్ కాలేజ్ ఆఫ్ ఫిజీషియన్స్, రాయల్ కాలేజ్ ఆఫ్ సర్జన్స్ లో సభ్యత్వం సాధించారు. తాను చదువుకున్న కోల్ కతా మెడికల్ కాలేజ్ లోనే అధ్యాపకుడిగానూ పని చేశారు. పశ్చిమ బెంగాల్ లో జాధవ్ పూర్ టీబీ ఆస్పత్రి, చిత్త రంజన్ సేవా సదన్, కమలా నెహ్రూ మెమోరియల్ హాస్పిటల్, చిత్తరంజన్ క్యాన్సర్ హాస్పిటల్, చిత్తరంజన్ సేవా సదన్ ఫర్ విమెన్ అండ్ చిల్డ్రన్, విక్టోరియా ఇన్‌స్టిట్యూషన్ వంటి అనేక ప్రతిష్ఠాత్మక వైద్యసేవా సంస్థలను స్థాపించడంలో కీలకపాత్ర పోషించారు. మహిళలకు సామాజిక సేవ, నర్సింగ్‌లో శిక్షణ ఇప్పించడానికి ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశారు. పశ్చిమ బెంగాల్ లోని దుర్గాపూర్, బిధాన్ నగర్, అశోక్ నగర్, కల్యాణి, హబ్రా అనే ఐదు నగరాలను అభివృద్ధి చేశారు. దీంతో ఆయనకు 'ఆర్కిటెక్ట్ ఆఫ్ వెస్ట్ బెంగాల్' అనే పేరు కూడా వచ్చింది.

ఆయన వీలునామా

చంద్రరాయ్ వీలునామాను అనుసరించి ఆయన ఇంటిని నర్సింగ్ హోంగా మార్చి, దానికి వాళ్ల అమ్మ అఘోర్ కామినీ దేవి పేరు పెట్టారు. బిహార్ లోని పాట్నాలో ఉన్న తన ఆస్తుల ద్వారా వచ్చే ఆదాయంతో సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఒక ట్రస్టును కూడా ఏర్పాటుచేశారు. దానికి తొలి ట్రస్టీగా ప్రముఖ జాతీయవాది గంగాశరణ్ సింగ్ ను నియమించారు. బీసీ రాయ్ నేషనల్ అవార్డును కూడా1962లో ఏర్పాటుచేశారు. వైద్యం, రాజకీయం, సైన్స్, ఫిలాసఫీ, సాహిత్యం, కళల రంగాల్లో సేవలందించే వారికి 1976 నుంచి ఈ అవార్డులు ప్రదానం చేస్తున్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ), మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎంసీఐ) ను స్థాపించడంలోనూ ఆయన ప్రధాన భూమిక నిర్వర్తించారు.

-అనంతోజు మోహన్ కృష్ణ

"వైద్యరంగ ఆణిముత్యం డాక్టర్ బీసీ.రాయ్"

"వైద్యో నారాయణో హరి" అన్నారు మన పెద్దలు. వైద్యుడు అన్న మాటకు 'నయంచేసేవాడు' అని అర్థం. తల్లిదండ్రులు జన్మనిస్తే వైద్యుడు మనకి పునర్జన్మని ఇస్తాడు. అందుకే వైద్యుడు భగవంతుడుతో సమానం. కనిపెంచిన తల్లిదండ్రుల తర్వాత, విద్యాబుద్ధులు నేర్పే గురువు తర్వాత దేవుడుగా భావించేది వైద్యుడినే. తమ వఅత్తి పట్ల అంకిత భావంతో, చిరునవ్వుతో వైద్యం అందించాలనే తపనతో ఉంటారు డాక్టర్లు. ప్రతి వృత్తికి ఒక టైం అంటూ ఉంటుంది. కానీ కొన్నింటికి అసలు టైమింగ్స్ ఉండవు. అలాంటిదే వైద్య వృత్తి. ఇలా 24/7 రోజులు పని చేయడంలో డాక్టర్లు ముందువరుసలో ఉంటారు. ఇలా ముందు వరుసలో ఉండే డాక్టర్లలో కూడా మొట్టమొదటి డాక్టర్‌గా డాక్టర్ బిదాన్ చంద్ర రాయ్ (డాక్టర్ బి.సి.రాయ్)ని చెప్పుకోవచ్చు. వీరు ప్రముఖ భారతీయ వైద్యులు. అద్వితీయ సేవలతో భారతీయ వైద్య రంగానికి విశిష్టమైన గుర్తింపు తీసుకువచ్చారు. వీరి పుట్టిన రోజు, చనిపోయిన రోజు ఒకే రోజు అయిన జులై 1వ తేదీని ప్రభుత్వం "జాతీయ వైద్యుల దినోత్సవం"గా ప్రకటించి వారి సేవలకు సముచితమైన గుర్తింపు గౌరవాన్ని ఇచ్చింది. వీరు వైద్యశాలే దేవాలయంగా, రోగులే దేవుడిగా భావించి అద్భుతమైన వైద్య సేవలను అందించి వైద్య రంగానికి వన్నె తెచ్చిన మానవత్వం మూర్తీభవించిన జాతిరత్నం డాక్టర్ బిదాన్ చంద్ర రాయ్.

డాక్టర్ బి.సి.రాయ్ 1882 జూలై ఒకటవ తేదీన బీహార్ రాష్ట్రం పాట్నా జిల్లా బద్దెపూడిలో జన్మించారు. హైస్కూల్ చదువు వరకు పాట్నా జిల్లాలో పూర్తిచేశారు. ఇంగ్లాండు వెళ్ళి ఎంబిబిఎస్, ఎమ్ఆర్సిపి, ఎఫ్ఆర్సిఎస్ లు అత్యధిక మార్కులతో విజయవంతంగా పూర్తిచేశారు. 1911లో వీరు తిరిగి స్వదేశానికి వచ్చి కలకత్తా మెడికల్ కాలేజీలో అధ్యాపకుడిగా జీవితం ప్రారంభించారు. వైద్యుడికి వైద్యం అందించగల శక్తిసామర్థ్యాలు, నేర్పరితనంతో పాటు ఎదుటి వారి సామాజిక స్థితిని కూడా అర్థం చేసుకోగల గొప్ప నేర్పరితనం ఉండాలని బలంగా నమ్మి ఈ సిద్ధాంతం తోనే వైద్య రంగానికి విశిష్ట సేవలను అందించి వైద్య రంగానికే వన్నె తెచ్చిన ఆణిముత్యం డాక్టర్ బీసీ.రాయ్

ఒక సామాన్య మధ్య తరగతి కుటుంబంలో జన్మించిన వీరు వైద్య రంగంలో సేవలు అందిస్తూనే 1928లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సభ్యునిగా, 1937లో కలకత్తా నగరం మేయరుగా, 1943లో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఎంసీఐ అధ్యక్షుడిగా వైద్య రంగంలో అనేక మార్పులు తీసుకువచ్చారు. అలాగే మేయరుగా స్థానిక పరిపాలన లో కీలక సంస్కరణలు తీసుకు వచ్చి ఆ నగరాన్ని రాష్ట్రంలోనే ప్రథమంగా నిలిపారు. నిబద్ధత, త్యాగ నిరతి అనే పదాలకు నిలువెత్తు నిదర్శనం. ఇంకా వీరు కలకత్తా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గా విశిష్ట సేవలందించారు. ఇలా అంచలంచలుగా ఎదిగి 1948లో పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి రెండవ ముఖ్యమంత్రి అయ్యారు. ముఖ్యమంత్రిగా వీరు అనేక సంస్కరణలు చేపట్టి పేద, మధ్య తరగతి వర్గాల అభ్యున్నతికి కృషి చేసి ఆ పదవికే వన్నె తెచ్చారు. ఇలా ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే అనేక వైద్య సంస్థల ఏర్పాటులో కీలకపాత్ర పోషించారు. "జాదవ్‌పూర్ టీబీ ఆసుపత్రి చిత్తరంజన్ సేవాసదన్, కమల నెహ్రూ మెమోరియల్ హాస్పిటల్, విక్టోరియా ఇన్స్టిట్యూషన్, చిత్తరంజన్ క్యాన్సర్ హాస్పిటల్, చిత్తరంజన్ సేవాసదన్ ఫర్ ఉమెన్ అండ్ చిల్డ్రన్" లాంటి అనేక కీలక వైద్య విభాగాలన్నీ వీరి చేతుల మీదుగా నిర్మించబడ్డాయి. ఇంకా మహిళలకు సామాజిక సేవ, నర్సింగ్ శిక్షణ ఇప్పించడానికి ఆయన ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశారు.

ఇలా అన్నీ తానై అన్నిటా తానై అన్ని రంగాల్లో మీరు అందిస్తున్న సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం 1961 ఫిబ్రవరి 4న భారతరత్న పురస్కారాన్నిచ్చి వీరి సేవలను వినువీధుల్లో ఎగుర వేసింది. వీరు 1962 ఫిబ్రవరి 1న మృతిచెందారు. వైద్య వృత్తిని పరమ పవిత్రంగా భావించి అద్భుతమైన సేవలను అందించిన డాక్టర్ బి.సి.రాయ్ ని డాక్టర్ల దగ్గర నుంచి ప్రతి ఒక్కరూ దేవుడిగా ఆరాధిస్తారు. వీరి సేవలను, ఆశయాల్ని ఆదర్శంగా తీసుకొని ఈతరం డాక్టర్లంతా కూడా వీరి బాటలోనే పయనిస్తు తమ లక్ష్యాన్ని మర్చిపోకుండా విశిష్టమైన సేవలందిస్తూ సమాజంలో వైద్యవృత్తికి గౌరవం, ప్రత్యేకమైన గుర్తింపుని తెస్తున్నారు. వీరి మీద ఉన్న గౌరవంతో అనేక సరికొత్త ప్రయోగాలు చేస్తున్నారు డాక్టర్లు. ఇలా వైద్యరంగం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మరింత అభివృద్ధి చెందింది. మన శరీరంలోని ప్రధాన అవయవాలు కొన్నింటిని ఒక వ్యక్తి నుంచి మరో వ్యక్తికి మార్చి వైద్యరంగంలో అద్భుతాలు సృష్టిస్తూ ఎంతోమందికి పునర్జన్మనిస్తున్నారు ఈ తరం డాక్టర్లు.

ప్రపంచాన్ని అట్టుడికినట్టు ఉడికిస్తూ యావత్ ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన కరోనా మహమ్మారిపై పోరాటం చేశారు..చేస్తున్నారు డాక్టర్లు. తమ ప్రాణాలను పణంగా పెట్టి మరీ కోట్లాదిమంది ప్రాణాలు కాపాడారు. తాము అనారోగ్యం పాలవుతామని తెలిసినా కూడా తమ ప్రాణాలను పణంగా పెట్టి వైద్యం అందిస్తూ కరోనా మహమ్మారితో యుద్ధం చేస్తూ ఎంతోమందికి పునర్జన్మనందించారు. పీపీఈ కిట్లతో వొళ్ళంతా ఉక్కిపోతున్నా, మాస్కుతో ఊపిరాడకున్నా, శానిటైజర్ వల్ల చేతులకు ఎలర్జీ సోకుతున్నా తమ వృత్తి పట్ల అంకితభావంతో రోగుల పట్ల ప్రేమ, జాలి, దయ, కరుణ రసాత్మక హృదయంతో రోగులకూ కనీవినీ ఎరుగని రీతిలో అద్భుతంగా సేవలనందిస్తూ కరోనా భూతానికి చెక్ పెడుతున్నారు. అందుకే నేను కనిపించే దైవం డాక్టర్ అంటాను. ఇంకా వీరు హెల్త్ చెకప్ లు రోగ నిర్ధారణ చికిత్స వంటి విషయాల మీద అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరిలో వైద్య వృత్తి పట్ల, వైద్యుని పట్ల నమ్మకం ఆసక్తి కలిగేలా చేస్తారు. ఇంకా "చికిత్స కంటే నివారణే మంచిదనే" కాన్సెప్టుతో ప్రజల్లో చక్కని అవగాహన కలిగిస్తున్నారు. ఆరోగ్య రక్షణకు సంబంధించిన విధి విధానాలను రూపొందించడంలో డాక్టర్ల పాత్ర అద్భుతం, అమోఘం. ఇలా పవిత్రమైన వైద్యవృత్తిని అంతే పవిత్రంగా నిర్వహిస్తూ పేదల ఆరోగ్యమే మహాభాగ్యంగా భావించే డాక్టర్లందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు.



-పింగళి భాగ్యలక్ష్మి
9704725609